G R E A T E R   H Y D E R A B A D

సాక్షి

గురువారం 4-1-2018

24|7 హైదరాబాద్



నో ట్రాఫికర్!

ట్రాఫిక్ కమాండ్ సెంటర్ సేవలు ప్రారంభం

- వివరాలు 13లో▸



పంజగుట్ట.. ది బెస్ట్ ఠాణా

నగర పోలీస్ స్టేషన్‌కు అరుదైన గుర్తింపు

- జాతీయ స్థాయిలో ‘బెస్టాఫ్ త్రీ’కి ఎంపిక
- గ్వాలియర్‌లో అవార్డు ఇవ్వనున్న ఎంహెచ్‌ఏ
- రాష్ట్ర పోలీసు విభాగానికి అందిన ఆహ్వానం

పంజగుట్ట ఠాణాకు అరుదైన గుర్తింపు లభించింది. దేశంలోనే ‘బెస్టాఫ్ త్రీ’లో ఒకటిగా ఈ పోలీస్ స్టేషన్‌ను కేంద్రం అధీనంలోని హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఏ) ఎంపిక చేసింది. ఈ మేరకు శనివారం మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ప్రారంభంకానున్న డీజీపీలు, ఐజీపీల 52వ వార్షిక సదస్సులో పంజగుట్ట పోలీసులకు అవార్డు అందజేస్తారు. మౌలిక వసతులు, పనితీరు, ప్రజల మన్నన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని దేశంలోనే ఉత్తమంగా నిలిచే పది ఠాణాలను గుర్తించి...వాటిలో మూడింటిని బెస్టాఫ్ త్రీగా ఎంపిక చేస్తారు. దేశంలోని 140 పోలీస్ స్టేషన్లు దీనికోసం పోటీపడగా.. పంజగుట్ట ఠాణాకు ఈ గౌరవం దక్కడం విశేషం. - సాక్షి, హైదరాబాద్

- 13లో▸





ముందుండి నడిపిస్తున్నాడు




చిత్తూరు జిల్లా చింతపర్తిలో చిన్నారిని ముద్దాడుతున్న వైఎస్.జగన్



చింతపర్తిలో సీపీఎస్ రద్దు చేయాలని వైఎస్.జగన్‌ను కోరుతున్న ఉద్యోగులు

చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి బహిరంగ సభకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్ జగన్

బీజేపీ పాలనలో దళితులు, మైనార్టీలపై దాడులు



జాతరను ప్రారంభిస్తున్న నాయకులు

కవాడిగూడ: కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాలను అణగదొక్కుతూ అగ్రకులాల పెత్తనం నడుస్తుందని మాజీ ఎంపీ హనుమంతరావు అన్నారు. వీహెచ్ మాట్లాడుతూ.. పూలే,అంబేద్కర్ జాతర, చైతన్య ప్రచార రథాన్ని బుధవారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీహెచ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ప్రజాయుద్ధ నౌక గద్దర్‌లు మాట్లాడారు. అన్ని కులాలకు స్థలాలు కేటాయించి, భవనాలు నిర్మిస్తున్న ముఖ్యమంత్రి అంబేద్కర్,పూలే భవనాలు ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై,మైనార్టీలపై దాడులు,హత్యలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయని ఆరోపించారు. గ్రామాలకు నిధులు,విధులు ఉ న్నప్పుడే నిజమైన ప్రజాస్వామ్య నికి మనుగడ ఉంటుం దన్నారు. ప్రొఫెసర్ ప్రభుజన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లు రవి, తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షులు చెరుకు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండింగ్.. పెండింగ్!



సమీక్ష నిర్వహిస్తున్న జేసీ నిఖిల

- నత్తనడకన ఆర్థిక చేయూత పథకాలు
- మూడేళ్లుగా అన్ని యూనిట్లదీ ఇదే దుస్థితి
- పక్షం రోజుల్లో గ్రౌండింగ్ చేయాలని జేసీ ఆదేశాలు

సాక్షి, సిటీబ్యూరో: నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించే అభివృద్ధి పథకాల లక్ష్యాలు ఆమడదూరంగా మారాయి. మూడేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా మంజూరు చేస్తున్న యూనిట్లు గ్రౌండింగ్‌లు కాక పెండింగ్‌లో పడిపోతున్నాయి. ప్రభుత్వం ఆర్భాటంగా నిధులు కేటాయిస్తున్నా.. విడుదలలో నిర్లక్ష్యం నిరుద్యోగుల పాలిట శాపంగా తయారైంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. అధికార యంత్రాంగం కేవలం సమీక్షలు నిర్వహించి గాలికి వదిలేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మూడేళ్లుగా ప్రభుత్వ శాఖలు పూర్తిస్థాయి లక్ష్యాలను సాధించిన దాఖలాలు మాత్రం కానరావడం లేదు. దీంతో లబ్ధిదారులు సంక్షేమ శాఖల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్ నిఖిల ఆర్థిక చేయూత పథకాలపై సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించగా పలు ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. కొత్త లక్ష్యాలను పక్కకు పెడితే పాత లక్ష్యాల పూర్తి కాలేదు. 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లక్ష్యాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగనట్లు బయటపడింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 19 యూనిట్లు గ్రౌండింగ్‌లు కాక పెండింగ్ పడిపోయాయి. బీసీ కార్పొరేషన్ ద్వారా 8 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సనికి 236 యూనట్లు లక్ష్యం కాగా, 629 దరఖాస్తుల వచ్చాయి. మొత్తం మీద ఒక యూనిట్ కూడా గ్రౌడింగ్ పూర్తి కాలేదు.

మైనారిటీలకు మాటలే సబ్సిడీ

మైనారిటీ వర్గాలకు ఆర్థిక చేయూతపై సబ్సిడీ కేవలం మాటలకే పరిమితమైంది. గత రెండేళ్ల యూనిట్‌ను బట్టి సబ్సిడీ 80 నుంచి 50 శాతం వరకు కేటాయిల్సింది ఉన్నా అది కాస్త కాగితాలకే పరిమితమైంది. తాజాగా ప్రభుత్వం రెండున్నర లక్షల వరకు వంద శాతం సబ్సిడీ ప్రకటించింది. గత మూడేళ్ల క్రితం మంజూరైన పథకాలకే ఆర్థిక చేయూత అగమ్యగోచరంగా తయారైంది.

వివరాలు వెంటనే అందజేయండి..

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఆర్థిక చేయూత లక్ష్యాలను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నిఖిల ఆదేశాలు జారీ చేశారు. 2014–15 సంవత్సరానికి సంబంధించిన యూనిట్లు వారం రోజుల్లో, 205–16 ఆర్థిక సంవత్సర యూనిట్లు పక్షం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్లు, సబ్సిడీ విడుదల చేసిన యూనిట్ల పూర్తి వివరాలను వెంటనే అందజేయాలని సూచించారు. సమావేశంలో ఎల్డీఎం నాగేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మంత్ నాయక్, బీసీ అభివృద్ధి శాఖ డీడీ మంజుల, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రామేశ్వరీదేవి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ పేపర్స్ హాకర్స్‌కు అన్ని సౌకర్యాలు కల్పించాలి

ఎమ్మెల్యే డాక్టర్ కె. లక్ష్మణ్


న్యూస్ పేపర్స్ హాకర్స్ అసోసియేషన్ కార్యక్రమంలో గుర్తింపు కార్డులు అందచేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్

వివేక్‌నగర్: యాజమాన్యాలు లేని అసంఘటిత కార్మికులను కార్మికులుగా గుర్తించి, భవన నిర్మాణ కార్మికులకు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు అసంఘటిత కార్మికులకు, న్యూస్ పేపర్ హాకర్స్‌కు కల్పించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక వేజ్ బోర్డ్ ఏర్పాటు కాలేదని కనీస వేతనాల చట్టం తేవాలని డిమాండ్ చేశారు. చిక్కడపల్లి న్యూస్ పేపర్స్ హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో అసోసియేషన్ సమావేశం, సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన కె.లక్ష్మణ్ మాట్లాడుతూ న్యూస్ పేపర్స్ హాకర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని వారిని కార్మికులుగా గుర్తించేలా కృషి చేస్తానని ప్రకటించారు. అవసరమయితే విషయాన్ని అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావిస్తానన్నారు. అసంఘటిత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అనేక సంక్షేమ, భీమా పథకాలు ప్రవేశ పెట్టారని ప్రధా న మంత్రి సుర్క్షా భీమా పథకం క్రింద పన్నెండు రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల భీమా లభిస్తుందన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు చాలా ఉన్నాయని హాకర్స్ అసోసియేషన్ సభ్యులకు రెండ వందల మందికి బీమా సొమ్ము తాను చెల్లించి బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. సభలో పాల్గొన్న సహాయ లేబర్ కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కార్మిక శాఖ అనేక సౌకర్యాలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. యాజమాన్యాలు లేని అసంఘటిత కార్మికుల కోసం చట్టం రావాలని కనీస వేతనాల చట్టం వస్తే హాకర్స్‌కు అన్ని సౌకర్యాలు లభిస్తాయన్నారు. తమ సమస్యలను దరఖాస్తు రూపంలో కార్మిక శాఖకు అందించాలని సూచించారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.లక్ష్మణ్ మాట్లాడుతూ జంటనగరాలలో సుమారు 70 వేల మంది న్యూస్ పేపర్స్ హాకర్స్ ఉన్నారని వారికి కార్మికులుగా గుర్తింపుతోపాటు ఇఎస్ఐ, ఆరోగ్య, భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.బీజేపీ నాయకులు గోపాల్ అధ్యక్షత వహించగా సభలో కనీస వేతనాల బోర్డు మెంబర్ కృష్ణమూర్తి, రమేష్‌రాం, డివిజన్ అధ్యక్షులు సాయి చంద్, అసోసియేషన్ నాయకులు పి.పాండు, ఇ.రామదాసు, పి.శంకర్, బి.మల్లేశంగౌడ్ ఎన్.శ్రీధర్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

అతితక్కువ ఖర్చుతో ఎల్ఈడీ

నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ హిరోషీ అమానో


విద్యార్థులతో మాట్లాడుతున్న నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ హిరోషీ అమానో, చిత్రంలో హెచ్‌సీయూ వీసీ అప్పారావు

రాయదుర్గం: ఎల్ఈడీ లైట్లు అతి తక్కువ ఖర్చుతో అత్యుత్తమ సాంకేతిక పద్ధతిలో తయారవుతాయని 2014 నోబెల్ గ్రహీత (ఫిజిక్స్) ప్రొఫెసర్ హిరోషీ అమానో పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ' బ్లూ లెడ్స్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఎల్క్ట్రానిక్స్ ఫర్ డెవలపింగ్ సస్టేనబుల్ స్మార్ట్ సొసైటీ ' అనే అంశం పై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ హిరోషీ అమానో మాట్లాడుతూ ..భౌతిక శాస్త్రంలో 2014 సంవత్సరంలో అక్కసాకీ, నకమురాలతో కలిసి నోబెల్ బహుమతిని పొందామన్నారు. 21వ శతాబ్దం లైటింగ్ మన చుట్టూ ఉన్న నగరాల్లోని ప్రతి వీధిలో ఎల్ఈడీ బల్బులే దర్శనమిచ్చేలా ప్రణాళికలతో ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు. హెచ్‌సీయూ వైస్ చాన్సలర్ అప్పారావు పొదిలే, ఉస్మానియా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాంచంద్రం, ఐఆర్‌డీఏఐ శాశ్వత సభ్యులు నీలేష్ సాథే తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు నోరి నరసింహశాస్త్రి


వక్తను సన్మానిస్తున్న నిర్వాహకులు

వివేక్‌నగర్: నోరి నరసింహ శాస్త్రి చారిటబుల్ ట్రస్ట్, శ్రీ త్యాగరాయ గానసభల ఆధ్వర్యంలో బుధవారం కళా సుబ్బారావు కళావేదికలో బహు గ్రంధ కర్త కవి సమ్రాట్ నోరి నరసింహ శాస్త్రి 41వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరసింహ శాస్త్రిపై డా.ఆర్.వి.ఎస్.ఎస్.అవధానులు స్మారక ఉపన్యాసం చేశారు. నోరి సుబ్రహ్మణ్య శాస్త్రి, కళా జనార్దనమూర్తి, నోరి శివసేనాని, తాడేపల్లి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరిలోగా హడ్కో ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న దానకిశోర్

సాక్షి,సిటీబ్యూరో: నగర శివార్ల దాహార్తిని తీర్చేందుకు హడ్కో నిధులతో చేపట్టిన ప్రాజెక్టు పనులను ఫిబ్రవరిలోగా లోగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జలమండలి ఎండీ దాన కిశోర్ ఆదేశించారు. ఓఆర్ఆర్ గ్రామాలకు మంచినీటిని అందించే పథకాన్ని కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. బుధవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో అధికారులు,నిర్వహణ సంస్థ ఏజెన్సీలతో ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఓఆర్ఆర్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించే రిజర్వాయర్లు, ఇన్‌లెట్, ఔట్‌లెట్ పైపులైను విస్తరణ పనులకు సంబంధించిన షెడ్యూలును సిద్ధం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈడీ సత్యనారాయణ, ప్రాజెక్టు విభాగం డైరెక్టర్ శ్రీధర్‌బాబు,ఆపరేషన్స్ డైరెక్టర్ పి.రవి,సీజీఎంలు,జీఎంలు, ఇతర అధికారులున్నారు.

స్వైపింగ్ యంత్రాలపై మీటర్ రీడర్లకు శిక్షణ..

నీటిబిల్లుల చెల్లింపునకు స్వైపింగ్ యంత్రాల వినియోగంపై ఔట్‌సోర్సింగ్ మీటర్ రీడర్లకు బుధవారం బోర్డు ప్రధాన కార్యాలయంలో శిక్షణనిచ్చారు. రెవెన్యూ విభాగం డైరెక్టర్ బి.విజయకుమార్‌రెడ్డి ఈ యంత్రాల వినియోగంపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ఆనంద్‌స్వరూప్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

70 ఏళ్ల వృద్ధుడికి అరుదైన సర్జరీ


వృద్ధుడికి శస్త్ర చికిత్స చేసిన వైద్యులు

సాక్షి, సిటీబ్యూరో: తీవ్రమైన గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న 70 ఏళ్ల వృద్ధునికి అత్యాధునిక 'లెఫ్ట్ వెంట్రికులర్ అసిస్ట్ డివైజ్–3' పద్ధతిలో విజయంతంగా బైపాస్ సర్జరీ చేశారు అపోలో ఆస్పత్రి వైద్యులు. ప్రస్తుతం బాధితుడు పూర్తిగా కోలుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదర్‌గూడ అపోలో ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హృద్రోగనిపుణుడు డాక్టర్ సూర్యప్రకాష్‌రావు, డాక్టర్ కె.వెంకట్‌రెడ్డి, డాక్టర్ పీఎల్ఎన్ కపర్ధిలతో కూడిన వైద్య బృందం సర్జరీకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. నగరానికి చెందిన హసన్(70) పాతికేళ్లుగా తీవ్రమైన హృద్రోగ సంబంధ సమస్యతో బాధపడుతున్నాడు. 1995లో తొలిసారిగా ఆయనకు జర్మనీలో ఓపెన్‌హార్ట్ సర్జరీ చేశారు. ఆ తర్వాత కొద్ది రోజులకే మళ్లీ గుండెపోటు రావడంతో ఆస్పత్రిలో చేరారు. తరువాత 2015లో మళ్లీ గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు అపోలో ఆస్పత్రిలో చేర్పించారు. ఎడమ వైపు ఉన్న ప్రధాన గుండె నాళానికి స్టంటును అమర్చారు. అప్పటికే ఆయన మధుమేహం, మూత్ర పిండాల సమస్యతో బాధపడు తున్నాడు. ఇలా పదేపదే గుండె పోటు రావడం స్టంట్లను అమర్చారు. సీఆర్‌టీడీ పేస్‌మేకర్ సహా ఎనిమిది స్టంట్లను అమర్చారు. తాజాగా గుండె పని తీరు 90 శాతం దెబ్బతింది. గుండె వైఫల్యానికి దారితీసింది. అప్పటి వరకు అందుబాటులో ఉన్న వైద్య పద్ధతులన్నీ వినియోగించారు. అయినా ఫలితం లేక పోవడంతో తాజాగా 'లెఫ్ట్ వెంట్రికులర్ అసిస్ట్ డివైజ్(ఎల్‌వీఏడీ హార్ట్ మేట్–3) పద్ధతిలో మరో సారి బైపాస్ సర్జరీ చేశారు. డిసెంబర్ మూడో తేదీన నలుగురు వైద్యులతో కూడిన బృందం సుమారు 12 గంటల శ్రమించి విజయవంతంగా బైపాస్ సర్జరీ చేశారు. 70 ఏళ్ల వయసులో..అప్పటికే ఎనిమిది స్టంట్లు అమర్చుకున్న రోగికి రెండోసారి బైపాస్ చేయడం అనేది చాలా అరుదైన, క్లిష్టమైన అంశమని డాక్టర్ సూర్యప్రకాష్‌రావు తెలిపారు. ఇది రక్తం గడ్డకట్టకుండా చూడటంతో పాటు గుండె పనితీరును మెరుగుపరుస్తుందని డాక్టర్ వెంకట్‌రెడ్డి ప్రకటించారు.

సామాన్యులకు అందుబాటులో లేని మెట్రో


మెట్రో రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్ వద్ద సీపీఐ నేత నారాయణ

తార్నాక: సామాన్య ప్రజలు ప్రయాణించే విధంగా మెట్రో రైలు టికెట్ ధరలు లేవని సీపీఐ జాతీయ సహాయ కార్యదర్శి నారాయణ తెలిపారు. బుధవారం తార్నాకలోని మెట్రోరైల్ స్టేషన్ వద్దకు వచ్చిన ఆయన రైలు ప్రయాణం గురించి ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన సెక్యూరిటీ, టికెట్ ధరల గురించి తెలుసుకున్నారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ లేని విధంగా నగరంలో మెట్రో రైలు ధరలు ఉన్నాయన్నారు. ఢిల్లీలో సైతం ఇంత ధరలు లేవని పేర్కొన్నారు. అదే విధంగా పార్కింగ్ సమస్య కూడా ఉందని, ముందుగా సరైన ప్రణాళికతో పనులను చేయలేదని ఆరోపించారు. ఓల్డ్ సిటీలో కూడ మెట్రో రైల్‌ను విస్తరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తార్నాక నుంచి అమీర్‌పేట్ వరకు సీపీఐ నాయకులతో కలిసి ప్రయాణించారు. సీపీఐ మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, గ్రేటర్ కార్యదర్శి ఇ.టి. నర్సింహ్మా, సికింద్రాబాద్ కార్యదర్శి అన్నం వీరేష్, డివిజన్ కార్యదర్శి కృష్ణమూర్తి, కొమురెల్లి బాబు, మహిళా నాయకురాలు శోభారాణి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు తొలగించడం అన్యాయం


ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

చిక్కడపల్లి: ఎలాంటి కారణం లేకుండా హైటెక్ సిటీలోని వెరైజోన్‌లో వెయ్యి మంది ఉద్యోగులను తొలగించారని తమకు న్యాయం చేయాలని కోరుతూ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని కార్మికశాఖ కార్యాలయం ముందు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫోరమ్ ఆఫ్ టీ ప్రొఫిషనల్స్ ప్రతినిధులు కిరణ్‌చంద్ర, ప్రవీణ్‌లు మాట్లాడుతూ.. ఆరు వేల మంది ఉద్యోగులున్న ఈ ఎంఎన్‌సీ కంపెనీలో గత సంవత్సరం డిసెంబర్ 12న వెయ్యిమంది దిని ఆకారణంగా తొలగించారని ఆరోపించారు. అయితే బుధవారం యాజమాన్యం కార్మిక శాఖ రంగారెడ్డి జిల్లా కార్మిక సంయుక్త కమీషనర్(జేసీఎల్) ఆర్.చంద్రశేఖర్‌తో 5గంటలు చర్చలు జరిపారని సాయంత్రం వరకు జరిపినా ఎలాంటి స్పందన లేకుండా న్యాయపరంగా మాత్రమే తాము వెళతామని చెప్పడంతో కార్మిక శాఖ కార్యాలయం ముందు సాయంత్రం మరోసారి ఆందోళనకు దిగారు. ఇలా ఉద్యోగాలు తొలగించడం అన్యాయమన్నారు.

BIRTHDAY GREETINGS





■ PhD Admissions @ Career Point University, Entrance Exam on 7th Jan 2018, Contact #222, Down Town Mall, Lakidikapul, Besides Lotus Hospital, Hyderabad, call 8179947056 [K-8788]

■ Direct 10th, Inter, One Sitting, BA, B.Com, B.Sc, BBA, MA, M.Com, M.Sc, B.Tech, M.Tech, UGC Recoginised Universities. Cont Admission Guru. 9676838726, 9121572861 [HA-3819]

■ PhD Admissions @ Career Point University, Entrance Exam on 7th Jan 2018, Contact #222, Down Town Mall, Lakidikapul, Besides Lotus Hospital, Hyderabad, call 8179947056 [K-8788]

SPOKEN ENGLISH

■ ఎన్నో ఇన్‌స్టిట్యూట్‌లలో చేర్చుకున్నప్పటికీ ఇంగ్లీషులో మాట్లాడలేకపోతున్నారా? ఎవ్వరికైనా (0-9) ఫార్ములా ద్వారా మీ ఇంటి వద్దనే నేర్పించి ధారాళంగా మాట్లాడించగలము ఫోన్: 8341863221 [H-694895]



■ ఉచితంగా టూ వీలర్. రూ.999/- ఫీజుతో పరిశ్రమలు, ఇల్లు, పొలాలు, తోటలు కొన దలచిన, అమ్మదలచిన & లీజుకు సంప్ర: వాస్తు ప్రకారం ఇల్లు కట్టించబడును. 9502274363. [H-684407]

FLAT FOR SALE

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధర లో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాల తో అమ్మకం. సంప్ర ✆ 99486 43388 [B-760]

HOUSE FOR SALE

■ INDP. 30 L & Duplex హౌస్ HMDA హయత్‌నగర్ హైవే గేటెడ్ కమ్యూనిటీ అన్ని వసతులు లోన్స్ భీమ్ రెడ్డి. 8885060741, 8885060742. [HA-17067]

PLOT FOR SALE

■ వరంగల్ హైవే ఫేసింగ్ L.P.No. 96/2016 గేటెడ్ లే-అవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618 [HA-749]

■ శంషాబాద్ దగ్గరలో 100 చ॥గ॥ 1,25,000/- మాత్రమే గేటెడ్ కమ్యూనిటీ క్లియర్ టైటిల్ స్పాట్ రిజిస్ట్రేషన్ సెక్యూరిటీ EMI కలదు. ఫోన్: 8340900084. [HA-10506]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8185936389. [H-684301]

■ ఆంధ్ర రాజధానికి వెళ్లే రోడ్డులో ప్రముఖ ప్రాజెక్టు ప్రక్కన అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తక్కువ ధరలో ప్లాట్స్ చ॥గ॥ 3900/-, 2,900/- Hyd నుండి కారు సైట్ ట్రిప్ కలదు. ఫోన్: 8465024607 [HA-15069]

■ యాదాద్రి, సురేంద్రపురి వెనుక 1 KM, యాదాద్రి టెంపుల్‌కి 2KM, యాదాద్రి MMTS కి 1KM & WGL హైవేకి 0.5 KM గే॥ కమ్యూ॥ ప్లాట్స్ గ॥ రూ. 3999/- పిక్స్. 9949973873. [H-695200]

■ గృహ నిర్మాణానికి అనుకూలం 100 గ॥ 99 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ 50% కే. రిజి॥ & 50% వాయిదాలు, ఆఫర్ 10 కష్టమర్లకు. ఫోన్: 9542967615. [HA-730]

■ Adibatla HMDA అప్రూవ్డ్ All డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-921]

■ ఇల్లు కట్టుకోవడానికి 60గ॥. 69 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి 70% కే. రిజి॥ & మిగతా లోన్. ఫోన్: 9542877779. [HA-729]

■ రాజేంద్రనగర్ రింగ్‌రోడ్ (హిమయత్ సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్ స్టాండ్‌కు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. 100 గజాలు-1,50,000+EMI) స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. Maathru bhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8374445619. [HA-0085]

■ భువనగిరి బైపాస్‌కి 1/2 KM చేరువలో నీలగిరి థియేటర్ ప్రక్కన Prime లోకేషన్ లో HMDA అప్రూవ్డ్ లే-అవుట్ నందు బ్యాంక్ లోన్ సదుపాయంతో ప్లాట్లు. ఫోన్: 9396882299, 9177151699. [HA-728]

■ శంషాబాద్‌కు దగ్గర 200 చ॥గ॥ ప్లాటు 3,00,000/- మాత్రమే. EMI 30X7000 RTC Bus రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్ M.S.ఎస్టేట్. ఫోన్: 9949190981. [HA-5447]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు, చ॥గ॥ రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 99493 73454 [B-762]

■ నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ॥గ॥ రూ. 1900/-, 2900/-,4500/-,6500. ✆ 96403 08635 [B-763]

■ గజం కేవలం 1199/- Nr. పటాన్‌చెరువు గజం కేవలం 1299/- Nr. Sez జెడ్చర్ల. గజం కేవలం 1999/- Nr. చౌటుప్పల్. DTCP గజం-3399/- Nr. కడ్తల్. సం॥ 9701463709 [HA-8375]

■ 100 Acres Mega Project Prelaunching Festivel Offer:Per S.Yd.2699/- Only. Loan Avail. Near Shankerpally All Eminities+Club House Life Time Membership Free. 9989366123, 9959440503. [H-684177]

TO-LET

■ Banjarahills Road No. 13A, 3 BHK Semi Dlx., Semi Furnished Flat, E/F 100% Vastu, 2200 Sft. Lift+ Car Parking for Tolet. Ph: 9848242587, 8885090999. [H-684168]

■ 2300 Sft. 1st Floor Commercial Space for Rent/Lease. Coching, Call Centers & Office Purpose. St. John's Road, Archana Arcade beside Sec-bad, Metro Railway Station, East Sec-bad. 9849324523. [H-695862]



FOR SALE

■ రుద్ర ఎలక్ట్రానిక్స్. LED, LCD, TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph:9642592872, 8008833050 [H-695928]

ASTROLOGY



■ శ్రీ హనుమాన్ జ్యోతిష్యాలయం శ్రీ పండిత్ T.R.శాస్త్రి గారు ప్రఖ్యాత జోతిష్యులు శ్రీహనుమాన్ ఉపాసకులు గత 30సం॥లుగా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. జన్మ పత్రిక, మీ రెండు హస్తరేఖలు, ఫోటో చూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తును శాస్త్రోక్తముగా తెలుపగలరు, విద్య, వరీక్ష, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, వైవాహిక సమస్యలు, సంతానం,వాస్తుదోషం, ఆరోగ్యం, ప్రేమ వివాహం మొ॥ స్త్రీ పురుషుల ఏ సమస్యలకైనా పరిష్కారం. ప్లాట్ నెం.208,కింగ్స్‌రెసిడెన్సీ Opp:శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి,శ్రీనగర్‌కాలనీ.040-48541004, 8296664051. [HA-178]

■ బ్రహ్మానంద 8700 సం॥నాటి లిపి ఆధారంగా మీ భ్రొటనవేలు చూసి జాతకము పరిష్కారాలు చెప్పబడును. సోమశేఖర్‌రెడ్డి, 3-4-376/30, Old బసంత్ టాకీస్, కాచిగూడ X రోడ్. 9848372482. [HA-51446]

■ BABA JALAL SHAH వ్యాపార నష్టం, ఉద్యోగం, సంతానం, విద్య, విదేశీయానం, స్త్రీ/పురుషుల ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కారం. ఫోన్: 8968738377. [H-694938]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ మీ బంగారం బ్యాంకుల్లో గాని ఏ ఇతర సంస్థల్లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9550961658. [H-695768]

■ మీ బంగారం తాకట్టు ఉన్నచో మా డబ్బు తో విడిపించి తిరిగి డబ్బు సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును. వెంటనే డబ్బు చెల్లించబడును. ఫోన్: 9133914499, 9133914455. [H-684216]

■ మీ బంగారం బ్యాంకుల్లో గాని, ఏ ఇతర షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో తాకట్టులో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 8008244760. [H-51445]

■ Aqua Brand వాటర్ ప్యూరిఫైడ్ కంపెనీలో 25 వేల పైన సంపాదించే సొంత వ్యాపార అవకాశం. ఏరియాలవారిగా డీలర్స్/టెక్నీషియన్స్ కావలెను. కొత్తవారికి శిక్షణ ఇవ్వబడును. 8367739716. [H-679698]

■ శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్ తక్కువ పెట్టుబడి నుండి పేపర్ ప్లేట్ మిషన్స్ అమ్మబడు ను.రామెటీరియల్&ట్రాన్స్‌పోర్ట్‌చార్జెస్‌ఫ్రీ.5సం॥ ల బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. 8142865059 [G-676386]

■ ప్రముఖ భారతీయ కంపెనీలో పార్ట్/ ఫుల్‌టైం పెట్టుబడి లేని అద్భుత వ్యాపార అవకాశం. నో సేల్స్, నో టార్గెట్స్, నో క్వాలిఫికేషన్స్. Age: 21+. Cell: 9849078221, 9160758570, 9392185310. [W-688260]

■ Export కోసం క్యాండిల్స్ కావలెను. మీ ఇంట్లో ఉండి క్యాండిల్ తయారు చేసి రోజుకి అధిక సంపాదన. మీరు తయారు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకుంటాము. శిక్షణ ఫీజు: 300/-. ఫోన్: 7075998425, 9502912040. [H-695515]

■ ప్రముఖ ఆన్‌లైన్ వ్యాపార కంపెనీలో అతి తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం సంపాదించే సువర్ణావకాశం. & మీ జీవిత గమ్యాన్ని మార్చే గొప్ప అవకాశం. ఫోన్: 8978851250. [H-684103]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-695769]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టు లో ఉన్నా మీ బంగారాన్ని విడిపించి మార్కెట్ ధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్:8501962695 [H-695927]

■ మీ బంగారం బ్యాంకులో గానీ, ప్రైవేట్ సంస్థలు, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడు ను. స్పాట్ క్యాష్. ఫోన్: 8374714873 [H-684018]

■ EARN Good Income / Month & get a FREE* Biz visit to USA starting the Biz with Rs.3 Lakh once now. WhatsAPP Name to 9008026867. [H-695955]

CHITS & DEPOSITS

■ మీరు చిట్స్ వేయాలనుకుంటున్నారా? గవర్నమెంట్ ష్యూరిటీ లేకుండా చీటి ఇవ్వబడును. ఓపెన్ యాక్షన్ మా వద్ద 1 లక్ష నుండి 5 లక్షల చిట్స్ కలవు. ఫోన్: 8121109109, 9848323439. [H-684452]

■ కపిల్ చిట్స్‌లో 1 నుండి 25 లక్షల వరకు న్యూ చిట్స్ కలవు మరియు పెండింగ్ చిట్స్ ఇప్పించబడును & Open Plots కలవు. సంప్ర: ఉపేందర్‌రెడ్డి-9705713305 [H-684402]

HEALTH CARE



AYURVEDIC

■ ఆదివాసి ఆయుర్వేద వనమూలికల నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. దాంపత్య సమస్యలకు శక్తి కలిగించును. పురుషుల శరీరము నందు నరాలలో అతి శక్తి పెంచును వయస్సు పైబడిన వారు సైతం వాడ వచ్చును. 9030102200, 9989274075. [HA-750]

■ అన్ని దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు వ్యాధి మూలాల చికిత్సకై కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, మధుమేహం, సెక్స్ సమస్యలు ఆయుర్వేద& హోమియోపతి చికిత్సకై సంప్ర: SHS CLINIC - 9030025858 [HA-038]

YOGA

■ వ్యాస బెంగళూరు అనుబంధంతో యోగా ఇన్‌స్ట్రక్టర్స్ కోర్సు (YIC) జనవరి 7న, 6వ బ్యాచ్ ప్రారంభమవుతుంది. సంప్ర: 9394460982, 9440220644. [H-695291]

HOME NEEDS



PEST CONTROL

■ Reddorkins Pest Control: కాక్రోచ్ జెల్ రూ.499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనెటీగలు, దోమలు. ఫోన్: 9989956152. [HA-51404]

■ హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి వాసన లేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చెదలు, బొద్దింకలు నివారించి 5 సం॥ గ్యారెంటి ఇచ్చే సంస్థ. 9059989604, 7981533849. [HA-1457]

■ OM KSR Pest Control చెదలు స్ప్రెడ్/ డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ బిజర్డ్, బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/-.ఫోన్:9550446581, 9666566081. [H-695635]

PERSONAL CARE



CHANGE OF NAME

■ I, Sehloth Pooja Jain (Old name) D/o. Sehloth Rakesh Kumar Jain R/o. 8-3-231/A/16, Sri Krishna Nagar, Yousufguda, Hyd, TS-500045, changed my name as Rakesh Pooja Jain (New name) for future records [H-695589]

■ I, Sarita Shridhar Satam, D/o. Shridhar Satam, R/o. 5-2-86/3/303, Moulali, Hyd have changed my name as SARITA RAJESH MAYEKAR. [HA-51492]

LOST

■ I, M. Sri Lakshmi W/o. Vijaya Shanker R/o. 13-C, Jupiter Colony, Thirumalgherry, Sec-bad, Lost my Orginal registered documents bearing 5646/2013 If found plz Cont: 9441211701 [HA-51489]

OLD AGE HOME

■ మీస్స్ వృద్ధుల సేవాసంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్యభోజనం, వసతి. అతితక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 9346129995, 9391039990. [H-684005]

TOURS & TRAVELS



■ 19/2 పూరీ, బైద్యనాథ్, కామాఖ్యా, గంగాసాగర్ యాత్ర 15 రో॥ 18 క్షే॥ 30/4 నేపాల్, ముక్తినాథ్, అయోధ్య, నైమిషారణ్య యాత్ర. 14 రో॥ 12 క్షే॥ 17/5 చార్‌ధామ్ యాత్ర. శాస్త్రీ. ఫోన్: 7382006226 [HA-10776]

■ జనవరి 19న గోవానీటీ+కర్ణాటక 20క్షేత్రాల ACయాత్ర, జనవరి30న శిరిడీ+5జ్యోతిర్లింగా లతో 21క్షేత్రాల యాత్ర, ఫిబ్రవరి8న రామేశ్వ రం+30క్షేత్రాలు లక్ష్మీటూర్స్ 98662 46466 [B-579398]

■ సాయిటూర్స్ గుజరాత్: ఉజ్జయిని, సోమనాథ్, నాసిక్, FEB-5 MH; షిరిడి, సోలాపూర్, అష్టవినాయక JAN- 11, FEB-16, తమిళనాడు రామేశ్వరం JAN-19, కేరళ గురువాయర్ మున్నార్ FEB-26 రై॥ వ॥ భో॥. ఫోన్: 9848664831 [HA-942]



■ అర్జెంటుగా సూపర్ వైజర్స్, క్యాషియర్స్, Store incharge అకౌంట్స్, డెలివరీ బాయ్స్, ప్యాకింగ్ Scanning, సెక్యూ॥గార్డ్స్ కావలెను. జీ॥ 9 to 18K All Areas. ఫోన్: 9290902902 [H-684263]

■ DCM, Bolero వెహికల్స్ నడుపుటకు బ్యాడ్జి నం. హెవీ లైసెన్స్ గల డ్రైవర్స్ కావలెను. SSB గ్యాస్వర్కెటింగ్, రోడ్ నం.5, నాచారం. ఫోన్: 7032999117. [HA-15202]

■ సికింద్రాబాద్ కాల్‌సెంటర్. వెంటనే కా॥. P/F టైం, N/D షిఫ్ట్, M/F కష్టమర్‌కేర్, టెలీకాలర్స్. వ:18-30, మంచి జీతం: #335, 3rd ఫ్లోర్, C- బ్లాక్, చంద్రలోక్ కాంప్లెక్స్, ప్యారడైస్. 9573767818, 8374208199. [HA-17090]

■ LB Nagar లో గల Mantrini Fashion నందు సేల్స్ గాల్స్‌గా పనిచేయుటకు inter-Degree చదివిన అభ్యర్థులు కావలెను. టైం:11am-9pm జీతం: 7000-10000/- వరకు. 95810 54054 [G-676334]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 400-800/- P/F టైం, రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. ఫోన్: 9642729342, 9676283047. [H-684118]

■ హోటల్‌లో పనిచేయుటకు సౌత్ ఇండియన్ టిఫిన్స్ మరియు చైనీస్, టీ, బిర్యానీ, షోర్మా మాస్టర్స్ కావలెను. మంచి జీతం+ PF +ESI. Ph: 9704731479. [H-684016]

■ "CMK కరాటే యునిఫామ్స్ ఆఫీస్" నందు పని చేయుటకు అర్జెంటుగా "లేడీ హెల్పర్లు" కావలెను. Qly: 7th Pass/Fail. ఆఫీస్:- న్యూ మారుతీనగర్, కొత్తపేట. 9346127174/ 9908011895 [H-684173]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉప్పల్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం



ఉప్పల్ రోడ్డులో మార్కింగ్ చేస్తున్న అధికారులు, ఎమ్మెల్యే ప్రభాకర్

ఉప్పల్: ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్. ప్రభాకర్, జాతీయ రహదారుల అధికారులతో కలిసి మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు దాదాపు 178 స్తంభాలు వస్తున్నాయని, అందులో మొదటి పిల్లర్ ఉప్పల్ సులభ్ కాంప్లెక్స్ దాటిన తరువాత రోడ్డు డివైడర్‌పై వేస్తున్నట్టు చెప్పారు. ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ మెహరా, మోనికా, ప్రాజెక్ట్ అధికారులతో కలిసి ఇక్కడి స్థలాలను పరిశీలించారు. 150 అడుగుల దాకా ఉన్న ప్రభుత్వ కట్టడాలను గుర్తించారు. విద్యుత్ సబ్ స్టేషన్‌కు సంబంధించి 1073 గజాలు, ఉప్పల్ రోడ్డుపై ఉన్న ప్రభుత్వ పాఠశాలకు చెందిన 210 గజాలు, బస్‌బేకు సంబంధించిన 1183 గజాలు, మంచినీటి రిజర్వాయర్‌కు చెందిన 600 గజాలు, నిరాశ్రయుల ఆశ్రమం 140 గజాల స్థలం రోడ్డు వెడల్పులో పోతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల ఈఈ శ్రీనివాస్, డీఈ రవీందర్, ప్రాజెక్టు అధికారులు అపూర్వ, సాయికుమార్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్‌లో జేఎన్‌టీయూహెచ్‌కు పురస్కారాలు



లలిత్ ఆదిత్యను అభినందిస్తున్న వీసీ వేణుగోపాల్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ: కేంద్ర క్రీడల, యువజన సేవల శాఖ ప్రకటించిన (2016–17) అవార్డుల్లో జేఎన్‌టీయూహెచ్‌కు రెండు దక్కాయి. జాతీయ సేవా పథకంలో మెరుగైన సేవలు చేసినందుకు వర్సిటీ విద్యార్థులు వీటిని అందుకున్నారు. ఉత్తమ వలంటీర్ విభాగంలో జేఎన్‌టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన లలిత్ ఆదిత్య, ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా అనురాగ్ గ్రూప్‌కు చెందిన సి.ఎల్లేష్‌కు ఈ పురస్కారాలు లభించాయి. బుధవారం ఎన్ఎస్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ సమ్మూలాల్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.పి.ప్రసన్నతో కలిసి విద్యార్థులు వీసీని కలవగా ఆయన అభినందించారు. జేఎన్‌టీయూహెచ్ ఐఎస్‌టీ విభాగానికి చెందిన ఎ.ఉమాశంకర్‌కు జాతీయ పురస్కారం ప్రకటించారని, జైపూర్‌లో జరిగే జాతీయ యువజనోత్సవంలో అందజేస్తారని సమ్మూలాల్ తెలిపారు.

వీణా సరస్వతికి సావిత్రి బాయిపూలే పురస్కారం



సికింద్రాబాద్: సీతాఫల్‌మండికి చెందిన కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ నిర్వాహకురాలు వీణా సరస్వతికి సావిత్రిబాయి పూలే పురస్కారాన్ని ప్రదానం చేశారు. బుధవారం సావిత్రీబాయి మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, కమిషన్ సభ్యుడు వకులాభరణం కృష్ణమోహన్‌రావు.. వీణా సరస్వతిని అవార్డుతో సత్కరించారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి



నాంపల్లి: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి బుధవారం రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత స్త్రీశక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గడ్డం అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాణ్యమైన విద్యపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జాతీయ ప్రోగ్రాం మేనేజర్ డానియేల్ ప్రకాష్, అంబేద్కర్ ఫౌండేషన్ చైర్మన్ మూర్తి, ప్రొఫెసర్ సుదర్శన్, ప్రొఫెసర్ శోభారాణి, సుహర్లత, డాక్టర్ ఫిర్దోజీరావు తదితరులు ప్రసంగించారు.

అందానికి మెరుగులు అద్దండి

సాక్షి మైత్రి మహిళ

- సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో మేకప్, హెయిర్ కట్స్, హెయిర్ స్టైల్స్‌లో శిక్షణ
- నేడు, రేపు రిజిస్ట్రేషన్లకు గడువు
- 6 నుంచి 13వ తేదీ వరకు శిక్షణ తరగతులు

సాక్షి,సిటీబ్యూరో: అందం.. అతివల సొంతం. దీనిని మరింత ద్విగుణీకృతం చేసుకోవాలని వనితలు ఆకాంక్షిస్తుంటారు. బ్యూటిపార్లర్‌కు వెళ్లి సౌందర్యానికి మరిన్ని మెరుగులు దిద్దుకోవాలని ఉవ్విళ్లూరుతుంటారు. వదనారవిందంతో పాటు అత్యంత ఆకర్షణ చేకూర్చే కేశాలంకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటారు. వనితలు అందంగా కనిపించేందుకు 'సాక్షి' మైత్రీ మహిళ ఆధ్వర్యంలో 'మేకప్, హెయిర్ కట్స్. హెయిర్ స్టైల్స్'లో శిక్షణ ఇవ్వనున్నారు. లైట్ మేకప్, వాటర్ ప్రూఫ్ మేకప్, పాన్ కేక్ మేకప్, బ్రైడల్ మేకప్, యూ కట్, వీ కట్, స్టెప్ కట్, టు సైడ్ ఫీదర్ కట్, బేబీ కట్, సాధన కట్, బాయ్ కట్, కాలేజ్ వియర్ హెయిర్ స్టైల్స్, పార్టీ వియర్ హెయిర్ స్టైల్స్, బ్రైడల్ హెయిర్ స్టైల్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. వీటితో పాటు వేక్సింగ్, బ్లీచింగ్, ఫేషియల్, మెహిందీ వర్క్ షాప్ ఉంటాయి. ఈనెల 6 నుంచి 13వ తేదీ వరకు బంజారాహిల్స్ రోడ్డు నంబర్–1లోని సాక్షి కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనాలకునే మహిళలు రిజిస్ట్రేషన్ ఫీ రూ.2,000 చెల్లించాలి. బంజారాహిల్స్‌లోని సాక్షి ప్రధాన కార్యాలయంలో నేడు, రేపు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. వివరాలకు 9505555020లో సంప్రదించవచ్చు. శిక్షణలో పాల్గొన్న ప్రతి మహిళకూ సర్టిఫికెట్లు అందజేస్తారు.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

మేడ్చల్:	98491 37477
మేడ్చల్ రూరల్:	99125 61272
కీసర:	98480 45565
ఘట్‌కేసర్:	92462 08881
ఘట్‌కేసర్ టౌన్:	93900 05133
శామీర్‌పేట్:	96669 22234
జవహర్‌నగర్:	97053 47206



గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

కీసర: కీసర గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కీసర గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాల్లో పాఠకుల సౌకర్యార్థం అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రంథాలయంలో నెలకొన్న పలు సమస్యలను గ్రంథపాలకుడు మల్లయ్య ఆయన వివరించారు. అదనపు అంతస్తు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బండారు రమాదేవి, ఎంపీపీ సుజాత, సర్పంచ్ గణేష్, ఎంపీటీసీ సభ్యులు జంగయ్యయాదవ్, రమేష్‌గుప్తా, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోర రవికాంత్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయంలో స్థానిక నాయకులు, గ్రంథపాలకుడితో మాట్లాడుతున్న భాస్కర్ యాదవ్

వృథాగా ప్రభుత్వ భవనాలు

- మండలంలో ఖాళీగా దర్శనమిస్తున్న కమ్యూనిటీహాళ్లు
- కొన్ని అసంపూర్తిగా ఉంటే.. మరికొన్ని శిథిలావస్థలో

కీసర: మండలంలోని గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం లక్షలాది రూపాయలను వెచ్చించి కమ్యూనిటీహాళ్లను నిర్మించారు. భవనాలు నిరుపయోగంగా మారిపోయాయి. గతంలో ఈ కమ్యూనిటీహాళ్లల్లో కొన్నేళ్ల పాటు గ్రంథాలయాలుగా, అంగన్‌వాడీ కేంద్రాలుగా వినియోగించేవారు. కొన్నేళ్ల క్రితం శిథిలావస్థకు చేరుకున్న కొన్ని భవనాలకు మరమ్మతులు చేయించారు. మరికొన్ని కమ్యూనిటీహాళ్లు శిథిలావస్థలోనే ఉన్నాయి. కానీ కొన్నింటికి మరమ్మతులు చేపట్టినా నేటికి అవి ఖాళీగా దర్శనమిస్తున్నాయి. తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మారం గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.8లక్షల జెడ్పీ నిధులయ్యాయి. కానీ ఆ భవనాన్ని అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు.

వీటి పరిస్థితీ అంతే...

చీర్యాల, నాగారం, భోగారం, రాంపల్లి దాయర, రాంపల్లి గ్రామాల్లో మహిళల కోసం నిర్మించిన డ్వాక్రా భవనాలు సైతం నిరుపయోగంగా తయారయ్యాయి. అదే విధంగా భోగారం, అంకిరెడ్డిపల్లి, కీసరగుట్టలో నిర్మించిన బస్ షెల్టర్లు కుడా నిరుపయోగంగా ఉన్నాయి. గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు నిర్మించిన పైకా భవనాలు సైతం ఖాళీగా దర్శనమిస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న భవనాలను నిర్మించాలని, అదే విధంగా ఖాళీగా ఉన్న భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



చీర్యాల గ్రామంలో....



శిథిలావస్థలో కీసర ఎస్సీ కమ్యూనిటీహాల్



ధర్మారం గ్రామంలో....



చీర్యాల గ్రామలో శిథిలావస్థకు చేరుకున్న సామూహిక దుకాణ సముదాయ భవనం

వినియోగంలోకి తీసుకురావాలి



ప్రస్తుతం అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ భవనాలు నిరుపయోగంగా తయారయ్యాయి.లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలను వినియోగంలోకి తీసుకురావాలి. శిథిలావస్థలో ఉన్న భవనాలకు మరమ్మతులు చేపట్టాలి. **–జిల్లాల తిరుమల్‌రెడ్డి, చీర్యాల,**

నిధుల మంజూరు కోసం విన్నవించాం



కీసర కమ్యూనిటీహాల్ మరమ్మతు పనుల కోసం నిధులు మంజూరు చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డికి వినతి పత్రం అందజేశాం. నిధులు మంజూరు కాగానే పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తాం. **–చినింగని గణేష్, కీసర సర్పంచ్,**

అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేస్తాం



అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తాం. నిధులు మంజూరైన వెంటనే భవనాలను పూర్తిగా నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తాం. **–ఎంపీడీఓ వినయ్‌కుమార్,**

ఉచిత వైద్య శిబిరం



మందులు అందజేస్తున్న ఎంపీపీ బండారి శ్రీనివాస్, వైస్‌ఎంపీపీ

ఘట్‌కేసర్: కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని కొర్రెముల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ బండారి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గ్యార లక్ష్మయ్య, జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, సర్పంచ్ నాగరాజు, గొంగళ్ళస్వామి, భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాగార్జున, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఘట్‌కేసర్: యువజన సంఘాలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుండాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నోజిగూడ శ్రీగాయత్రీపీఠంలో సూర్య యూత్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీగాయత్రీపీఠాధిపతి తత్వనందరుషి, తహసీల్దార్లు రాజేశ్వర్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, సింగిల్‌విండో చైర్మన్ గొంగళ్లస్వామి, సీఐ ప్రకాష్, ఉపసర్పంచ్ ఆకిటిబాల్‌రెడ్డిపాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అసైన్డ్ భూమిని పేదలకు ఇవ్వాలి

కీసరటౌన్: దుండిగల్–గండిమైసమ్మ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 453, 454లోని భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారి నుంచి విడిపించి పేదలకు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లారెడ్డి ప్రభుత్వాని కోరారు. బుధవారం ఆయన ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. 1973–74లో అప్పటి ప్రభుత్వం 453, 454లో 230 మంది పేదలకు 1.20 ఎకరాల చొప్పున భూమిని కేటాయించిందని తెలిపారు. అయితే 23 ఏళ్ల తర్వాత 1996–97 ప్రభుత్వ రికార్డుల్లో మార్పులు జరిగాయన్నారు. అందులో 12 మంది లావని పట్టాలు పొందారని తెలిపారు. ఆ తర్వాత అందులో దుండిగల్ గ్రామ పేద ప్రజలకు 60 గజాల చొప్పున పట్టాలు పంపిణీ చేసినా, పొజిషన్ చూపించలేదన్నారు. దీంతో సదరు భూమిని అక్రమార్కులు తమ పేరున రికార్డుల్లో నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. దీనిని రద్దు చేసి సదరు భూమిని తిరిగి పేద ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డి.విఘ్నేశ్వర్, వేణుగోపాల్, శ్రీధర్ కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ మేడిపల్లిలో గురువారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

108 వాహనంలోనే ప్రసవం

శామీర్‌పేట్: లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సుష్మకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో తరలిస్తుండగా వాహనంలోనే ఆడశిశువుకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డలను శామీర్‌పేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ మాధవి

మేడ్చల్: గౌడవెల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ మాధవి రాజు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ స్వామి, వార్డు సభ్యులు రమణారెడ్డి, విష్ణు, శ్రీనివాస్, సింహాలు, సహదేవ్, నర్సింగ్‌రావు, పంచాయతీ కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా తటాకం రమేశ్



కీసర: జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్‌గా తటాకం రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేశారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నర్సింహమూర్తి తెలిపారు. ఈనెల 6వ తేదిన ఆలయ చైర్మన్‌గా ఆయన ప్రామాణ కారం చేయనున్నారు.

సావిత్రిబాయి సేవలు మరువలేనివి


సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి


ఘట్‌కేసర్‌టౌన్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మేడ్చల్ పట్టణంలో...

కీసర: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కీసర మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని బుధవారం మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళల విద్యాభివృద్ధికి ఆమె ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇకపై ప్రతిఏటా సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రమేష్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఎంపీపీ సుజాత, జెడ్పీటీసీ రమాదేవి, ఎంపీడీఓ వినయ్‌కుమార్, సర్పంచ్ గణేష్, వైస్‌ఎంపీపీ స్వప్న వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌టౌన్: సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘట్‌కేసర్ పట్టణంలోని టీమాస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు కూసపాటి పద్మారావు, టీమాస్ జిల్లా నాయకురాలు సబిత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... భర్త సహకారంతో ఇంట్లోనే చదువుకుని, బాల్య వివాహాలు, సతి సహగమనానికి వ్యతిరేక పోరాటం, వితంతు పునర్‌వివాహం కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావ్, లక్ష్మారెడ్డి, శ్రీరాములు, నాగరాజు, శోభన్‌బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్: సావిత్రిబాయి జయంతిని వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా పాఠశాలల్లో ఆమె జయంతిని నిర్వహించారు.

వాటర్ ప్లాంటును ప్రారంభించిన ఎమ్మెల్యే


వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కీసర: బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ ప్రజలకు సురక్షితమైన మినరల్ వాటర్‌ను అందించేందుకు ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమని మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాంపల్లి దాయర గ్రామంలోని జేఎన్‌ఎన్‌ఎంయూఆర్ కాలనీలో బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, జెడ్పీటీసీ రమాదేవి, సర్పంచ్ గంగి మల్లేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి


మూడుచింతలపల్లిలో పర్యటిస్తున్న ఈఓపీఆర్‌డీ మల్లిఖార్జున్

శామీర్‌పేట్: ఆస్తి పన్నులు చెల్లించి అందరూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని శామీర్‌పేట మండల ఈఓపీఆర్‌డీ మల్లిఖార్జున్ అన్నారు. మండలంలోని లాల్‌గాడి మలక్‌పేట్, జగన్‌గూడ, కేశవరం, మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. 100 శాతం ఆస్తి పన్నులు వసూలు చేయాలని గ్రామ కార్యదర్శులకు ఆయన సూచించారు. పన్నులు వసూలు చేయడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనుమతి లేని వసతి గృహంపై చర్యలు తీసుకోండి

ఘట్‌కేసర్‌టౌన్: విద్యాశాఖ అనుమతి లేకుండా విద్యార్థుల వసతి గృహాన్ని నిర్వహిస్తున్న జీసస్ వే ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజీవ్ గృహకల్పకు చెందిన సారగండ్ల రమేష్‌కుమార్‌ముదిరాజ్ బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. విద్యాభ్యాసాన్ని గాలికొదిలేసి మత మార్పిడికి పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. వసతి గృహంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు


కోదండరాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న మేడ్చల్ జిల్లా జేఏసీ నాయకులు

జవహర్‌నగర్: తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంను బుధవారం మేడ్చల్ జిల్లా జేఏసీ చైర్మన్ చీమ శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గ చైర్మన్ మేడ రవిమాదిగ, జేఏసీ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు

ఘట్‌కేసర్: ఇంటిని కొనుగోలు చేసి బకాయి పడ్డ డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని తార్నాకకు చెందిన ఎండీ అజీమ్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో సిలికాన్ సిటీలో గృహాలు నిర్మించి విక్రయాలు చేస్తున్నాడు. సారంగపాణి ఒక ఇంటిని అజీమ్ నుంచి కొనుగోలు చేశాడు. ఇంటి విలువ రూ.32,25,000 ఉండగా సారంగపాణి రూ.29,90,954లను చెల్లించాడు. మిగితా డబ్బులు ఇవ్వాలని అజీమ్ సారంగపాణిని కోరడంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అంతేగాకుండా కాలనీలో పనిచేసే అజీమ్‌కు చెందిన సూపర్‌వైజర్ సుధాకర్, వేణులను బెదిరిస్తున్నారని అజీమ్ కోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు రిఫర్ ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రామసభల్లో సమస్యలపై గళమెత్తిన ప్రజలు

పెంచిన పన్నులను తగ్గించాలని నాగారం గ్రామస్తుల డిమాండ్



నాగారంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తులు

కీసర: గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం మండలంలోని నాగారం, రాంపల్లిదాయర, తిమ్మాయిపల్లి, భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం ఆయా గ్రామాల పంచాయతీ పాలకులు, అధికారులు గ్రామసభలను నిర్వహించారు. నాగారం గ్రామంలో సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ఈ ఏడాది ఒక్కసారిగా 300శాతం మేర ఇంటి పన్నులను పెంచి చెల్లించాలని నోటీసులు పంపడంపై మండిపడ్డారు. దీంతో గ్రామ సభలో పెంచిన పన్నులను తగ్గించాలని తీర్మానించారు. గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కౌకుట్ల చంద్రారెడ్డి, రాజలింగం, గంగి మల్లేష్, మానస, పండుగ రాజమణి, గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు, వివిధ పార్టీల నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


పోచారంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్

ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తాం

ఘట్‌కేసర్: మండలంలోని పోచారంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలోని లక్ష్మీనరసింహకాలనీలో ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీని నిర్మించి బోరు వేయనున్నట్లు తెలిపారు. గ్రామంలోని సర్వేనంబర్.62లో వ్యాయామశాలను నిర్మిస్తామన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆకటి బాల్‌రెడ్డి, గ్రామకార్యదర్శి శ్రవణ్‌కుమార్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొండల్‌రెడ్డి, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి


నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఘట్‌కేసర్‌టౌన్: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాన్చుడి ధోరణిని అవలంబిస్తూ మాదిగల అభివృద్ధిని అణచి వేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఏసుతుల నాగేష్‌మాదిగ అన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ చేపడుతున్న నిరసనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసి మాదిగలకు న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

మేడ్చల్: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ మాదిగ జేఏసీ ఇన్‌చార్జ్ గణేశ్ తెలిపారు. 6వ తేదిన జిల్లాలో దీక్షలు, 7వ తేదిన తహసీల్దార్ కార్యాలయాల వద్ద దీక్షలు, 8వ తేదిన నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఊరెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్ల

జవహర్‌నగర్: దమ్మాయిగూడలోని ప్రగతినగర్‌లో నివసించే ఉపేందర్‌గౌడ్ డిసెంబర్ 29న జనగామలోని నవాబుపేటకు కుటుంబ సభ్యులతో వెళ్లారు. తిరిగి బుధవారం ఇంటికి వచ్చి చూసే సరికి తలుపులకు వేసిన తాళాలు విరగొట్టి ఉన్నాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రెండున్నర తులాల బంగారం, 40 తులాల వెండి ఆభరణాలను అపహరించుకుపోయినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని జవహర్‌నగర్ పీఎస్ క్రైమ్ ఎస్సై నేతాజీ తెలిపారు.

హైదరాబాద్ | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

ఘరానా నేరగాడు మనోజ్ స్వైన్‌పై పీడీ యాక్ట్

సాక్షి,సిటీబ్యూరో: ఒడిశాకు చెందిన ఘరానా నేరగాడు మనోజ్ స్వైన్‌పై రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ బుధవారం పీడీ యాక్ట్ ప్రయోగించారు. హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఎనిమిది చైన్ స్నాచింగ్‌లు, ఆటో మొబైల్ చోరీలు చేసిన ఇతను బయటకు వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉండటంతో పీడీ యాక్ట్ ప్రయోగించి చర్లపల్లి జైలులోనే ఉండేలా ఆదేశాలిచ్చారు. ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చిన ఇతను కీసరలో ఠాణా పరిధిలో నాలుగు, కుషాయిగూడలో రెండు, గోపాలపురం ఠాణా పరిధిలో ఒకటి, లాలాగూడ ఠాణా పరిధిలో ఒక దొంగతనం చేశాడు. ఘట్‌కేసర్ మండలం యామ్నాపేట్‌లో బాలాంజలి అనే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును లాక్కునే క్రమంలో నిలువరించి పోలీసులకు సమాచారం అందించడంతో మనోజ్ స్వైన్‌ను పట్టుకోగలిగారు.

ట్రిపుల్ ఐటీలో సీటు ఇప్పిస్తానని..

- రూ.24 లక్షలు వసూలు
- నిందితుడి రిమాండ్


అలీఖాన్


బంజారాహిల్స్: తనకు పలువురు రాజకీయ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో పరిచయాలు ఉన్నాయని ట్రిబుల్ ఐటీలో సీటు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిని బంజారాహిల్స్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్‌ఐ భరత్ భూషణ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి...జూబ్లీహిల్స్‌రోడ్ నెం. 82 ఆదిత్యాహిల్‌టాప్‌కు చెందిన గోళి సత్యనారాయణ మూర్తి తన కొడుకు ధీరజ్‌కు ట్రిబుల్ ఐటీలో సీటు కోసం అలీఖాన్ అనే వ్యక్తికి గత ఏడాది జనవరి 30న, ఫిబ్రవరి 2, ఫిబ్రవరి 16, 17 తేదీల్లో రూ.14 లక్షలు చెల్లించాడు. అలాగే గతేడాది జూన్ 6న మరో రూ.10 లక్షలు ఆన్‌లైన్ ద్వారా, అలీఖాన్‌తో పాటు అతని భార్య అస్మాజబీన్ అకౌంట్లలోకి ఈ మొత్తాన్ని మళ్లించాడు. అయితే నెలలు గడిచినా సీటు రాకపోగా పలుమార్లు అడిగితే బెదిరింపులకు పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు పరారీలో ఉన్న నిందితులను అరెస్ట్ చేశారు. అలీఖాన్‌ను రిమాండ్‌కు తరలించారు.

కంచ ఐలయ్య కేసు విచారణ.. 29కి వాయిదా

నేరేడ్‌మెట్: కంచ ఐలయ్య కేసు విచారణను మల్కాజిగిరి కోర్టు వాయిదా వేసినట్లు న్యాయవాది యాదగిరి బుధవారం తెలిపారు. గత నెల 12న ఐలయ్య మల్కాజిగిరి కోర్టుకు హాజరుకావాల్సి ఉండగా విచారణ ఈనెల 3వ తేదీకి వాయిదా పడిందన్నారు. బుధవారం పిటిషన్ దాఖలు చేయగా కోర్టు ఈనెల 29వ తేదీకి విచారణ వాయిదా వేసినట్టు న్యాయవాది వివరించారు.

దొరికింది.. ఎత్తుకెళ్లాడు

రివాల్వర్ చోరీ కేసులో బాలుడి అరెస్టు


రివాల్వర్, బుల్లెట్లు

రాంగోపాల్‌పేట్: కారులో ఉంచిన లైసెన్స్‌డ్ రివాల్వర్‌ను దొంగిలించిన బాలుడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం సికింద్రాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో డీసీపీ రాధాకిషన్‌రావు వివరాలు వెల్లడించారు. మొఘల్‌పుర సుల్తాన్‌షాహికి చెందిన 4 టీవీ రిపోర్టర్ మహ్మద్ నమాన్ ఒమర్ 2016లో లైసెన్స్‌డ్ రివాల్వర్ తీసుకున్నాడు. గత డిసెంబర్ 24న అతను తన స్నేహితుడితో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లి తిరిగి వస్తూ భోజనం చేసేందుకు మాసబ్‌ట్యాంక్‌లోని ఓ హోటల్ వద్ద కారు ఆపాడు. అందులో లైసెన్స్‌డు రివాల్వర్‌ను ఉంచాడు. మెహిదీపట్నం సంతోష్‌నగర్‌కు చెందిన బాలుడు (16) కారులో విలువైన వస్తువుల కోసం గాలించగా అందులో రివాల్వర్ కనిపించడంతో ఎత్తుకెళ్లాడు. భోజనం ముగించుకుని వచ్చిన ఒమర్ కొద్ది దూరం వెళ్లిన తర్వాత కారులో రివాల్వర్ కనిపించకపోవడంతో చోరీకి గురయినట్లు గుర్తించాడు. మరుసటి రోజు ఉదయం సైదాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు కారు నిలిపిన స్థలం వద్ద ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా గుర్తుతెలియని బాలుడు దొంగతనం చేసినట్లు గుర్తించారు. సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా మెహిదీపట్నం సెయింట్ ఆన్స్ కాలేజీ ప్రాంతంలోని అతడికి ఇంటికి వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్దనున్న రివాల్వర్‌తో పాటు 6 రౌండ్స్ స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం బాలుడిని సైదాబాద్ పోలీసులకు అప్పగించారు. అనంతరం జువైనల్ హోంకు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. సమావేశంలో సైఫాబాద్ డీఐ నరహరి, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు తిమ్మప్ప, వినోద్, కాంతారెడ్డి పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రాధాకిషన్‌రావు

లైసెన్స్‌దారుడిపై కేసు

రివాల్వర్ తీసుకున్న ఒమర్‌పై కూడా కేసు నమోదు చేయనున్నట్లు డీసీపీ తెలిపారు. రివాల్వర్ తీసుకున్న వ్యక్తులు బయటికి వెళితే దానిని తమ కస్టడీలోనే ఉంచుకోవాలని అలా కాకుండా నిర్లక్ష్యంగా కారులో ఉంచి దానికి కనీసం తాళం కూడా వేయకుండా వెళ్లాడన్నారు. ఆర్మ్స్‌యాక్ట్ ప్రకారం అతనిపై చర్యలు తీసుకుని లైసెన్సును రద్దు చేయనున్నట్లు తెలిపారు. గన్ లైసెన్సు పొందిన వ్యక్తులు పోలీసులు సూచించిన నిబంధనలు తప్పక పాటించాలని ఆయన పేర్కొన్నారు.

వారిపైనే అనుమానం..

- పూల కుండీల చోరీ జీహెచ్‌ఎంసీ సిబ్బంది పనే...!
- సైబరాబాద్ పోలీసుల నిర్ధారణ
- లెక్క తేల్చకపోతే చర్యలు
- సీసీటీవీ కెమెరాలకు చిక్కిన వారితో పాటు బాధ్యులైన అధికారుల అరెస్టుకు సన్నాహాలు

సాక్షి,సిటీబ్యూరో: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా రాక సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూల కుండీల మాయం వెనుక జీహెచ్‌ఎంసీ సిబ్బంది హస్తం ఉందని సైబరాబాద్ పోలీసులు ఓ స్పష్టతకు వచ్చారు. అంతర్గతంగా లెక్కలు తేల్చి మళ్లీ వివరాలు చెబుతామంటూ చెప్పిన గ్రేటర్ అధికారులు నెలకావస్తున్నా ఇప్పటివరకు వివరాలు అందించకపోవడంతో చట్టపరంగా చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. రేపో,మాపో మొక్కల మాయంతో సంబంధమున్న వారిని అరెస్టు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. గత నెల 4న గచ్చిబౌలి, కొండాపూర్, కొత్తగూడ ప్రాంతాల్లో 58 ప్రత్యేక బొమ్మల డిజైన్ కుండీలు.. దేశీ, విదేశీ పుష్పాలతో పెట్టిన మరో 200 కుండీలు చోరీకి గురయ్యాయంటూ గ్రేటర్ అధికారులు ఫిర్యాదు చేశారు. దీనిపై మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం పోలీసులు సీసీటీవీ కెమెరాలు తనిఖీ చేయగా, అధిజీహెచ్‌ఎంసీ సిబ్బంది పనేనని తేలింది. ట్రాక్టర్ల నంబర్ ఆధారంగా సిబ్బందిని పిలిచి విచారించగా, తాము జీహెచ్‌ఎంసీ సిబ్బందేనని, అధికారుల ఆదేశాల మేరకే వాటిని తీసుకెళ్లినట్లు తెలిపారు. అయితే మళ్లీ మొక్కల లెక్క తేల్చి చెబుతామంటూ చెప్పిన అధికారులు ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. కుండీల మాయంలో జీహెచ్‌ఎంసీ అధికారుల పాత్ర ఉందని సైబరాబాద్ పోలీసులు పేర్కొంటున్నారు. లెక్కల్లో తప్పు వల్లే ఫిర్యాదు చేశామని ఒకసారి, ఆ లెక్క తేల్చి మళ్లీ చెబుతామంటూ మిన్న'కుండీ'పోతున్న అధికారులు ఆ మొక్కలు చోరీకి గురయ్యాయంటూ ఫిర్యాదు ఇచ్చి జేబులు నింపుకొని చేతులు దులుపుకునే ప్రయత్నం చేసినట్టుగా అనుమానిస్తున్నారు. దీని వెనుక ఎవరి పాత్ర ఉందని విచారణలో బయటకు వస్తుందని పోలీసులు తెలిపారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ భిక్షంరెడ్డి

అబిడ్స్: ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై దాడిచేసి టికెట్ డబ్బులను లాక్కుని పరారైన ముగ్గురు వ్యక్తులను అబిడ్స్ పోలీసులు అరెస్ట్‌చేసి వారి నుంచి దోచుకున్న మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ భిక్షంరెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గత నెల 28న తెల్లవారుజామున ఎంజీబీఎస్ నుంచి నిజాం పీజీ న్యాయ కళాశాల మీదుగా వెళ్తుండగా వర్నా కారులో వచ్చిన ముగ్గురు యువకులు బస్సును తమపైకి తీసుకు వస్తావా అంటూ డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగడమేగాక డ్రైవర్ రత్నాకర్‌రెడ్డిని చితకబాదారు. అనంతరం కండక్టర్ రవీందర్‌ను కొట్టి అతని వద్ద ఉన్న రూ.9496 నగదు లాక్కుని పరారయ్యారు. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు అబిడ్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా కారు యజమాని మహ్మద్ ఇలియాస్‌గా గుర్తించారు. అతడిని విచారించగా తన కారును రాంకోఠి ప్రాంతానికి చెందిన మహ్మద్ సర్ఫరాజుద్దీన్ ఖాన్, మల్లేపల్లి ప్రాంతానికి చెందిన మహ్మద్ ముక్తదర్, సర్దార్‌బాగ్‌కు చెందిన షబ్బర్ హుస్సేన్‌లు తీసుకెళ్లినట్లు తెలిపాడు. దీంతో నిందితులను అరెస్ట్ చేసి నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు దాదాపు 200 సీసీ కెమెరాల పుటేజ్‌లను పరిశీలించినట్లు ఏసీపీ తెలిపారు. సెంట్రల్ జోన్ డీసీపీ జోయల్ డేవిస్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఎ. గంగారం, అదనపు ఇన్‌స్పెక్టర్ ఎన్. మోహన్‌రావు, ఎస్.కె. లక్ష్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో ఘట్‌కేసర్ 'సాక్షి' విలేకరి శ్రీనివాస్ మృతి


కాంటేకర్ శ్రీనివాస్ (ఫైల్)

ఘట్‌కేసర్ టౌన్: సీనియర్ జర్నలిస్టు, ఘట్‌కేసర్ మండలం 'సాక్షి' విలేకరి కాంటేకర్ శ్రీనివాస్ బుధవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. రెండు దశాబ్దాలుగా వివిధ పత్రికల్లో పని చేసిన ఆయన ప్రస్తుతం సాక్షి దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్నారు. శ్రీనివాస్ మృతిపట్ల 'సాక్షి' ఎడిటర్ మురళి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, 'సాక్షి' సిటీ బ్యూరో ఇన్‌చార్జి విజయ్‌కుమార్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా బ్యూరో వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బ్యూరో వెంకటేశ్వర్‌రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు.

సైబరాబాద్‌లో పదోన్నతులు, బదిలీలు

సాక్షి, సిటీబ్యూరో: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో 26 మంది పోలీసుల అధికారులు బదిలీ అయ్యారు. ఏడుగురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేయడంతో పాటు వివిధ ఠాణాల్లో పనిచేస్తున్న 19 మంది ఎస్‌ఐలకు ఇన్‌స్పెక్టర్లకు పదోన్నతులు కల్పించిన సైబరాబాద్ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య పోస్టులు ఇస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇన్‌స్పెక్టర్ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ చోటు
ఎం.గంగాధర్	రాయదుర్గం	గచ్చిబౌలి
ఎం.రాంబాబు	సీసీఎస్ మాదాపూర్	రాయదుర్గం
ఈ.శ్రీనివాస్‌రెడ్డి	ఎస్‌వోటీ శంషాబాద్	జోన్ డబ్ల్యూపీఎస్ ఐటీ కారిడార్
కె.శశాంక్ రెడ్డి	డీఐ మాదాపూర్	శంకర్‌పల్లి ఎస్‌హెచ్‌వో
జి.రాజగోపాల్ రెడ్డి	మాదాపూర్ ట్రాఫిక్–టూ	మాదాపూర్ ట్రాఫిక్–వన్ పీఎస్
జే.వేణుగోపాల్	బాలానగర్ ట్రాఫిక్–టూ	సైబర్ క్రైమ్
టి.నర్సింగ్‌రావు	మాదాపూర్ ట్రాఫిక్–వన్	గచ్చిబౌలి ట్రాఫిక్–వన్

సీఐలుగా పదోన్నతి, బదిలీ

పేరు	ప్రస్తుత స్థానం	పోస్టింగ్ ప్రాంతం
కొక్కొండ బాలారాజు	ఎస్‌వోటీ మాదాపూర్ జోన్	సీసీఎస్ శంషాబాద్
దాసరి రాజు ఆశోక్	హైదరాబాద్ సిటీ	రాజేంద్రనగర్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్
ఎం.ప్రవీణ్ రెడ్డి	ఎస్‌వోటీ శంషాబాద్	ఎస్‌వోటీ శంషాబాద్
ఎన్.తిరుపతి	కేపీహెచ్‌బీ	డీఐ బాలానగర్, సనత్‌నగర్
కె.నవీన్ కుమార్	గచ్చిబౌలి	నార్సింగ్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్
సైదులు పొలె	చందానగర్	డీఐ మాదాపూర్
పులూరి నరేశ్	టీఎస్‌ట్రాన్స్‌కో(ఎఫ్)	సైబరాబాద్ పోలీసు కంట్రోల్ రూమ్
గొపు గోపీనాథ్	కూకట్‌పల్లి	కేపీహెచ్‌బీ అడిషనల్ ఇన్‌స్పెక్టర్
రవి మొగిలిచర్ల	కూకట్‌పల్లి ట్రాఫిక్	మాదాపూర్ ట్రాఫిక్–టూ
జక్కుల హనుమంత్	టీఎస్‌ఆర్‌టీసీ, సైబరాబాద్	మైలార్‌దేవ్‌పల్లి అడిషనల్ ఇన్‌స్పెక్టర్
వీరజల సుధీర్‌కుమార్		నార్సింగి సీసీఎస్ మాదాపూర్
శివకుమార్ వల్పుల	ఎస్‌వోటీ మాదాపూర్	సైబర్ క్రైమ్
కటకం శ్రీనివాస్	సైబర్ క్రైమ్	సైబర్ క్రైమ్
కె.మహేష్ గౌడ్	కేపీహెచ్‌బీ	కూకట్‌పల్లి అడిషనల్ ఇన్‌స్పెక్టర్
ఎం.భూపతి	పీసీఆర్, సైబరాబాద్	బాలానగర్ ట్రాఫిక్–టూ
పి.యాదయ్యగౌడ్	సైబర్‌క్రైమ్	మాదాపూర్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్
తంగుటూరి శ్రీను	చందానగర్	అల్వాల్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్
సీహెచ్.రామయ్య	గచ్చిబౌలి	గచ్చిబౌలి అడిషనల్ ఇన్‌స్పెక్టర్
డి.దస్రు	వికారాబాద్	ఏసీఆర్, సైబరాబాద్

‘స్వచ్ఛత’పై నజర్

• బల్దియా ప్రత్యేక చర్యలు • 61 రోజుల కార్యాచరణ



సాక్షి, సిటీబ్యూరో: స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నగరాన్ని బహిరంగ మల విసర్జన రహిత(ఓడీఎఫ్) నగరంగా మార్చడంతో వచ్చిన నూతనోత్సాహంతో జీహెచ్ఎంసీ అధికారులు ఇక ఈ సంవత్సరం స్వచ్ఛ ర్యాంకింగ్‌లపై దృష్టి సారించారు. ఉత్తమ ర్యాంకును సాధించేందుకు గాను రోజుకో వినూత్న కార్యక్రమంతో 61 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లతోపాటు కాలనీ సంక్షేమసంఘాలు, స్వచ్ఛందసంస్థలు, వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములు చేయాల్సిందిగా జీహెచ్ఎంసీ కమిషనర్ బి.జనార్దన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం నుంచి శ్రీకారం చుట్టిన కార్యక్రమాలు రోజుకొకటి వంతున ఇలా ఉన్నాయి.

- చెత్తను తగులబెట్టకుండా ప్రచారం.
- స్వచ్ఛ దూత్‌లు, ఎస్ఎఫ్ఏలు, స్వచ్ఛ ఆటోడ్రైవర్ల మధ్య సమన్వయం..
- పబ్లిక్ టాయ్‌లెట్లను సూచించే బోర్డులు, సూచికల ఏర్పాటు.
- స్వచ్ఛ దూత్‌ల ద్వారా ‘బొట్టు’ కార్యక్రమ
- టాయిలెట్ల వద్ద రంగోలి .
- పెట్రోల్ బంక్‌లు, హోటళ్ల వద్ద సైనేజీల ఏర్పాటు.
- బస్టాప్‌లను శుభ్రపరచడం.
- స్వచ్ఛ ఆటోడ్రైవర్లపై ప్రత్యేకదృష్టి.
- కొత్త చెత్తనిల్వ ప్రాంతాల్లో చెత్త తొలగింపు. పాత వాటి వద్ద సుందరీకరణ.
- హాస్టళ్లలో కంపోస్ట్ యూనిట్‌ల ఏర్పాటు.
- ఫంక్షన్‌హాళ్లలో కంపోస్ట్ ఎరువుల తయారీ.
- స్వచ్ఛ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ పని తీరుపై సమీక్ష.
- పరిచయం కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశపెట్టడం.
- కొత్త టాయ్‌లెట్లు, మూత్రశాలల ఏర్పాటుకు స్థలాల ఎంపిక.
- బహిరంగ మూత్ర విసర్జన నిరోధానికి లాలీ–సిటీ కార్యక్రమం నిర్వహణ.
- స్వయం సహాయక బృందాలు, టీఎల్ఎఫ్‌లు, ఎస్ఎల్ఎఫ్‌ల సమావేశాల్లో చెత్తను తడి,పొడిగా వేరుచేసి కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుపై చర్చించేందుకు మొదటి అజెండా నిర్వహణ.
- పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో స్వచ్ఛ కమిటీల ఏర్పాటు.
- వీక్లీ మార్కెట్లలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై ప్రచారం.
- కాలనీ సంక్షేమ సంఘాల ద్వారా కమ్యూనిటీ కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు.
- స్వచ్ఛప్రతిజ్ఞ నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమం.
- స్వచ్ఛ రన్, మానవహార్‌ల నిర్వహణ.
- మటన్, చికెన్ షాపులకు ప్లాస్టిక్ కవర్ల స్థానంలో టిఫిన్ బాక్స్‌లను తీసుకెళదాం..అమలు చర్యలు.
- రైతుబజార్లు, మార్కెట్‌లలో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు.
- జరిమానాల విధింపు.
- ఉత్తమఉద్యోగిగా గుర్తింపు, సన్మానాలు, పురస్కారాలు అందజేయడం.
- మాల్స్, ఆసుపత్రుల ముందు టాయిలెట్లను తెలిపే సైనేజీల ఏర్పాటు.
- తడి, పొడి చెత్త వేరు చేయడంపై విస్తృత ప్రచారం.
- తడి, పొడి చెత్త వేరు చేయడంపై ప్రముఖులతో భేటీ.
- స్వచ్ఛదూత్‌ల ప్రభావంపై సమీక్ష.
- బల్క్ గార్బేజ్ ఉత్పత్తిచేసే సంస్థలపై ప్రత్యేక ప్రచారం.
- ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లలో జీరో గార్బేజ్ ఉండేలా ప్రత్యేక చర్యలు.
- తడి, పొడి చెత్తపై పాఠశాలల విద్యార్థులను చైతన్యపరచడం.
- వంద శాతం గార్బేజ్‌ను సేకరించడం, యూజర్ ఛార్జీలను వసూలు చేయడం.
- ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక చర్యలు.
- పాఠశాలల్లో స్వచ్ఛ ప్రతిజ్ఞలు.
- ఉత్తమ స్వచ్ఛ ఆటో డ్రైవర్లను సన్మానించడం.
- బహిరంగ మూత్ర ప్రదేశాల వద్ద వాల్ పెయింటింగ్‌లు వేయించడం.
- పాఠశాలల్లో స్వచ్ఛతపై క్విజ్ పోటీలు
- తడి, పొడి చెత్త వేరుచేయడంపై అన్ని కార్యాలయాల్లోని సిబ్బందికి చైతన్య కార్యక్రమాలు.
- చేతి సంచులు ఉపయోగించేలా ప్రచారం.
- రైల్వే ట్రాక్‌లను పరిశుభ్రంగా ఉంచడం.
- డ్రై డే విధానాన్ని అమలు చేయడం.
- తడి, పొడి చెత్త వేరు చేయడం పై అధికారులు ఇంటింటికి వెళ్లి గాంధీగిరి నిర్వహణ.
- ఇంజనీరింగ్ కళాశాలలు, ఐటీ కేంద్రాల్లో స్వచ్ఛసర్వేక్షణ్‌పై ప్రచారం.
- వ్యాపార ప్రాంతాల్లో డస్ట్‌బిన్‌లనుప్రత్యేకంగా ఏర్పాటు చేయడం.
- పది స్వచ్ఛసూత్రాల విస్తృత ప్రచారం.
- పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం.
- తడి, పొడి చెత్తపై మురికివాడల్లో కళాజాతల ద్వారా చైతన్య కార్యక్రమాలు.
- పాత రిక్షాల స్థానంలో కొత్త రిక్షాలు. రిక్షాల సంఖ్య పెంపు.
- కమ్యూనిటీ హాళ్లను పరిశుభ్రంగా ఉంచడం.
- వీక్లీ మార్కెట్లలో టాయ్‌లెట్ల ఏర్పాటు.
- స్వచ్ఛసర్వేక్షణ్‌పై సర్కిళ్ల వారీగా అధికారుల స్వీయ ర్యాంకింగ్‌లు.
- సినిమా హాళ్లలో స్లైడ్స్ ద్వారా ప్రచారం.
- రేడియో చానెల్స్‌లో జింగిల్స్ ద్వారా ప్రచారం.
- వీధి వ్యాపారస్తుల నుండి గార్బేజ్‌ను అదేరోజు రాత్రి లేదా మరునాటి ఉదయం విధిగా సేకరించడం.
- తడి, పొడిచెత్తను జీహెచ్ఎంసీ సిబ్బంది, ఉద్యోగులు విధిగా వేర్వేరు చేయడం.
- పాఠశాలల్లో స్వచ్ఛహీరోలు, జీరోలను గుర్తించి అవార్డుల ప్రదానం.
- బల్క్ గార్బేజ్ ఉత్పత్తి చేసే ఆసుపత్రులు, హోటళ్ల, సంస్థలకు కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుపై లిఖితపూర్వక సమాచారం అందించడం.
- ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నుండి జవహర్‌నగర్ వరకు తడి, పొడి చెత్త వేర్వేరుగా పంపే వాహనాల ద్వారా ప్రత్యేక ప్రచారం.
- ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల సుందరీకరణ.
- స్పష్టమైన కార్యక్రమాల (పిన్ పాయింట్ ప్రోగ్రాం) నిర్వహణ.

దొంగల స్వైర విహారం

• ఒకే రోజు ఐదు ఇళ్లల్లో చోరీలు

హస్తినాపురం: వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగలు స్వైర విహారం చేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాగర్‌కాంప్లెక్స్‌లో వరుసగా ఐదు ఇళ్ల తాళాలు పగలగొట్టి అందిన కాడికి దోచుకెళ్లారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కాలనీకి చెందిన సోమయాజులు ఇంటికి తాళం వేసి కూకట్‌పల్లిలో ఉంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లాడు. మంగళవారం రాత్రి ఇంటి తాళం పగలగొట్టిన దుండగులు ఇంట్లోకి బీరువా పగలగొట్టి రెండు బంగారు ఉంగరాలతో పాటు ఫోర్డ్ కారును సైతం ఎత్తుకెళ్లారు. సమీపంలోనే ఉన్న ఏ.కే.ఖాన్, కిషోర్, వెంకటేశ్వర్లు ఇళ్లలోనూ చోరీలకు పాల్పడ్డారు. రోడ్ నెం–5లో మరో ఇంటిలోనూ దొంగతనం చేశారు. అయితే ఆయా ఇళ్లో కుటుంబసభ్యులు లేకపోవడంతో పూర్తి వివరాలు తెలియ రాలేదని పోలీసులు పేర్కొన్నారు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మందకృష్ణకు ఎనిమిది రోజుల రిమాండ్

చిలకలగూడ: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు జనవరి 11 వరకు రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తు పార్శిగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మందకృష్ణ తలపెట్టిన ఉపవాసదీక్షను మంగళవారం భగ్నం చేసిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని కాంచన్‌బాగ్ ఠాణాకు తరలించారు. బుధవారం ఉదయం భారీ బందోబస్తు మధ్య చిలకలగూడ ఠాణాకు తీసుకువచ్చారు. గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, ఎనిమిది రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

వ్యాయామంతోనే హీమోఫిలియోకు చెక్

సాక్షి,సిటీబ్యూరో:ప్రతిరోజు విధిగా వ్యాయామం చేయడం ద్వారానే హీమోఫిలియో మస్క్యూలో స్కెలిటల్ బ్లీడింగ్ సమస్యకు చెక్ పెట్టొచ్చని ప్రముఖ స్కెలిటల్ బ్లీడింగ్ నిపుణుడు డాక్టర్ పమేలా నారాయణ్ అన్నారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని లక్ష్మీ న్యూరో క్లినిక్‌లో ఏర్పాటు చేసిన హీమోఫిలియో అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదంలో గాయాలపాలైన పుడు రక్తస్రావం జరిగి ఆగిపోవడం అనేది సహజం. కానీ కొంత మందిలో రక్తం గడ్డకట్ట కపోగా అలాగే కారుతుంది. ఈ బాధితుల్లో మోకీళ్లు, ఇతర కీళ్ల భాగాల్లో రక్తం చిట్లుతుంది. రోజూ 40నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్లే ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చని ఆయన సూచించారు. హీమోఫిలియోతో బాధపడుతూ చదువులో అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులకు ఈ సందర్భంగా స్కాలర్‌షిప్‌లను అందజేశారు.

పదోన్నతులు కల్పించండి

సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్యకు పోలీసు అధికారుల సంఘం వినతి



సాక్షి, సిటీబ్యూరో: సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్‌తో పాటు వికారాబాద్ జిల్లాలో ఉన్న కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లగా పదోన్నతులు కల్పించాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యను రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు వై.గోపీరెడ్డి, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి, సభ్యుడు కృష్ణారెడ్డి కోరారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం సీపీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ సందీప్ శాండిల్య మాట్లాడుతూ సాధ్యమైనంత తొందరగా పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాచకొండ సీపీ మహేష్ భగవత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసుల కోసం మెగా హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తామని తెలిపారు.

షాపింగ్ మాల్‌పై నుంచి దూకి..

• యువకుడి ఆత్మహత్య

గచ్చిబౌలి: షాపింగ్ మాల్‌పై నుంచి దూకి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మురళి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కుత్బుల్లాపూర్ మండలం చింతల్‌కు చెందిన వరగంటి అరుణ్ కుమార్(29) బుధవారం సాయంత్రం గచ్చిబౌలి వంశీరాం బిల్డర్స్ భవనం పైకి ఎక్కాడు. పిట్టగోడపై నుంచి కిందకు దూకడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కేన్సర్‌పై నిరంతర అవగాహన

పంజగుట్ట: కేన్సర్ వ్యాధి మనిషి జీవితాన్ని నాశనం చేయడమే గాక, అతడి సంపదను కూడా హరించి వేస్తుందని స్వామి పరిపూర్ణానంద అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కేన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ‘స్వస్తవ కేన్సర్ కేర్ వెబ్‌సైట్’ను ఆయన బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..జబ్బు 50 శాతం ఉంటే భయంతో 100 శాతాని చేరుతుందని, ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించేందుకు స్వస్తవ కేన్సర్ కేర్ – ఆన్సర్ ఫర్ కేన్సర్‌సంస్థ పనిచేస్తున్నట్లు తెలిపారు. కేన్సర్‌కు కారకాలు, అపాయాలు, అది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వచ్చిన తర్వాత చికిత్సలపై గ్రామీణ, పట్టన, మారుమూల తాండాల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రత్యేకంగా వీడియో రూపొందించారన్నారు. కేవలం మత్తుపదార్థాలవల్లే కాకుండా ఆహారం ద్వారా కూడా కేన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. మనిషికి ఒత్తిడి లేకపోతే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతిరోజు 15 నిమిషాలు ప్రాణయామం చేస్తే డాక్టర్‌కు దూరంగా ఉండవచ్చునని తెలిపారు.తన వంట తానే వంట చేసుకుంటానని, ఇటీవల మట్టిపాత్రలో వంట చేసుకోవడం, మట్టిపాత్రలో మంచి నీరు తాగడంవల్ల గతంలోకన్నా ఎంతో సుఖంగా ఉంటుందన్నారు. ఇకపై తాను పాల్గొనే ప్రతి కార్యక్రమంలోనూ ఐదు నిమిషాలు కేన్సర్‌పై అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. స్వస్తవ కేన్సర్ కేర్, రోటరీ క్లబ్ ద్వారా ఇకపై నిరంతరాయంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ అధికారి, స్వస్తవ కేన్సర్ కేర్ అధ్యక్షులు ఆర్.పి.సింగ్, రోటరీ క్లబ్ ప్రతినిధులు టివిఆర్ మూర్తి, స్వస్తవ కేన్సర్ కేర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చతుర్వేది, బాలకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పరిపూర్ణానంద స్వామి

బెజవాడ ఘటనపై విచారణ జరిపించాలి

బెజవాడ కనకదుర్గ గుడిలో జరిగిన ఘటనపై ఎలాంటి విచారణలేకుండా ఆలయ ఈఓపై వేటువేయడం సరికాదని స్వామి పరిపూర్ణానంద అన్నారు. ఒక ఉద్యోగి పొరపాటు చేస్తే ఈవోపై వేటువేశారని, ఒక ఎమ్మెల్యే తప్పు చేస్తే ముఖ్యమంత్రిపై వేటువేస్తారా అని ప్రశ్నించారు. ఈఓ సూర్యకుమారి ఎంతో నిజాయితీగల అధికారిగా పేర్కొన్న ముఖ్యమంత్రి.. ఎలాంటి విచారణ జరపకుండా ఎలా చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కమిటీని వేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గిరి వనంలో సౌరోదయం

ఆదిలాబాద్‌లోని కుగ్రామాల్లో సౌరకాంతులు

నగర స్వచ్ఛంద సంస్థ స్ట్రీట్‌కాజ్‌లో భాగమైన హెచ్‌వైఏ కృషి

సొంత నిధులతోనే సేవా కార్యక్రమాలు

ఆ మూడు ఆదిలాబాద్‌లోని కుగ్రామాలు. వెలుగులకు దూరమైన చీకటి ప్రాంతాలు. స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లయినా విద్యుత్ సౌకర్యానికి నోచుకోని గూడెములు. సెల్‌ఫోన్ చార్జింగ్ చేసుకోవాలంటే 8కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన దుస్థితి. అలాంటి ఆదివాసీ జీవితాల్లో ఆనంద వెలుగులు నింపింది హైదరాబాద్ యూత్ అసెంబ్లీ (హెచ్‌వైఏ). సొంత నిధులతో సోలార్ దీపాలు అందజేసి సౌరకాంతులు విరజిమ్మింది.



గ్రామంలో హెచ్‌వైఏ ప్రతినిధులు


సోలార్ దీపం అందజేస్తున్న ప్రతినిధి

రాయదుర్గం : నగర కేంద్రంగా పనిచేస్తున్న స్ట్రీట్‌కాజ్ స్వచ్ఛంద సంస్థలో ఒక భాగం హైదరాబాద్ యూత్ అసెంబ్లీ(హెచ్‌వైఏ). ఇందులోని సభ్యులంతా సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తూ, సమాజంలో మార్పు తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఉన్నత లక్ష్యాలతో యువత ముందుకు సాగితే ఏదైనా సాధ్యమనే భావనున్న, వినూత్నంగా ఆలోచించే వారిని స్ట్రీట్‌కాజ్ సంస్థ ఏకం చేసి, 2011లో హెచ్‌వైఏకు శ్రీకారం చుట్టింది. ప్రతిఏటా అక్టోబర్‌లో హెచ్‌వైఏ సభ్యులు నూతన కమిటీని ఏర్పాటు చేసుకొని, మార్చి వరకు సామాజిక లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేస్తారు. డిగ్రీ, ఆపై చదువుతున్న వారు ఇందులో సభ్యులుగా ఉంటారు.



ఏడాదికో సీజన్..

హెచ్‌వైఏ ఏడాదికో సీజన్‌గా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు ఏడు సీజన్లు పూర్తి చేసుకుంది. ఎనిమిదో సీజన్‌కు సిద్ధమవుతోంది. ఆకలి లేని సమాజం, శుద్ధనీరు, పారిశుధ్యం, పేదరిక నిర్మూలన, లింగ సమానత్వం, నాణ్యమైన విద్య తదితర అంశాలపై దృష్టి సారిస్తోంది. మొత్తం సభ్యులు 8 బృందాలుగా విడిపోయి లక్ష్య సాధనకు ముందుకెళ్తారు. ఈ బృందాలు కుగ్రామాలను ఎంపిక చేసుకొని, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా సేవలందిస్తాయి. సొంత నిధులతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సభ్యులు తమ పాకెట్‌మనీ ఇందుకు వినియోగిస్తున్నారు. ఈ ఏడాదిలో 50కి పైగా చేపట్టిన కార్యక్రమాలకు అవసరమైన రూ.9లక్షలను సభ్యులే వెచ్చించారు.

చీకటిని తరిమేసి.. వెలుగులు పంచేసి

ఆదిలాబాద్ జిల్లాలోని కుగ్రామాలు సోనేరావు గూడెం, మార్కగూడ, ఎర్రగుట్టలకు ఇప్పటి వరకు విద్యుత్ సౌకర్యం లేదు. ఉట్నూర్ పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామాల్లో ఆదివాసీ, గోండులు జీవనం సాగిస్తున్నారు. ఇక్కడి గోండుల నాయకుడు భీమ్‌రావ్ చొరవతో హెచ్‌వైఏ ప్రతినిధులు అభిలాష్, మానసల ఆధ్వర్యంలోని 11 మంది బృందం... మూడు గ్రామాల్లోని 70 కుటుంబాలను ఎంపిక చేసుకొని సోలార్ దీపాలు అందజేసింది. వీటిని 3–4 గంటలు ఎండలో ఉంచి చార్జింగ్ చేస్తే 5–6 గంటలు వెలుగునిస్తాయి. అంతేకాకుండా వీటితో సెల్ ఫోన్ చార్జింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. ఇంతకుముందు వరకు సెల్‌ఫోన్ చార్జింగ్ కోసం 8కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వచ్చేదట.

లక్ష్యం.. సోలార్ పంప్స్



మారుమూల గ్రామాల ప్రజలకు చేయూతనివ్వాలన్నదే మా తపన. ఇప్పుడు సోలార్ దీపాలు అందజేశాం. భవిష్యత్తులో రైతులకు సోలార్ పంపులు అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ఇందుకు రూ.2లక్షలు అవసరం. నిధులు సమకూరగానే పేద రైతులకు సోలార్ పంపులు అందిస్తాం. చేవెళ్లలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి సోలార్ విద్యుత్ సెట్ అందించేందుకు నిర్ణయించాం.

– బూరాడ అభిలాష్, డాక్టర్ వైఎస్సార్ నిథమ్ విద్యార్థి, హెచ్‌వైఏ ప్రతినిధి

ఆ ఆనందమే సంతృప్తి..



పేదల కళ్లలో ఆనందం చూస్తుంటే మాకెంతో సంతృప్తిగా అనిపిస్తోంది. అందుకే మారుమూల గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఖమ్మం జిల్లా సుగ్లేడ్ గ్రామంలో 17 వీధి దీపాలు అమర్చాం. ఆదిలాబాద్ జిల్లాలోని మూడు గ్రామాల్లో 70 కుటుంబాలకు సోలార్ దీపాలు అందజేశాం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తాం.

– మానస, బీటెక్ సెకండ్ ఇయర్, హెచ్‌వైఏ ప్రతినిధి


చీకటి ఇంట్లో వెలుగు జిలుగులు

రోబో బాస్ వస్తుందోచ్.!

- ఈనెల 6 లేదా 7న ప్రయోగాత్మక పరీక్ష
- రద్దీ కారణంతో 31న జరగాల్సిన టెస్ట్ వాయిదా

సాక్షి, సిటీబ్యూరో: పోలీస్ రోబో త్వరలోనే గ్రేటర్ చౌరస్తాలోకి రానుంది. హెచ్ బోట్స్ సంస్థ సిద్ధం చేసిన స్మార్ట్ పోలీసింగ్ రోబో ఈనెల 6 లేదా 7న జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్‌లో ప్రయోగాత్మకంగా గంటసేపు విధులు నిర్వహించనుంది. ఈ మేరకు తయారీ సంస్థ ప్రతినిధి కిషన్ బుధవారం 'సాక్షి'కి తెలిపారు. ప్రధానంగా ప్రజలతో ఈ రోబో ఎలా మెలుగుతుంది.? వినియోగదారుల నుంచి ఫిర్యాదులు ఎలా స్వీకరిస్తుంది.? ఫీడ్‌బ్యాక్ ఎలా ఇస్తుంది? తదితర అంశాలపై దీనిని పరీక్షించనున్నారు. తొలుత డిసెంబర్ 31న దీనిని ప్రయోగాత్మకంగా పరీక్షించాలని నిర్ణయించినప్పటికీ అధిక రద్దీ ఉంటుందన్న కారణంగా టెస్ట్ వాయిదా వేశామని కిషన్ చెప్పారు. ఈ ప్రయోగ పరీక్ష అనంతరం మాల్స్, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయం, ఇతర బహిరంగ ప్రదేశాల్లో దీని పనితీరు ఎలా ఉంటుందనే దానిపై మరో 6నెలలు విస్తృతంగా పరీక్షించిన తర్వాతే రోబోను పోలీస్ విధులకు అప్పగిస్తామని స్పష్టం చేశారు.

ప్రత్యేకతలు..

- ఎత్తు 5.2 అడుగులు, బరువు 43 కిలోలు.
- ధర రూ.5–6 లక్షలు.
- ఇంటర్నెట్ కనెక్షన్ తప్పనిసరిగా ఉంటుంది.
- లోపల బ్యాటరీ, ఉదర భాగంలో స్క్రీన్ ఉంటుంది.
- ఇండోర్‌లో ఆటోమెటిక్‌గా రీచార్జ్ చేసుకుంటుంది. అవుట్‌డోర్‌లో అయితే సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి.
- ముందు, వెనక భాగంలో 180 డిగ్రీల వ్యాసార్థంలో(మొత్తం 360 డిగ్రీల వ్యాసార్థం) ఫొటోలు, వీడియో తీసే సీసీ కెమెరాలు ఉంటాయి. అంతేకాకుండా రెండు కళ్లలోనూ కెమెరాలుంటాయి.
- కోడ్‌తో పని లేకుండా వాయిస్ రికగ్నిషన్‌తో పని చేస్తుంది.



పనితీరు..

- హాయ్ చెబుతుంది. షేక్‌హ్యాండ్ ఇస్తుంది. తల అటుఇటు కదిలిస్తుంది. ఎవరైనా ఇంగ్లిష్‌లో మాట్లాడితే ప్రతిగా సమాధానాలు, సలహాలు ఇస్తుంది.
- ఫిర్యాదు చేస్తే టోకెన్ నెంబర్ ఇస్తుంది. ఫిర్యాదు స్టేటస్‌ను తెలియజేస్తుంది.
- ఉదర భాగంలో టచ్ స్క్రీన్ ఉంటుంది. కంప్లెయింట్ ఆప్షన్‌పై నొక్కితే ఇమేజ్, వీడియో, ఆడియో, క్యాప్చర్ తదితర రూపంలో ఫిర్యాదు చేయొచ్చు.
- ఎమర్జెన్సీ బటన్‌పై నొక్కితే అంబులెన్స్, ఫైర్, పోలీసులకు కాల్స్ మాట్లాడొచ్చు.
- షీ టీమ్ కంప్లెయింట్‌పై నొక్కి మహిళలు ఈవ్‌టీజింగ్స్‌పై షీ టీమ్స్‌తో మాట్లాడొచ్చు. అత్యవసర సమయాల్లో ఈ బటన్ నొక్కి ఇట్టే వెళ్లిపోయినప్పటికీ, సమీప ప్రాంతాల్లోని షీటీమ్స్‌కు వీడియో, ఆడియో పంపిస్తుంది. అప్రమత్తం చేస్తుంది.
- మారణాయుధాలతో తిరిగే వారిపై పోలీసులకు సమాచారం అందిస్తుంది.
- రోడ్డు ప్రమాదం జరిగినా, దుండగులు స్నాచింగ్‌లకు పాల్పడినా, కిడ్నాప్‌లు చోటు చేసుకున్నా, పెద్ద గొడవ జరిగినా, జనం గుమిగూడినా వీడియో, ఆడియోలు పోలీసులకు చేరవేస్తుంది.
- ప్రమాదాల దృశ్యాలను పంపించి, అంబులెన్స్‌ను అప్రమత్తం చేస్తుంది.



సెట్ & ఫిట్

నూతనంగా నిర్ణయిద్దాం.. నిరంతరం కొనసాగిద్దాం..



న్యూఇయర్ సందర్భంగా తీసుకునే రిజల్యూషన్స్‌లో అత్యధికంగా ఆరోగ్యానికి సంబంధించినవే ఉంటాయని వివిధ సర్వేల్లో వెల్లడైంది. వీటిలో మరింత ప్రధానమైంది 'ఈ ఏడాది వ్యాయామం ప్రారంభిద్దాం'. అయితే ఈ తీర్మానం తీసుకుంటున్న వారిలో అత్యధిక శాతం మంది అమలులో విఫలమవుతున్నారట. దీనికి కారణాలేమిటి? అలా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలి?

– సాక్షి, సిటీబ్యూరో

రైట్ వర్కవుట్

కఠినమైనది కాకుండా, వాస్తవంగా మనసుకు ఆనందం కలిగించే వ్యాయామం ఏదనేది గుర్తించాలి. ఆనందం కలిగించని ఏ పనైనా ఎక్కువ కాలం కొనసాగించలేం. అదే సమయంలో సీజన్‌నూ దృష్టిలో పెట్టుకోవాలి. ఈ సీజన్‌లో పరుగు ఎంచుకుంటే చలిలో దానిని కొనసాగించడం చాలా కష్టమవుతుంది. ఆదిలోనే హంసపాదు ఎదురవుతుంది.

లక్ష్యం

ఆరోగ్యమే అంతిమ లక్ష్యం అయినప్పటికీ, కొన్ని స్వల్పకాలిక లక్ష్యాలు నిర్ణయించుకోవాలి. తొలుత వెయిట్‌లాస్, తర్వాత ఫిట్‌నెస్.. ఇలా ఒక్కో దశలో ఒక్కోటి మార్చుకుంటూ వెళ్లాలి. అంతేకానీ ఒకేసారి అన్ని రకాల ఫలితాలు ఆశిస్తే, పెద్ద పెద్ద లక్ష్యాలు పెట్టుకుంటే త్వరగా నిరుత్సాహపడే అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఒకే నెలలో బరువు తగ్గాలనే లక్ష్యం కంటే, ఒక నెలలో 3–4 కిలోలు తగ్గితే చాలనే లక్ష్యం పెట్టుకోవడం అర్థవంతంగా ఉంటుంది.

సాకులొద్దు

ఈ రోజు మనం ఎందుకు వ్యాయామం చేయలేదనే దానికి సాకులు వెతుక్కోవడంలోనే వెనకడుగు మొదలవుతుంది. మరీ చల్లగా ఉందనో, వేడిగా ఉందనో, వర్షం పడుతుందనో, సమయం సరిపోవడం లేదనో... ఇవన్నీ అసలు కారణాలే కాదని, సాకులు మాత్రమేనని గుర్తించాలి. ఈ విషయంలో మీకు మీరే చాలెంజ్ చేసుకోండి. మీ శరీరానికి వెకేషన్ లేదని గుర్తించండి. సీజన్ ఏదైనా, పరిస్థితులు ఎలా ఉన్నా వ్యాయామం నిత్యావసరం.

కంపెనీ

సన్నిహిత వ్యక్తిని మంచి కంపెనీగా ఎంచుకోండి. అది మీ ఫ్రెండ్ కావొచ్చు, జీవిత భాగస్వామి అయినా సరే. మరొకరితో కలిసి వెళ్తున్నప్పుడు బాధ్యత పెరిగి మిమ్మల్ని మరింత ప్రోత్సహిస్తుంది. ఇద్దరికి నచ్చిన వ్యాయామశైలిని కలిసి ఎంజాయ్ చేయడం స్ఫూర్తిని రగిలిస్తుంది. వ్యక్తిగతంగా ఎవరూ దొరక్కపోతే, ఆన్‌లైన్ పార్టనర్‌ని కూడా ట్రై చేయొచ్చు.



హోమ్‌వర్క్

ఎక్సర్‌సైజ్ కోసం జిమ్‌కి, మరెక్కడికైన వెళ్లినా ఇంట్లో కూడా వ్యాయామానికి అనుగుణమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవాలి. చిన్ని చిన్న పరికరాలు ఇంట్లో ఏర్పాటు చేసుకుంటే, అవుట్‌డోర్‌కి వెళ్లలేనప్పుడు చేసుకోవచ్చు. ఇందుకు ఆన్‌లైన్‌లోనూ టిప్స్ లభిస్తున్నాయి. ఏరోబిక్స్ లాంటి వ్యాయామాలైతే పూర్తిగా యూట్యూబ్ వీడియోల ఆధారంగా కూడా చేయొచ్చు.

వెరైటీ



తొలి దశలో నచ్చినది మాత్రమే చేసినా, వీలున్నంత వరకు వైవిధ్యభరిత వ్యాయామాలు ఎంచుకుంటూ కొనసాగాలి. ఇది మీలో మరింత ఆసక్తిని పెంచుతుంది. అది జిమ్‌లో వర్కవుట్ కావచ్చు.. డ్యాన్స్ క్లాస్ కావచ్చు.. యోగా, తాయ్‌చీ ఇలా ఏదైనా సరే. ఆటలు కూడా మంచి వ్యాయామమే.

సానుకూల దృక్పథం

వ్యాయామంతో కేవలం శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా, వృత్తి, వ్యాపార వ్యవహారాల్లోనూ ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయి. వాటిని నిశితంగా గమనిస్తే అంతకముందున్న దానికంటే మనం సాధిస్తోందేమిటో అవగతమవుతుంది.

వార్మప్ ఫస్ట్

ఏ శారీరక శ్రమకైనా ముందస్తుగా శరీరాన్ని సిద్ధం చేయకపోతే అది వ్యతిరేకంగా స్పందిస్తుంది. ఫలితంగా వ్యాయామంపై విముఖత కలిగేలా చేస్తుంది. ప్రతి వర్కవుట్‌కి ముందు కనీసం 10 నిమిషాలు వార్మప్ చేయాలి. ఈ చలికాలంలో ఇది మరింత తప్పనిసరి. వ్యాయామం చేసే సమయంలో, మరెప్పుడైనా దాని తాలూకు ఫలితాలు ఇబ్బందికరంగా అనిపిస్తే వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.

– నరేందర్, ఫిట్‌నెస్ ట్రైనర్

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

నో ట్రాఫికర్!

సిటీలో ట్రాఫిక్ కమాండ్ సెంటర్ సేవలు ప్రారంభం

సాక్షి, సిటీబ్యూరో: బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ కమాండ్ సెంటర్‌ను (టీసీసీ) రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. దీంతో పాటు ఫేషియల్ రికగ్నైజేషన్, వీడియో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ యూనిట్‌లతో కూడిన టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్‌ను ఆయన ఆవిష్కరించారు. టీసీసీ ఏర్పాటుతో ట్రాఫిక్ ఇబ్బందులపై నిఘా పెరగటంతో పాటు ఉల్లంఘనలకూ సాంకేతికంగా చెక్ చెప్పడానికి ఆస్కారం ఏర్పడనుంది.

ట్రాఫిక్ జామ్స్ తక్షణం గుర్తింపు...

సిటీలోని ప్రధాన రహదారుల్లో ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయితే... ఆ మార్గంలో వెనుక వచ్చే వాహనాలు సైతం ఆగిపోవాల్సిందే. టీసీసీతో ఈ సమస్యకు పరిష్కారం దొరకనుంది. నగరంలోని వివిధ జంక్షన్లలో ఉన్న 350 ట్రాఫిక్ వింగ్ సీసీ కెమెరాలతో పాటు కీలక మార్గాల్లో ఉన్న మరో 1500 సీసీ కెమెరాలను ఈ సెంటర్‌లో అనుసంధానించారు. ఇక్కడి సిబ్బంది అవసరాలకు తగ్గట్టు, ఎంపిక చేసుకున్న మార్గాలపై వీటి ద్వారా నిత్యం కన్నేసి ఉంచుతారు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ ఏర్పడితే తక్షణం ఆ విషయాన్ని గుర్తించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తారు. అవసరమైతే అదనపు సిబ్బందిని మోహరించాల్సిన ఆవశ్యకతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతారు.

ప్రత్యామ్నాయ మార్గాల సూచన...

- ప్రధాన రహదారులతో పాటు గల్లీల పైనా కెమెరా కన్ను
- ట్రాఫిక్ ఇబ్బందుల గుర్తింపునకు తొలి ప్రాధాన్యం
- ఇకపై రోజుకు 5 వేల ఈ–చలాన్ల జారీకి అవకాశం

ప్రస్తుతం నగర వ్యాప్తంగా 13 ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వేరియబుల్ సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఇవన్నీ టీసీసీతో అనుసంధానించి ఉంటాయి. ఓ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడిన విషయాన్ని వీటి ద్వారా అదే మార్గంలోకి రావడానికి ముందే ఆ వైపుగా వస్తున్న వాహనచోదకులకు ఈ బోర్డుల ద్వారా సమాచారం ఇస్తారు. ట్రాఫిక్ జామ్‌ను తప్పించుకుని వెళ్లడానికి అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ మార్గాలనూ సూచిస్తారు. టీసీసీలోని సిబ్బంది సైనేజ్ బోర్డులతో పాటు ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లోనూ ఈ విషయాలను పొందుపరుస్తూ ఉంటారు.

రోజుకు 5 వేల ఈ–చలాన్లు...

ప్రస్తుతం ట్రాఫిక్ ఉల్లంఘనులకు రోజుకు గరిష్టంగా 2 వేల ఈ చలాన్లు జారీ చేస్తున్నారు. ఇకపై టీసీసీలో అధికారులూ తమ దృష్టికి వచ్చిన ఉల్లంఘనల్ని గుర్తించి, నేరుగా ఈ–చలాన్లు జారీ చేసే ఆస్కారం ఏర్పడింది. దీంతో ప్రతి రోజూ గరిష్టంగా 5 వేల చలాన్లు జారీ చేయవచ్చు.

ప్రమాదకర ఉల్లంఘనలే...


ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్

టీసీసీలో విధులు నిర్వర్తించే సిబ్బంది తాము కోరుకున్న జంక్షన్, రహదారిని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించవచ్చు. ఇలా చేస్తున్న సందర్భంలో ఏదైనా ఉల్లంఘన వారి దృష్టికి వస్తే.. అక్కడ నుంచే వాహనం నెంబర్ క్యాప్చర్ చేసి ఈ–చలాన్ పంపి చేస్తారు. అయితే టీసీసీని ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణకే వినియోగించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. దీంతో కేవలం ప్రమాదకరంగా పరిగణించే ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, రాంగ్ పార్కింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, సీటు బెల్ట్ లేకుండా కారు నడపటం వంటి వాటికే టీసీసీ నుంచి గుర్తించి, ఈ–చలాన్లు జారీ చేయించాలని నిర్ణయించారు.

అత్యవసర స్పందన కోసం...

అత్యవసర సమయాల్లో స్పందించడానికి ఎమర్జెన్సీ రెస్పాన్స్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు.



ట్రాఫిక్ కమాండ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

డయల్ 100, 112లకు వచ్చే కాల్స్ ఇక్కడి సిబ్బందికి చేరతాయి. ఈ యూనిట్‌లో ఉండే వీడియో వాల్‌పై సిటీలోని గస్తీ వాహనాలు ఎక్కడ ఉన్నాయనేది జీపీఎస్ పరిజ్ఞానం ఆధారంగా కనిపిస్తూ ఉంటుంది. దీంతో కాల్ చేసిన వ్యక్తికి సమీపంలో ఉన్న గస్తీ వాహనాలను గుర్తించే సిబ్బంది కాల్‌ను వారికే డైవర్ట్ చేస్తారు.

నేరాల నిరోధం, కేసుల్ని కొలిక్కితేవడం...

నగరంలో నేరాల నిరోధానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సిటీ పోలీసులు ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టంను ఏర్పాటు చేశారు. ఈ సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానించి ప్రస్తుతం సిటీ వ్యాప్తంగా 9 సీసీ కెమెరాలు పని చేస్తున్నాయి. పాత నేరగాళ్లకు సంబంధించిన 65 వేల మంది ఫొటోలు, డేటాలను సర్వర్‌లో నిక్షిప్తం చేశారు. సాఫ్ట్‌వేర్ ఆధారంగా పని చేసే సీసీ కెమెరాలు వారిలో ఎవరైనా తమ పరిధిలోకి వస్తే తక్షణం గుర్తించి, కంట్రోల్ రూమ్‌లోని సిబ్బందిని అప్రమత్తం చేస్తాయి. ఈ తరహా కెమెరాలను ప్రయోగాత్మకంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో పాటు ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్‌ల్లోని తొమ్మిది పోట్ల ఏర్పాటు చేశారు.

వీడియో ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్...

నేరాలకు సంబంధించి కొన్ని సందర్భాల్లో సీసీ కెమెరాల్లో స్పష్టమైన ఫీడ్ రికార్డు కాదు. అలాంటప్పుడు అస్పష్టంగా ఉన్న ఫీడ్‌ను అభివృద్ధి చేయడంతో పాటు అనుమానితులు, అనుమానిత వాహనాల నెంబర్లు స్పష్టంగా కనిపించేలా చేయడానికి వీడియో ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్ ఏర్పాటు చేశారు. అత్యాధునిక సాఫ్ట్‌వేర్స్ సాయంతో ఈ యూనిట్ పని చేస్తుంది.

సిటీలో పైలెట్ ప్రాజెక్ట్

రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, కమిషనరేట్లలో ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురానున్నాం. దాని కోసం సిటీని ఓ పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నాం. ఇక్కడ వినియోగంలో గుర్తించిన ఇబ్బందులు, లోపాలను అధిగమించి బంజారాహిల్స్‌లో నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో పూర్తి స్థాయిలో అమలు చేస్తాం.

– ఎం.మహేందర్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీ

మెరుగైన సేవల కోసమే...

డీజీపీ ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు నేరాల నిరోధం, కేసుల్ని కొలిక్కి తీసుకురావడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. ఈ టెక్నాలజీ క్షేత్రస్థాయిలో పోలీసులకు తేలిగ్గా చేరడానికి, సనాయాసంగా వినియోగించడానికి అవసరమైన అన్ని రకాలైన చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగానే టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్ ఏర్పాటు చేశాం.

– వీవీ శ్రీనివాసరావు, సిటీ సీపీ

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గవర్నర్ నరసింహన్

శ్రీనగర్‌కాలనీ: తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం హైదరాబాద్ శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం గవర్నర్ నరసింహన్ ఆవిష్కరించారు. ఉద్యోగుల సంఘం హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు పెగడరాజు గవర్నర్ నరసింహన్‌కు క్యాలెండర్‌ను అందించి ఉద్యోగుల అభ్యున్నతికి సంఘం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో హైదరాబాద్ శాఖ సంఘం ప్రతినిధులు గంగాధర్, యాదయ్య, సతీమ్మ, దుర్గాప్రసాద్, సాయికిరణ్, నర్సింగ్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

'బెస్టాఫ్ త్రీ'లో పంజగుట్ట!

జాతీయ స్థాయిలో ఎంపికైన సిటీ ఠాణా

సాక్షి, హైదరాబాద్: లైంగిక ఆరోపణ కేసులో ప్రముఖ గజల్ గాయకుడు కేసిరాజు శ్రీనివాస్‌ను అరెస్టు చేయడంతో తెలుగు రాష్ట్రాల్లో పంజగుట్ట ఠాణా పేరు మారుమోగింది. ఈ మోడల్ పోలీసుస్టేషన్ పేరు మరో మూడు రోజుల్లో దేశవ్యాప్తంగానూ వినిపించనుంది. కేంద్రం ఆధీనంలోని హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఏ) ఈ పోలీసుస్టేషన్‌ను దేశంలోనే 'బెస్టాఫ్ త్రీ'ల్లో ఒకటిగా ఎంపిక చేయడమే దీనికి కారణం. శనివారం నుంచి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ప్రారంభంకానున్న 52వ వార్షిక డీజీపీలు, ఐజీపీల సదస్సులో కేంద్రం పంజగుట్ట పోలీసులకు అవార్డు అందించనుంది. 51వ డీజీపీల సదస్సు 2016లో హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీసు అకాడమీలో జరిగింది. అప్పుడు 'ఉత్తమ పోలీసుస్టేషన్ల' గుర్తింపును తీర్మానంగా చేశారు. మౌళిక వసతులు, పనితీరు, ప్రజల మన్నన తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ దేశంలోనే ఉత్తమంగా నిలిచే పది ఠాణాలను గుర్తించాలని, వాటిలో మూడింటిని బెస్టాఫ్ త్రీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వాలని ఆ సదస్సులో నిర్ణయించారు. 2017 డిసెంబర్‌లో జరగాల్సిన 52వ వార్షిక సదస్సు ఈ నెలకు వాయిదా పడింది. మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లోని టెక్నాపూర్‌లో ఉన్న బీఎస్‌ఎఫ్ అకాడమీలో శనివారం నుంచి మూడు రోజుల పాటు ఈ సదస్సు జరుగనుంది.

నెలన్నర అధ్యయనం తర్వాత ఎంపిక...

దేశ వ్యాప్తంగా పది ఉత్తమ పోలీసుస్టేషన్లను ఎంపిక చేయాల్సిన బాధ్యతల్ని ఎంహెచ్‌ఏ క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియాకు అప్పగించింది.

కేంద్రం ఆధీనంలోని ఈ విభాగం 2017లో దేశంలోన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎంట్రీలను ఆహ్వానించింది. మొత్తమ్మీద 140 పోలీసుస్టేషన్లు పోటీపడగా... అత్యధికంగా మహారాష్ట్రలోని పుణే కమిషనరేట్ నుంచి 16 ఎంట్రీలు వచ్చాయి. ఏపీ నుంచి రెండు పోలీసుస్టేషన్లు, తెలంగాణ నుంచి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, పంజగుట్ట ఠాణాలకు సంబంధించిన ఎంట్రీలు వెళ్లాయి. 140 ఎంట్రీలను పరిగణలోకి తీసుకున్న ఈ విభాగం కొన్నింటిని షార్ట్ లిస్ట్ చేసింది. వాటిలో జూబ్లీహిల్స్, పంజగుట్ట కూడా ఉన్నాయి. క్వాలిటీ కంట్రోల్‌కు చెందిన ఓ ప్రత్యేక బృందం గతేడాది హైదరాబాద్ చేరుకుని దాదాపు నెలన్నర పాటు రహస్యంగా ఈ రెండు ఠాణాల పనితీరు, వాటిలోని మౌలిక సదుపాయాలు తదితర అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసింది. ఒక్కో పోలీసుస్టేషన్ పరిధి నుంచి 100 మందిని ఎంపిక చేసుకుని వారి అభిప్రాయాలు తీసుకుంది. వీరిలో ఠాణాకు వచ్చిన బాధితులు, దాని చుట్టుపక్కల నివసించే వారు, పోలీసుస్టేషన్ పరిధిలోని విద్య, వ్యాపార సంస్థలతో పాటు స్వచ్ఛంద సంస్థల నుంచి వివరాలు సేకరించింది.

అత్యంత క్లిష్టమైన ఎంపిక విధానం...

క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా ఎంపిక విధానం అత్యంత క్లిష్టంగా ఉంటుంది. తొలుత అభిప్రాయాలు సేకరించినప్పుడు కనీసం 80 శాతం మంది పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేయాల్సి ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత క్వాలిటీ కంట్రోల్ విభాగానికి చెందిన బృందం ఆ ఠాణాకు సంబంధించి ఇతర అంశాలను పరిశీలిస్తుంది. ఆకస్మికంగా ఆ పోలీసుస్టేషన్‌ను సందర్శించే బృంద సభ్యులు మౌలిక వసతులు, వాటి నాణ్యతా ప్రమాణాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, నేరగాళ్లకు శిక్షలు పడుతున్న శాతం, రికవరీలతో పాటు ఠాణా పరిశుభ్రత, పచ్చదనంతో అక్కడి పోలీసుల ప్రవర్తన, విధి నిర్వహణ తీరు, ఫైళ్ల నిర్వహణలను పరిగణనలోకి తీసుకుంటారు.

'టాప్ 1' తెలిసేది ఆ రోజే...

ప్రత్యేక ప్రామాణికాల ఆధారంగా పదింటి నుంచి తొలుత 'బెస్టాఫ్ త్రీ'గా దేశంలోనే ఉత్తమమైన మూడు పోలీసుస్టేషన్లను ఎంపిక చేస్తారు. ఈ జాబితాను ఓ నిపుణుల కమిటీకి హెచ్‌ఎంఏ అందిస్తుంది. వీరు చేసే మదింపు తర్వాత ఉత్తమ పోలీసుస్టేషన్‌ను ఎంపిక చేసి, దేశంలోని ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు దాన్ని రోల్‌మోడల్‌గా ప్రకటిస్తారు. 2017కు సంబంధించి పంజగుట్ట పోలీసుస్టేషన్ 'బెస్టాఫ్ త్రీ'లో స్థానం సంపాదించింది. ఈ మేరకు ఎంహెచ్‌ఏ నుంచి రాష్ట్ర పోలీసు విభాగానికి వర్తమానం అందింది. గ్వాలియర్‌లో జరిగే సదస్సు నేపథ్యంలో శనివారమే మిగిలిన రెండు ఠాణాలు ఏంటి? ఈ మూడింటిలో మొదటి స్థానంలో నిలిచింది ఏది? అనే అంశాలు వెల్లడికానున్నాయి.

'మందకృష్ణను బేషరతుగా విడుదల చేయాలి'

కవాడిగూడ: ఎస్సీ వర్గీకరణ సాధనకు 48 గంటల దీక్ష చేపట్టిన ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని సీపీఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నేతలు అన్నారు. మందకృష్ణను భేషరతుగా విడుదల చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎంఆర్‌పీఎస్ 24 ఏళ్లుగా పోరాడుతుందన్నారు. ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళతామని అసెంబ్లీ సాక్షిగా తీర్మాణం చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తు,సేవల పన్ను(జీఎస్‌టీ),ట్రిపుల్ తలాఖ్ బిల్లులను ఆమెదింపజేసుకున్న ప్రభుత్వం ఎలాంటి ఆవరోధాలు లేని బిల్లును ఆమెదింపజేయకుండా తాత్సారం చేస్తుందన్నారు. ఎంఆర్‌పీఎస్ కార్యాలయంపై దాడిచేసి మందకృష్ణ పాటు 50 మంది కార్యకర్తలను అరెస్టు చేయడం దారుణమని, వారిని వెంటనే విడుదల చేయాలని కోరారు

ప్రొ.సుజాతపై దాడులను ఖండించాలి



మాట్లాడుతున్న కాకి మాధవరావు

పంజగుట్ట: శాతవాహనా యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై అప్రజాస్వామిక శక్తులు సోషల్ మీడియాలో చేస్తున్న దాడులను ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని మాజీ ఐఏఎస్ అధికారి కాకి మాధవరావు అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆఫీసర్స్ ఫోరం, దళిత స్త్రీ శక్తి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .. సుజాత కొన్నేళ్లుగా దళిత సమస్యలపై పోరాడుతుందని, ఆమెను అడ్డుకునేందుకే ఈ చర్యలకు పాల్పడుతున్నారన్నారు. మనుధర్మశాస్త్రం, భారతమాత చిత్రపటం తగలబెట్టడంతో ఆమెకు సంబంధం లేదన్నారు. ఆఫీసర్స్ ఫోరం ప్రతినిధి డాక్టర్ సిద్దోజిరావు, దళిత్ స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ మాట్లాడుతూ .. మను సంస్కృతిని విడనాడాలని గత నెల 25న శాతవాహన యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాదులు మనుశాస్త్రాన్ని తగలబెట్టారని, ఇందుకు ఆమెను బాధ్యురాలిని చేస్తూ సోషల్‌మీడియాలో చంపేస్తామని బెదిరించడం సరికాదన్నారు. దీనిపై పోలీసులు, ప్రభుత్వం, యూనివర్సిటీ యాజమాన్యం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా బెదిరింపులకు దిగుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



సీనియర్ డబుల్స్ విజేత బేగంపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు



జూనియర్ బాలురు సింగిల్స్ విజేత భవధీర్, శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాల

హోరాహోరీగా బ్యాడ్మింటన్ పోటీలు

ఘట్‌కేసర్: 'సాక్షిఎరీనా యూత్‌ఫెస్ట్' క్రీడాపోటీలకు విశేష స్పందన లభిస్తోంది. వివిధ జిల్లాలకు చెందిన కళాశాలలు, యూనివర్సిటీ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా, ఘట్‌కేసర్ మండలం, వెంకటాపూర్ లోని సీవీఎస్ఆర్ విద్యాసంస్థల్లో మంగళవారం బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. బాలురు, బాలికలకు సీనియర్ డబుల్, సీనియర్ సింగ ల్, జూనియర్ డబుల్, జూనియ ర్ సింగల్ పోటీలను నిర్వహించారు. దాదా పు 150 జట్లు పోటీల్లో పాల్గొన్నారు. బాలికల డబుల్ జూనియర్ బాడ్మింటన్ పోటీల్లో ఎల్‌బీనగర్‌లోని త్రివేణి జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది. డబుల్ సీనియర్ పోటీల్లో బేగంపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వీ.లక్ష్మీ, టీ.స్వప్న గెలుపొందారు. బాలికల సింగల్ జూనియర్ బాడ్మింటన్ పోటీల్లో నిజమాబాద్ జిల్లా కాకతీయ కళాశాలకు చెంది న విద్యార్థిని అతిథి అక్బరీ విజయం సాధించింది. సీనియర్ సింగల్స్ పోటీల్లో గీతం యూనివర్సిటీకి చెందిన అలేఖ్య, బేగంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన లక్ష్మీపై విజయం సాధించారు. బాలుర జూనియర్ డబుల్ బాడ్మింటన్ పోటీల్లో సంస్కృతి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు గెలుపొందారు. జూనియర్ సింగల్‌లో శ్రీగాయత్రీ జూనియర్ కళాశాలకు చెందిన భవదీర్ గెలుపొందాడు.



జూనియర్ బాలుర డబుల్స్‌లో విజయం సాధించిన సంస్కృతి కళాశాల జట్టు

స్నేహ భావం పెంపొందుతుంది



ఇలాంటి పోటీల వల్ల విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు పెరుగుతాయి. మాలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. క్రీడాకారుల మధ్య పరస్పర అవగాహన కలుగుతుంది. సాక్షి ఏరీనా యూత్ ఫెస్ట్ క్రీడా పోటీలతో పలు రంగాలకు చెందిన క్రీడాకారులకు మంచి వేదికను ఏర్పాటు చేశారు

– నవీన్, సీవీఎస్ఆర్ కళాశాల బాడ్మింటన్, క్రీడాకారుడు

ప్రతిభ వెలుగులోకి వస్తుంది



ఇలాంటి క్రీడా పోటీల ద్వారా మాలో ఉన్న ప్రతిభ వెలుగులోనికి వస్తుంది. అనేక మంది ఆడుతున్న తీరు, వారిలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రత్యక్షంగా చూడడానికి అవకాశం కలుగుతుంది.మాలోని నైపుణ్యంపై అవగాహన వస్తుంది.

– అలేఖ్య, గీతం యూనివర్సిటీ

అభినందనీయం



క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషకరం.అనేక కళాశాలలు, యూనివర్సిటీలు, పలు జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల ద్వారా మాలో ఉన్న లోపాలు తెలుస్తాయి.వాటిని సరిదిద్దుకుందుకు అవకాశం ఏర్పడింది.

– రాజేష్, బాడ్మింటన్ క్రీడాకారుడు

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న గుండు సుధారాణి, చిత్రంలో రాములు తదితరులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: మహిళల హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలని మహిళా కార్పొరేషన్ చైర్మన్ గుండు సుధారాణి అన్నారు. సావిత్రిబాయి పూలే ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యను అందించాలనే సంకల్పంతో సమాజానికి సేవ చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ రాములు మాట్లాడుతూ మహిళలకు 50శాతం, బీసీలకు 50శాతం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించినప్పుడే వారికి మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, బీసీ కమిషన్ సభ్యులు వకులాభరణం కృష్ణమోహన్, బెల్లం మాధవి తదితరులు పాల్గొన్నారు.

టీ–మాస్ ఫోరం ఆధ్వర్యంలో..

నేటి యువత సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాల ని టిమాస్ ఫోరం నాయకులు, ప్రొఫెసర్ కంచ ఐలయ్య అన్నా రు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చదువుకుని చదువు చెప్పే స్థాయికి ఎదిగిందని అన్నారు. బ్రాహ్మణ సమాజం ఎంత ఇబ్బంది పెట్టినా తన లక్ష్య సాధన కోసం పోరాడిందన్నారు. రాములు, నల్ల సూర్యప్రకాశ్, జాన్‌వెస్లీ, మల్లు లక్ష్మీ, రేఖ, డిజి నర్సింగరావు, అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ నియామకంపై హర్షం



మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

ముషీరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్, సభ్యులను నియమించడంపై టీఎంఆర్‌పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విద్యానగర్‌లోని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. కమిషన్‌కు చైర్మన్‌ను నియమించడంతో దళిత, గిరిజనుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని, కమిషన్ చైర్మన్‌గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్ మాదిగను నియమించడం ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిగలపై సానుకూలంగా ఉన్నారనడానికి నిదర్శనమన్నారు. కమిషన్ సభ్యులుగా టీఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకుడు సుంకపాక దేవయ్య మాదిగను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మలివిడత పోరాటం ఉమ్మడి నాయకత్వంలో విద్య, ఓటు చైతన్యం, హక్కులు, అభివృద్ధి దిశగా సాగుతుందనడానికి ఇదే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సునీల్ మాదిగ, పి. రమేష్, శ్యాంరావు, కొంగరి శంకర్, ఎన్ రమేష్, చందు, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయించండి



నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంపీ మల్లారెడ్డి

కంటోన్మెంట్: మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ను స్థానిక ఎంపీ చామకూర మల్లారెడ్డి కోరారు. బుధవారం ఢిల్లీలో ఆమె కార్యాలయంలో మంత్రిని కలిసిన ఎంపీ వినతి పత్రాన్ని అందజేశారు. ఇదే అంశంపై మంగళవారం ఆయన పార్లమెంటులోనూ ప్రస్తావించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయనగరంలో జిల్లా కోరు కొండ, చిత్తూరు జిల్లా కలికిరిలో రెండు సైనిక పాఠశాలలు ఉండేవని రాష్ట్ర విభ జనలో అవి ఏపీలోకి వెళ్లిపోయాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క సైనిక్ స్కూల్ కూడా లేకపోవడబంతో తెలంగాణ విద్యార్థులు సైనిక్ స్కూల్‌లో చదువుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమిలో చేరేందుకు సైనిక్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైనిక్ స్కూల్ ఎం తో దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఇటీవల మల్కాజ్‌గిరి పార్లమెంటు పరిధిలోని సమస్యలను ప్రస్తావించాలని విద్యార్థులను కోరగా సీఎంఆర్ పాఠశాలకు చెందిన సీహెచ్‌వీఎస్డీ కల్యాణ్‌రామ్ అనే విద్యార్థి ఈ ప్రశ్నను పార్లమెంటులో ప్రస్తావించాలని తన దృష్టికి తెచ్చినట్లు ఎంపీ గుర్తు చేశారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అదృశ్యం



సిద్ధార్థ

గోల్కొండ: డిప్రెషన్‌తో బాధపడుతున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అదృశ్యమైన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఖలీల్‌పాషా కథనం మేరకు.సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మాటూరి సిద్ధార్థ (40) షేక్‌పేట్ ఓయూ కాలనీలో ఉంటున్నాడు. గత కొన్ని రోజులుగా అతను తీవ్ర డిప్రెషన్‌కు గురయ్యాడు. ఈ నెల 2న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు గోల్కొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్




విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.



మూత్రం తయారీ విధానం

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి



జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష–వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?
1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?
1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువలు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో 'భాషణం'లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్ఛారణ స్థానాలు (స్థాన–కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన–పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో 'విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

4. విద్యా సాంకేతిక శాస్త్రం–సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య–శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు–బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నిక్షప, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? (టెట్–2014)
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? (టెట్–2012)
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? (టెట్–2012)
1) అభిప్రాయావళి 2) వైఖరీ నిక్షప
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? (టెట్–2011)
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి – రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని 'స్వభాంశం' అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? (టెట్–2011)
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృష్టిసారించాల్సిన ఒక అంశం ఏది? (టెట్–2012)
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. 'ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి' అని చెప్పే వాదం ఏది? (టెట్–2012)
1) బౌ–వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? (టెట్–2012)
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. 'భాషకు మూలం కొన్ని ధాతువులే' అని ప్రతిపాదించినవారు?
1) గార్ది 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2	2) 1	3) 4	4) 2	5) 3
6) 1	7) 2	8) 2	9) 3	

మాదిరి ప్రశ్నలు

1. భాషను 'మేథస్సు ప్రసరించే కాంతి'గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను 'బహుముఖ వ్యవస్థ'గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. 'ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష' అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. 'ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది' అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. 'డింగ్‌డాంగ్ వాదానికి' మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం – మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం – యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం – లిబ్నిజ్
4) పూపూ వాదం – కొండెకల్

8. 'మాతృభాష తల్లి పాలలాంటిది. పరభాష దాది పాలలాంటిది' అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. 'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటిది' అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష – స్థానిక భాష
3) ప్రథమ భాష – అధికార భాష
4) పైవన్నీ

11. 'శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష' అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ

21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3	2) 2	3) 3	4) 4	5) 2
6) 3	7) 3	8) 2	9) 3	10) 4
11) 1	12) 2	13) 1	14) 2	15) 3
16) 4	17) 3	18) 2	19) 4	20) 4
21) 4				

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి
ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

GEMINI

07.00 అమృత కలశం
07.30 అనుగ్రహం
08.00 శ్రీ ఆంజనేయం
08.30 **దేవుళ్ళు (సినిమా)**
11.30 నాగిని 2
12.00 నువ్వు నాకు నచ్చావ్
12.30 చక్రవాకం
13.00 నందిని
13.30 మొగలిరేకులు
14.00 అమ్మ నేను ఓ అమ్మాయి
14.30 శిరిడి సాయి
15.00 **ఆ నలుగురు (సినిమా)**
18.00 ప్రతిఘటన
18.30 శ్రీ ఆంజనేయం
19.00 నాతిచరామి
19.30 జయ జయ వినాయక
20.00 మాతృదేవోభవ
20.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
21.00 నందిని
21.30 బోల్ బేబీ బోల్–సీజన్ 10
22.30 **ఆర్య (సినిమా)**

maa

07.00 హరహర మహాదేవ
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 జానకి రాముడు
09.00 **చంద్రలేఖ (సినిమా)**
12.00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా
12.30 అగ్నిసాక్షి
13.00 కుంకుమ పువ్వు
13.30 చూపులు కలిసిన శుభవేళ
14.00 కార్తీకదీపం
14.30 **యమదొంగ (సినిమా)**
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 అగ్నిసాక్షి
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 కార్తీక దీపం
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 సుందరకాండ
21.30 పవిత్ర బంధం
22.00 నీలి కలువలు
22.30 దసరా వచ్చిందయ్యా–2

జీ తెలుగు

07.30 శుభోదయం
08.30 **నాగవల్లి (సినిమా)**
11.30 వారెవా
12.00 గోల్డ్ రష్
13.00 బతుకు జట్కాబండి
14.00 గృహప్రవేశం
14.30 నా కోడలు బంగారం
15.00 సూర్యవంశం
15.30 కళ్యాణ వైభోగం
16.00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్ ఇంటర్నేషనల్
17.00 జయ కృష్ణా ముకుంద మురారి
17.30 కుంకుమ భాగ్య
18.00 పక్కింటి అమ్మాయి
18.30 పున్నాగ
19.00 అమెరికా అమ్మాయి
19.30 ముద్దమందారం
20.00 దటీజ్ మహాలక్ష్మి
20.30 ఎవరే నువ్వు మోహిని
21.00 కళ్యాణ వైభోగం
21.30 ముత్యాల ముగ్గు
22.00 సూర్యవంశం
22.30 నా కోడలు బంగారం

STAR SPORTS 1

06.00 శ్రీలంక టూర్ ఆఫ్ ఇండియా 2017 హైలైట్స్: 3వ వన్డే
07.00 ఇండియా టూర్ ఆఫ్ బంగ్లాదేశ్ 2014 హైలైట్స్: 2వ వన్డే
07.30 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18 హైలైట్స్
08.30 వెస్టిండీస్ టూర్ ఆఫ్ న్యూజిలాండ్ 2018 హైలైట్స్:3వ టీ20
09.30 ద విరాట్ ఇయర్ 2017
18.30 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: ప్రీ షో లైవ్
18.50 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: అవధే వారియర్స్ వర్సెస్ ముంబై రాకెట్స్ లైవ్

STAR SPORTS 2

20.00 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: కేరళ బ్లాస్టర్స్ ఎఫ్‌సీ వర్సెస్ ఎఫ్‌సీ పుణే సిటీ లైవ్
22.00 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: పోస్ట్ షో లైవ్

TEN 1

06.30 ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: బోస్టన్ వర్సెస్ క్లేవ్‌ల్యాండ్ లైవ్

SONY SIX

05.00 ఇంగ్లండ్ టూర్ ఆఫ్ ఆస్ట్రేలియా 2017/18: 5వ టెస్ట్ డే 1 లైవ్
12.00 గ్రేట్ సెంచరీస్: డేవిడ్ మిల్లర్
13.30 కేఎఫ్‌సీ టీ20 బిగ్ బ్యాష్ లీగ్ 2017/18: హోబర్ట్ హర్రికేన్స్ వర్సెస్ అడిలైడ్ స్ట్రయికర్స్ లైవ్
17.00 ఇంగ్లండ్ టూర్ ఆఫ్ ఆస్ట్రేలియా 2017/18 హైలైట్స్:5వ టెస్ట్ డే 1



టెన్-1
ఉ.06.30: ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: లైవ్ బోస్టన్ వర్సెస్ క్లేవ్‌ల్యాండ్




సోనీ సిక్స్
ఉ.05.00: ఇంగ్లండ్ టూర్ ఆఫ్ ఆస్ట్రేలియా 2017/18: 5వ టెస్ట్ డే 1 లైవ్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహత్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్




హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

వెండితెర తెలుగు/ఇంగ్లిష్/హిందీ



2 కంట్రీస్: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.35, సా.4.20, రా.10.25; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.20, మ.1.30, రా.7.50, 11.00; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.30; అంజలి (సికింద్రాబాద్) 11.15, 2.15, 6.15, 9.15; అంబ (మెహదీపట్నం) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.50, సా.4.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.35, మ.1.40, రా.7.45; సినీపోలీస్ (కూకట్‌పల్లి) మ.1.15, రా.7.30; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) మ.12.45, సా.6.55; సినీపోలీస్ (అత్తాపూర్) సా.4.40, రా.10.20; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, రా.7.50; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.15, మ.3.55; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; కళ్యాణి (బోయిన్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.30, సా.4.55; లక్ష్మి (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) 11.15, 2.45, 6.15, 9.45; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.11.00, సా.5.00, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.30, రా.7.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.20, సా.4.20, రా.10.40; పి.వి.ఆర్. ఇనార్బిట్ మాల్ ఉ.11.00, రా.7.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.30, రా.7.25; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00, సా.6.00; స్వప్న (కాటేదాన్) 11.30, 2.30, 6.15, 9.15; శివపార్వతి (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీనివాస (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీసాయిపూజ (సూరారం) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీదేవి (చిలకలగూడ) 11.30, 2.30, 6.30, 9.30; సూపర్ (బాలాపూర్) ఉ.11.00, మ.2.00; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; విష్ణు (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; యాదగిరి 11.30, 2.30, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, మ.2.30, సా.6.00;



ఒక్క క్షణం: ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, మ.1.40, సా.4.20, రా.7.35, 10.20; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.35, మ.1.40, సా.4.25, రా.7.35, 10.35; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, మ.1.30, రా.7.25; ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.00, సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, సా.4.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.25, మ.1.20, రా.7.25, 10.20; సినీపోలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.30, మ.1.45, రా.7.30; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.00, సా.4.10, రా.7.45; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.10.30, మ.1.20, రా.7.10; ఇంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, మ.3.30, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.10, రా.11.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.00, 2.30, 6.00, 9.30; మల్లికార్జున (కూకట్‌పల్లి) మ.1.15, రా.8.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.45, మ.2.00, రా.8.00, 11.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.11.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.00, సా.4.30, రా.11.00; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.35, రా.7.25; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.30, మ.1.45, రా.7.45, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.00, మ.1.15, సా.4.30, రా.7.45, 11.00; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.30, సా.4.35, రా.10.25; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, సా.6.15; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, రా.9.00; సూపర్ (బాలాపూర్) సా.6.00, రా.9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) 11.15, 2.15, 6.00, 9.00; వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; విమల్ (బాలానగర్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, సా.6.00, రా.9.15; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) 11.00, 2.00, 6.00, 9.00;



MCA (మిడిల్ క్లాస్ అబ్బాయి): ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.25, సా.4.30, రా.7.25, 10.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, సా.4.20, రా.7.20, 10.20; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, మ.1.30, సా.4.20, రా.7.30, 10.30; ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.30, మ.1.50, సా.4.40, రా.7.30, 10.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.10, 10.30, మ.1.30, సా.4.30, రా.7.20, 7.30, 10.30; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, సా.4.20, రా.7.30, 10.20; సినీపోలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.50, రా.10.45; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.45, మ.1.10, 3.55, రా.7.55, 10.15; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.10.20, మ.2.15, సా.4.10, రా.7.50, 10.20; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; గణేశ్ (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30, సా.4.30, రా.7.30, 11.00; మహేశ్వరి (మహేశ్వరం) 11.00, 2.00, 6.00, 9.00; మెగా (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; మంజు (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; జ్యోతి (ఐడీఏ బొల్లారం) 11.00, 2.00, 6.00, 9.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.1.40, సా.4.15, రా.7.05, 10.40; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.9.20, మ.12.15, సా.4.30, రా.7.30, 10.30; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30, మ.2.40, సా.6.20, రా.9.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.12.45, 3.30, సా.6.00, రా.8.35, 11.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, రా.7.30, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.05, మ.1.25, సా.4.20, రా.7.55, 10.50; పి.వి.ఆర్. ఇనార్బిట్ మాల్ ఉ.10.00, మ.1.05, సా.4.10, రా.7.15, 10.20; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.05, 11.05, మ.1.10, సా.4.50, రా.7.55, 10.30, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, మ.1.40, రా.7.35, 10.35; రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శివశక్తి (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) మ.2.30, రా.9.30; సుదర్శన్ (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; శ్రీలక్ష్మి (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మీకళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) 11.30, 2.30, 6.15, 9.30; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; శివరంజని డీలక్స్ (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; సెలెక్ట్ (మచ్చబొల్లారం) 12.00, 3.00, 7.00, 10.00; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. సంగీత 11.15, 2.15, 6.00, 9.00; వెంకటేశ్వర సినీస్క్వేర్ (పటాన్‌చెరువు) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరాములు (మూసాపేట్) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; విశ్వనాథ్ (కూకట్‌పల్లి) 11.45, 2.45, 6.45, 9.45; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; వైజయంతి (నాచారం) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.40, 10.50; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ 11.00, 2.15, 6.00, 9.15;



హలో: అంబ 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.40, సా.4.45, రా.7.40; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.45, సా.4.50, రా.7.40, 10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.50, రా.7.45, 10.40; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.45, రా.7.15, 10.00; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.45, సా.5.00, రా.11.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.50, సా.4.50, రా.7.40, 10.35; సినీపోలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.00, సా.5.00, రా.11.00; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.20, రా.7.25; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.00, సా.5.20, రా.10.30; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.05, రా.7.10; జ్యోతి (ఆర్.సి. పురం) 11.15, 2.15, 6.15, 9.15; మిరాజ్ శాలిని శివాని ఉ.10.30, సా.4.45, రా.11.00; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; నాగేంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఉ.10.00, మ.3.30, రా.8.45, 11.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.40, సా.4.50, రా.7.40, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ ఉ.10.00, మ.1.35, సా.4.25, రా.8.00, 10.50; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.40, సా.5.25, రా.8.10, 10.50; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.50, సా.4.45, రా.7.45; రాజ్యలక్ష్మి (ఉప్పల్) 11.00, 2.00, 6.00, 9.00; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రశాంత్ 11.00, 2.00, 6.00, 9.00; షెహన్‌షా (చింతల్) మ.2.45, సా.6.30; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.00; సంపూర్ణ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శాంతి (నారాయణగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ మ.2.45, సా.6.15, రా.9.30;

గృహం: టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.1.30, రా.10.40;
ఖాకి: టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.40, రా.10.30;
మళ్ళీరావా: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) రా.7.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) సా.4.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.5.05; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్. గార్డెన్స్) మ.2.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.4.50; దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15;

హిందీ

టైగర్ జిందా హై:



ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.45, రా.10.35; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.30, 10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.35, మ.1.30, సా.4.30, రా.7.35, 10.25; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.40, రా.7.45, 10.45; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, మ.1.00, సా.4.30, రా.7.20, 10.35; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.9.00, 10.50, మ.12.15, 3.30, సా.6.45, రా.7.10,10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.30, మ.1.10, సా.4.15, రా.7.10, 10.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, సా.4.40, రా.10.45; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.30; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.05, సా.4.20, రా.11.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.1.00, 2.05, సా.4.45, 6.45, రా.7.20, 10.00, 10.45; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.9.15, మ.12.30, 3.45, సా.6.25, రా.7.00, 9.40, 10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.15, మ.1.15, రా.7.30, 10.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.45, మ.1.30, సా.4.45, రా.7.25, 10.40, 11.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.30, మ.1.30, సా.4.30, రా.7.30, 10.30; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ సా.5.00, రా.8.00, 11.00; ప్రియ (మల్లేపల్లి) 12.00, 3.00, 6.45, 9.45; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.00, మ.1.00, సా.4.30, రా.7.25, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.10, 11.15, మ.1.00, 2.10, సా.4.35, రా.7.05, 7.25, 10.30, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.25, సా.4.25, రా.10.25; షా (హెచ్.ఎం.టి. చింతల్) రా.9.45; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) రా.9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.15; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 5.45, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, మ.2.15, రా.9.15;

ఫుక్రీ రిటర్న్స్:
టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00;

ఇంగ్లిష్

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్: బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.20, సా.5.00, రా.10.20; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.40, మ.2.05, సా.4.55, రా.7.50, 10.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.05, మ.2.45, రా.7.40, 10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.10, 2.45, రా.7.40, 10.10; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.25, సా.4.30, రా.7.00, 10.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.2.35, సా.6.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.20, మ.2.00, సా.4.40, రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.15, మ.2.00, 2.40, సా.5.20, రా.8.00, 10.40; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, సా.4.30, రా.7.40; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.10, మ.1.50, సా.5.05, రా.7.50, 10.30;

ద గ్రేటెస్ట్ షోమ్యాన్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) రా.7.40; సినీపొలీస్ (అత్తాపూర్) సా.5.30, రా.11.00; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) సా.4.50, రా.10.55; సినీపొలీస్ (కూకట్‌పల్లి) రా.10.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) సా.4.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.40, రా.8.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.45, సా.5.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.45, రా.8.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.50, రా.8.05; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.20, రా.8.15;

వండర్: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.4.45; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.35;

స్టార్ వార్స్: ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.50;

కోకో: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05;

ప్రిక్వార్టర్స్‌లో ఆంధ్ర జట్ల ఓటమి

జాతీయ కబడ్డీ టోర్నమెంట్



సాక్షి, హైదరాబాద్: జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో తెలుగు రాష్ట్రాలకు నిరాశే ఎదురైంది. ఈ టోర్నీలో తెలంగాణ జట్లు లీగ్ దశలోనే నిష్క్రమించగా... ఆంధ్రప్రదేశ్ (ఏపీ) పురుషుల, మహిళల జట్లు ప్రిక్వార్టర్స్‌లో వెనుదిరిగాయి. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో బుధవారం జరిగిన పురుషుల ప్రిక్వార్టర్స్‌లో ఆంధ్రప్రదేశ్ 31–52తో ఉత్తరాఖండ్ చేతిలో ఓడిపోయింది. మరో మ్యాచ్‌లో కర్ణాటక 37–27తో తమిళనాడుపై గెలుపొందింది. మహిళల విభాగంలో కేరళ 31–21తో ఆంధ్రప్రదేశ్‌పై గెలుపొంది క్వార్టర్స్‌కు చేరుకుంది. ఇతర మహిళల ప్రిక్వార్టర్స్ మ్యాచ్‌ల్లో ఇండియన్ రైల్వేస్ 37–19తో ఢిల్లీపై, ఉత్తర్‌ప్రదేశ్ 45–12తో ఒడిశాపై, పంజాబ్ 33–19తో బిహార్‌పై, ఛత్తీస్‌గఢ్ 27–23తో కర్ణాటకపై, హరియాణా 31–22తో చండీగఢ్‌పై, హిమాచల్ ప్రదేశ్ 24–21తో తమిళనాడుపై, మహారాష్ట్ర 41–21తో పశ్చిమ బెంగాల్‌పై విజయం సాధించాయి.

క్వార్టర్స్‌లో హైదరాబాద్ ఓటమి

జాతీయ క్యారమ్స్ చాంపియన్‌షిప్

ముంబై: జాతీయ సబ్ జూనియర్ క్యారమ్ చాంపియన్‌షిప్ టీమ్ విభాగంలో హైదరాబాద్ జట్టు పరాజయం పాలైంది. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో బిహార్ జట్టు 2–1తో హైదరాబాద్ జట్టుపై గెలుపొందింది. టీమ్ విభాగంలో భాగంగా జరిగిన తొలి పురుషుల సింగిల్స్ గేమ్‌లో సాబీర్ జమీల్ (హైదరాబాద్) 0–21, 6–21లో సొహైబ్ ఆలమ్ చేతిలో ఓటమి పాలయ్యాడు. రెండో సింగిల్స్‌లో సయ్యద్ అసిఫ్ అలీ (హైదరాబాద్) 21–1, 15–8తో మొహమ్మద్ ఫయాజ్‌పై గెలుపొందడంతో స్కోరు 1–1తో సమమైంది. నిర్ణాయక మూడో మ్యాచ్ పురుషుల డబుల్స్‌లో అఫ్రాన్ అహ్మద్– గిరివర్ధన్ జంట (హైదరాబాద్) 12–19, 0–21తో ఇమ్రాన్ అన్సారీ– ఆదిత్యరాజ్ జోడీ చేతిలో ఓడిపోవడంతో హైదరాబాద్‌కు ఓటమి తప్పలేదు. మరోవైపు పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో ఎస్. ఆదిత్య– షేక్ మొహమ్మద్ (తెలంగాణ) జంట 25–6, 14–25, 10–25తో జహీర్ పాషా– రవి (ఆర్బీఐ) ద్వయం చేతిలో ఓటమి చవిచూసింది.



ఆశ్రిత్, శ్రేష్ట ‘డబుల్’ ధమాకా

సాక్షి, హైదరాబాద్: పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరిగిన హైదరాబాద్ హంటర్స్ జూనియర్స్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో వి. ఆశ్రిత్, కె. శ్రేష్ట అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. వీరిద్దరూ అండర్–13 బాలబాలికల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో విజేతలుగా నిలిచి చెరో రెండు స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నారు. సింగిల్స్ ఫైనల్లో శ్రీరాగ్‌పై ఆశ్రిత్, ఎ.శిఖాపై శ్రేష్ట గెలుపొందారు. బాలుర విభాగంలో కె. జయాదిత్య, ఎం. సుశాంత్ రెడ్డి, బాలికల కేటగిరీలో వి. శ్రేయాన్షి, బి. ప్రశంస కాంస్య పతకాలను గెలుచుకున్నారు. బాలుర డబుల్స్ తుదిపోరులో జి. సాయి మాథుర్– ప్రణవ్ శ్రీకర్ జంటపై ఆశ్రిత్–టి. సాయి ప్రసాద్ జోడీ గెలుపొందింది. బాలికల టైటిల్‌పోరులో బి. ప్రశంస– వి. శ్రేయాన్షి జంటపై శ్రేష్ట–శిఖా జోడీ నెగ్గి విజేతగా నిలిచింది. డబుల్స్ విభాగంలో స్మిత్‌రెడ్డి–రమావత్ ధీర్‌నాథ్, హిమహర్ష–సుశాంత్ రెడ్డి, పి. హష్మి–యశ్వి మలిక్, చరిష్మా–సాయి చతుర జంటలకు కాంస్య పతకాలు దక్కాయి. పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో హైదరాబాద్ హంటర్స్ జట్టు సభ్యులు పాల్గొని చిన్నారులకు పతకాలను అందజేశారు. హంటర్స్ కెప్టెన్ కరోలినా మారిన్ చిన్నారులతో కలిసి సందడి చేసింది.

విజేతలు ప్రణవ్, శ్రీనిధి

సాక్షి, హైదరాబాద్: ట్విన్ సిటీస్ జూనియర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో కె. ప్రణవ్, అమ్మిరెడ్డి శ్రీనిధి రెడ్డి అండర్–12 బాలబాలికల విభాగాల్లో టైటిళ్లను గెలుచుకున్నారు. పంజగుట్టలోని కేకే ప్రొ అకాడమీలో బాలుర సింగిల్స్ ఫైనల్లో ప్రణవ్ 7–4తో హర్షిత్‌పై గెలుపొందగా, శ్రీనిధి 7–2తో చెవిక రెడ్డిని ఓడించింది. అండర్–14 బాలబాలికల విభాగంలో సామ చెవిక రెడ్డి, యశ్వర్ధ్ విజేతలుగా నిలిచారు. బాలుర ఫైనల్లో యశ్వర్ధ్ 7–2తో వంశీ కృష్ణపై, చెవిక రెడ్డి 7–4తో జష్విత‌పై నెగ్గారు. అండర్–10 బాలుర తుదిపోరులో ఆకాశ్ సాగర్ 7–5తో భవ్యానంద్‌పై, రీహా 7–5తో శ్రీమన్య రెడ్డిపై గెలుపొంది విజేతలుగా నిలిచారు.



రన్నరప్ తెలంగాణ జట్లు

సాక్షి, హైదరాబాద్: జాతీయ జూనియర్ ఫిస్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్లు ఆకట్టుకున్నాయి. బోడుప్పల్‌లోని పల్లవి మోడల్ స్కూల్ వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్ బాలబాలికల విభాగాల్లో రన్నరప్‌గా నిలిచాయి. బాలుర ఫైనల్లో తెలంగాణ జట్టు 8–11, 9–11లో తమిళనాడు చేతిలో ఓడింది. బాలికల టైటిల్ పోరులో హిమాచల్ ప్రదేశ్ 11–7, 9–11, 11–8తో తెలంగాణపై గెలుపొంది విజేతగా నిలిచింది. బహుమతి ప్రదాన కార్యక్రమంలో మాజీ ఎంపీ వేణుగోపాలా చారి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు ట్రోఫీలను అందజేశారు.

తైక్వాండోలో సారాఖాన్‌కు స్వర్ణం

జాతీయ స్థాయి టోర్నమెంట్

సాక్షి, హైదరాబాద్: జాతీయ జూనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి చెందిన మసీరా సారా ఖాన్ మెరిసింది. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఈ టోర్నీలో సారా పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. మహిళల 63–68 వెయిట్ కేటగిరీలో ఆమె విజేతగా నిలిచింది. ఈ విజయంతో ఆమె అంతర్జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో రాణించిన సారా ఖాన్‌ను బుధవారం శాట్స్ చైర్మన్ ఎ. వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.





జాతీయ స్కూల్ గేమ్స్ తైక్వాండో టోర్నీలో పతకాలు సాధించిన క్రీడాకారులు ● సారాఖాన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డి

తెలంగాణ ఖాతాలో 9 పతకాలు...

జాతీయ స్కూల్ గేమ్స్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్ర బృందం ఆకట్టుకుంది. నల్లగొండలో జరిగిన ఈ టోర్నీలో 3 రజతాలు, 6 కాంస్యాలతో కలిపి మొత్తం 9 పతకాలను సాధించింది. నందీశ్వర్ (21–23కేజీలు), హన్షిక సింగ్ (24–26 కేజీలు), హిమాన్షు (50 కేజీలు) ముగ్గురూ రన్నరప్‌లుగా నిలిచి రజతాలను సాధించారు. శివ కిరణ్ (25–27 కేజీలు), నైనా బాయి (18–20 కేజీలు), రమ్య (22–24 కేజీలు), త్రిలోక్ (32 కేజీలు), అక్షిత (38 కేజీలు), సంతోష్ (అండర్–18కేజీలు) కాంస్యాలను గెలుచుకున్నారు.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– 10 ఖాళీ
రూ.50 గదులు	– 25 ఖాళీ
రూ.100 గదులు	– 55 ఖాళీ
రూ.500 గదులు	– 10 ఖాళీ

సేవలు

సహస్ర దీపాలంకరణ	– 240 ఖాళీ
వసంతోత్సవం	– 150 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	– 200 ఖాళీ

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.2°/16.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

సమాచారం

నేడు డా.ఎన్.గోపికి పురస్కారం ప్రదానం

వివేక్‌నగర్: సినీకవి వీటూరి జయంతి సందర్భంగా గురువారం సాయంత్రం రాగరాగిణి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డా.ఎన్.గోపికి విశిష్ట సాహితీ పురస్కారం ప్రదానం చేయనున్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో జరిగే ఈ వేడుకలో ప్రముఖ పాత్రికేయులు డా.పొత్తూరి వెంకటేశ్వరరావు, బైసా దేవదాసు తదితరులు పాల్గొంటారని సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.వి.సుబ్బలక్ష్మి తెలిపారు.

రేపు పీర్స్ టెక్నాలజీస్‌లో జాబ్‌మేళా

సనత్‌నగర్: అమీర్‌పేట మైత్రీవనం భవనంలోని పీర్స్ టెక్నాలజీస్‌లో ఈనెల 5న క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్లు టీవీజీకే ప్రసాదరావు, గంగాధర్ తెలిపారు. జావా డెవలపర్స్ కోసం శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు జరిగే జాబ్ మేళాకు ఆర్కిన్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రతినిధులు అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. 2014, 15, 16, 17 విద్యా సంవత్సరాల్లో ఉత్తీర్ణులైనవారు మేళాకు హాజరు కావచ్చన్నారు. వివరాలకు 73862 49468, 4031 0000 నంబర్లలో సంప్రదించాలన్నారు.

7న 'రన్ ఫర్ గర్ల్ చైల్డ్'

రాయదుర్గం: యూత్ ఫర్ సేవ, సేవాభారతి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7న 'రన్ ఫర్ గర్ల్ చైల్డ్' పేరిట ప్రత్యేక పరుగు ఏర్పాటు చేశారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వద్ద ఉదయం 6 గంటలకు రన్ ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో 5కే, 10కే, 21కే విభాగాలు ఉన్నాయన్నారు. బాలికల సాధికారత, మురికివాడల్లోని బాలికలకు చేయూత అందించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఔత్సాహికులు శుక్ర, శనివారల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9581550330, 8008119985 నంబర్లలో సంప్రదించవచ్చు.

అవధానంతో తెలుగు భాష పరిపుష్టం



మాట్లాడుతున్న సాహితీవేత్త ద్వా.నా.శాస్త్రి

వివేక్‌నగర్: తెలుగు సాహిత్యంలో అవధాన ప్రక్రియ విశిష్టమైందని, అవధానం తెలుగు వారి సొత్తు అని పలువురు వక్తలు అన్నారు. ధార, ధారణ, ధీశక్తి ముప్పేటలుగా అల్లుకు పోయిన ఆశు కవిత్వ విన్యాసమే అవధానమని వివరించారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, శ్రీ త్యాగరాయ గానసభ, ద్వా.నా. సాహితీ కుటీరం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం లలిత కళావేదికలో అవధాన కవిత్వంపై ద్వా.నా.శాస్త్రి ప్రసంగించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య డా.ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ.. పద్య కవితా వైభవానికి, సమయస్ఫూర్తికి ఆటపట్టు అవధానమన్నారు. అష్టావధానం, శతావధానం అనగానే తిరుపతి వేంకటకవులు గుర్తుకు వస్తారని, తెలుగు నాట అవధాన ప్రక్రియకు ప్రతిష్ట తీసుకు వచ్చిన ఘనత వారిదేనన్నారు. ద్వా.నా.శాస్త్రి మాట్లాడుతూ.. అవధానానికి పాండిత్య మొక్కటే సరిపోదని, శబ్ద చమత్కార నైపుణ్యంతో పాటు సమకాలీన పరిజ్ఞానం ముఖ్యమన్నారు. సభలో కళా జనార్దనమూర్తి, వంశీ రామరాజు, తెన్నేటి సుధాదేవి తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ' చార్మినార్‌కు ప్రత్యేక ఏర్పాట్లు



వీధి వ్యాపారులు తమ దుకాణాల ముందు పెట్టిన చెత్త డబ్బాలు

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ పర్యాటక ప్రాంతమైన చార్మినార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి జీహెచ్ఎంసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. చార్మినార్‌ను స్వచ్ఛ ఐకానిక్ ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ కింద స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు ఎన్టీపీసీని ఎంపిక చేసింది. ఆ నిధులు అందే వరకు వేచిచూడకుండా ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వీధి వ్యాపారులు, దుకాణదారులను చైతన్య పరచడంతో పాటు వారికి రెండు డస్ట్‌బిన్‌లను పంపిణీ చేశారు. పత్తర్‌గట్టి నుంచి శాలిబండ, ముర్గిచౌక్ నుంచి లాడ్ బజార్ మార్గంలో ప్రతి 30 మంది వీధి వ్యాపారులకు ఒక పారిశుధ్య కార్మికుడిని నియమించారు. ఇతడికి రోడ్లపై చెత్త వేయకుండా చూసే బాధ్యతలు అప్పగించారు. చార్మినార్ పరిసరాల్లోని డంపర్ బిన్‌లను తొలగించారు. వ్యాపారులకు అందజేసిన డబ్బాల్లోని చెత్తను ప్రతి అరగంటకోసారి తొలగించేలా ఏర్పాట్లు చేసినట్లు జీహెచ్ఎంసీ పేర్కొంది. ఇక్కడి పనులపై నిరంతర పర్యవేక్షణకు నలుగురు సీనియర్ అధికారులను నియమించారు. చార్మినార్‌ను సందర్శించేదుకు వచ్చే దేశ, విదేశీ పర్యాటకుల నుంచి స్వచ్ఛ కార్యక్రమాలపై అభిప్రాయాలు సేకరిస్తున్నారు.

నగరంలో నేడు

- కృష్ణకృతి ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం
  సా.6.45 గం.
  గోతే జంత్రం, బంజారాహిల్స్
- వీటూరి జయంతి ఉత్సవాలు
  సా.5.30 గం
  త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి
- శోభన్‌బాబు జయంతి
  సా.5 గం. రవీంద్రభారతి
- 'తెలంగాణ చరిత్రాంశములు' పుస్తకావిష్కరణ
  సా.6 గం, రవీంద్రభారతి
- సృజన జాతీయ నృత్యోత్సవం
  సా.5.30 గం.
  ఎన్టీఆర్ ఆడిటోరియం, నాంపల్లి

మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా ఖమ్రుద్దీన్



సాక్షి,సిటీబ్యూరో: ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్‌గా ఉన్న మహ్మద్ ఖమ్రుద్దీన్‌ను ప్రభుత్వం తెలంగాణ మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానన్నారు. మైనార్టీ సముదాయంలోని ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్శీల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. కమిషన్ పూర్తి స్థాయిలో ఏర్పాటైన అనంతరం కేసీఆర్ ఆదేశాల మేరకు పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ

లాలాపేట: ఈగల్ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణనిస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు కె.కె.ఎడ్విన్ తెలిపారు. ఉచిత హాస్టల్ వసతి సైతం కల్పిస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రముఖ హాస్పిటల్స్, హోంకేర్ విభాగంలో ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. పదోతరగతి పాస్/ఫెయిలై 18 నుంచి 30 ఏళ్ల లోపువారు అర్హులన్నారు. ఆసక్తి గలవారు చిలకలగూడ లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ రోడ్డులోని కార్యాలయంలో అడ్మిషన్ పొందవచ్చన్నారు. వివరాలకు 79950 72897, 83413 06736 నంబర్లలో సంప్రదించవచ్చొన్నారు.

'హెల్మెట్ వరల్డ్' ప్రారంభం



బంజారాహిల్స్ రోడ్డు నం.12లో హెల్మెట్ వరల్డ్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. దీనిని బుధవారం వేగా మేనేజింగ్ డైరెక్టర్ గిరిధర్ చందోక్, హెల్మెట్ వరల్డ్ అధినేత ఆసిఫ్ ఖాన్ ప్రారంభించారు.

- సాక్షి, సిటీబ్యూరో

మాకు న్యాయం చేయండి



విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అభ్యర్థులు

ఖైరతాబాద్: విద్యుత్ సంస్థలో సబ్ ఇంజినీర్లు, ఎల్‌డీసీ పోస్టుల భర్తీకోసం 2012లో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం నియామకాలను పూర్తి చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం మింట్ కాంపౌండ్‌లోని విద్యుత్‌శాఖ కార్పొరేటర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తమకు న్యాయం చేయాలంటూ ప్లకార్డులతో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ.. 2011–12లో 715 పోస్టుల కోసం విద్యుత్ సంస్థలు నోటిఫికేషన్ ఇచ్చాయని, పరీక్షలు జరిగి ఇన్నేళ్లయినా నియామకాలు మాత్రం చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే.. వెంటనే నియామకాలు పూర్తిచేయాలని తీర్పునిచ్చిందన్నారు. దీనిపై మరికొందరు కోర్టును ఆశ్రయించడంతో 2014లో స్టే విధించిందని చెప్పారు. గత అక్టోబర్ 10న ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు నాలుగు నెలల్లో ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆదేశించిందన్నారు. అయినా ప్రభుత్వం ఉద్యోగల భర్తిని చేపట్టకుండా తమ జీవితాలతో చెలగాటమాడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

జల విహార్‌లో 'వన' సుందరి



ఎస్మా..

ఖైరతాబాద్: మహిళలకు ఇష్టమైన ఫ్లేవర్స్‌లో వివిధ రకాల బాడీ, బాత్ ఉత్పత్తులను 'వన' సంస్థ నగరంలో అందుబాటులోకి తెచ్చింది. బుధవారం సాయంత్రం జలవిహార్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఉత్పత్తులను ఆస్ట్రేలియా మిస్ వరల్డ్ ఎస్మా వొలోడర్ మార్కెట్‌లోకి లాంచ్ చేశారు. తమ ఉత్పత్తులు సిటీ మహిళలకు ఎంతగానో నచ్చుతాయని వన సంస్థ ఫౌండర్ సైబా ఇస్మాయిల్, కో ఫౌండర్ వనజా ఇస్మాయిల్ తెలిపారు. ఇందులో 100కు పైగా ఫ్లేవర్స్ ఉన్నాయని, త్వరలో సిటీలో ఔట్‌లెట్ ప్రారంభిస్తామని చెప్పారు.





ఎస్మా వొలోడర్‌తో సెల్ఫీ..

సిటీలో 'కైట్ అండ్ స్వీట్' పండగ



నోరూరించే స్వీటన్లు చూపిస్తున్న యువతి..



కైట్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి చందూలాల్. చిత్రంలో హరికృష్ణ, బుర్రా వెంకటేశం, పూర్ణ

తెలంగాణ అంతర్జాతీయ ఫెస్టివల్స్

- ఈనెల 13 నుంచి ప్రారంభం
- పరేడ్ గ్రౌండ్ వేదిక ఉత్సవాలు
- బ్రాండ్ అంబాసిడర్‌గా పూర్ణ
- ప్రకటించిన మంత్రి చందూలాల్

సాక్షి,సిటీబ్యూరో: తెలంగాణ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నగరంలో నిర్వహిస్తున్నట్టు మంత్రి చందులాల్ తెలిపారు. బుధవారం సచివాలయంలోని సమావేశ మందిరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ పండగలో 11 దేశాల నుంచి 40 మంది, మన దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి మరో 40 మంది పతంగులను ఎగురవేసేందుకు వస్తున్నారన్నారు. ఇందులో భాగంగా తొలిరసారి అంతర్జాతీయ స్వీట్ ఫెస్టివల్ సైతం నిర్వహిస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఇందులో 14 దేశాలు, 25 రాష్ట్రాల వారు వారివారి ప్రాంతాల్లో ప్రజాదరణ పొందిన 1000 రకాల స్వీట్స్‌ను ప్రదర్శిస్తారని చెప్పారు. సందర్శకులు ఒకేసారి రెండు పండుగల ద్వారా ఉత్సాహన్ని, ఆనందాన్ని పొందుతారన్నారు. చిన్న వయసులోనే ఎవరెస్ట్‌ను ఎక్కి ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన ఎం.పూర్ణ ఈ వేడుకకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారన్నారు. అగాఖాన్ అకాడమీ నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈసారి నగర ప్రజలందరిని భాగస్వాములు చేయాలని సీఎం కేసీఆర్ ఆలోచనతో పరేడ్ గ్రౌండ్‌కు మార్చినట్లు చెప్పారు. పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. ఒక లక్ష్యంతో పతంగుల పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'బాలికను విద్యావంతుల్ని చేయండి.. ఆమె ప్రపంచాన్ని మారుస్తుంది' అనే నినాదంతో ఈ రెండు రకాల ఈవెంట్స్ జరుగుతున్నాయన్నారు. దీన్ని 'స్వీటెస్ట్ కైట్ ఫెస్టివల్ ఇన్ ది వరల్డ్'గా పిలుచుకోవచ్చన్నారు.

దేశంలోని ఒక్కొక్క రాష్ట్రం నుంచి 50 రకాల స్వీట్స్ ఉంటాయని తెలిపారు. కైట్ ఫెస్టివల్‌ను మూడోసారి ప్రపంచ గర్వించేలా నిర్వహిస్తున్నామన్నారు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. 15 రోజుల క్రితం ఈ కార్యక్రమాలు అనుకొన్నామన్నారు. ఈ సందర్భంగా కైట్, స్వీట్ ఫెస్టివల్ వెబ్‌సైట్‌ను, కైట్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ నిర్వహించిన స్వీట్స్ ప్రదర్శన నోరు ఊరించింది. కార్యక్రమంలో పర్యాటక కమిషనర్ సునీతా భగవత్, మైనింగ్ అధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిలీ జయంతికి సర్వం సిద్ధం - మంత్రి తుమ్మల హాజరు

చాదర్‌ఘాట్: లూయిస్ బ్రెయిలీ జయంతిని గురువారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వికలాంగుల సంక్షేమ శాఖ జేఎండీ బి.శైలజ తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతారన్నారు. నల్లగొండ క్రాస్ రోడ్‌లోని లూయిస్ పార్క్‌లో ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. మంత్రి చేతుల మీదుగా లూయిస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గలవారికి విందు ఏర్పాటు చేశామన్నారు. పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు.

ప్రసంగం..



'మీడియా-రాజకీయాలు' అనే అంశంపై సాక్షి జర్నలిజం స్కూల్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు, చిత్రంలో సాక్షి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ దిలీప్‌రెడ్డి



సృజనోత్సవం షురూ..

నాంపల్లి: ప్రభుత్వం కళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, మరుగునపడ్డ కళలను వెలుగులోకి తెస్తోందని మండలి చైర్మన్ కె. స్వామిగౌడ్ తెలిపారు. చారిత్రక కళలను కాపాడేందుకు సృజన సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సృజన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం తెలుగు యూనివర్సిటీలో సృజన జాతీయ నృత్యోత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వామిగౌడ్ హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించుకున్నామని, ఇదే క్రమంలో కళలకు నిలయమైన తెలుగు యూనివర్సిటీని పటిష్టం చేసుకోవాల్సిన అవసరముందన్నారు. సభలో టీటీడీపీ అధ్యక్షులు ఎల్. రమణ, డాక్టర్ మధు వారణాసి, జొన్నలగడ్డ అనురాధ ప్రసంగించారు. ఈ సందర్భంగా పి.రమ్యతేజ కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ఉత్సవాలను ప్రారంభిస్తున్న స్వామిగౌడ్, డాక్టర్ లక్ష్మణ్



రమ్యతేజ నాట్య ప్రదర్శన..

సాక్షి

హైదరాబాద్

గురువారం | జనవరి | 4 | 2018

6

కూకట్‌పల్లి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కూకట్‌పల్లి:	97053 48167
బాలానగర్:	92905 93520
మూసాపేట:	90100 14344
కేపీహెచ్‌బీ కాలనీ:	97058 57777
మలేసియా టౌన్‌షిప్:	90101 13337
ఆల్విన్‌కాలనీ:	90102 02317
మోతీనగర్:	99083 62320
భాగ్యనగర్ కాలనీ:	90100 13692
ఓల్డ్ బోయిన్‌పల్లి:	97053 47205



చినజీయర్ స్వామి మంగళ శాసనాలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం పునఃనిర్మాణ పనులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం రామాలయం గర్భాలయం పనులు నూతనంగా చేపట్టేందుకు పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామివారు విచ్చేసి మంగళశాసనాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయ చైర్మన్ మొలుగు ఆనందరావు, సూర్యారావు, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.





మంగళశాసనం అందజేస్తున్న చినజీయర్ స్వామి, పూజల్లో పాల్గొన్న భక్తులు



సర్దార్‌పటేల్‌నగర్‌లో అంతర్గతరోడ్ల దుస్థితి



కేపీహెచ్‌బీ డివిజన్ 6వ ఫేజ్‌లో గుంతల మయంగా అంతర్గతరోడ్డు

ఇదిగో.. అదిగో అంటూ..

ఉసూరుమనించారు

రోడ్ల నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరయ్యాయి.. ప్రజాప్రతినిధులు వచ్చి కొబ్బరికాయకొట్టి శంకుస్థాపన చేశారు.. ఇక పనులను చేపట్టడమే తరువాయి అని ప్రజలు అనుకున్నారు.. కానీ అందరి ఆశలు అడియాశలు చేస్తూ టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇదిగో.. అదిగో అంటూ ఊరించి పనులు చేపట్టకుండా ఉసూరుమనించారు.

అధ్వానంగా అంతర్గతరోడ్లు
పనులు దక్కించుకొని పత్తాలేని కాంట్రాక్టర్‌లు
చోద్యం చూస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ: డివిజన్‌లో అంతర్గత రోడ్ల నిర్మాణ పనుల టెండర్లు దక్కించుక్ను కాంట్రాక్టర్లు పత్తాలేకుండా పోయారు. కొందరు కాంట్రాక్టర్‌లు కనీసం అగ్రిమెట్లు కూడా చేసుకోకుండా చేతులెత్తేయగా.. మరికొందరు పనులను చేపట్టే స్థోమత లేక తమకు వచ్చిన పనులకు సబ్ కాంట్రాక్ట్‌లను ఎతుక్కునే పనిలో పడ్డారు. వెరసి రేపోమాపో పనులు మొదలవుతాయనుకున్న స్థానికుల ఆశలు అడియాశలుగానే మిగిలిపోతున్నాయి. మూసాపేట సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీ డివిజన్‌లో కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యంతో నెలల కొద్ది పనులు పెండింగ్‌లో పడ్డాయి. ప్రధానంగా కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో రూ. 54 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి పనులను దక్కించుకున్న ఓ కాంట్రాక్టర్ కనీసం అగ్రిమెంట్ కూడా చేసుకోకపోవడం గమనార్హం. అదేవిధంగా సర్దార్‌పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్, సీబీసీఐడీకాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.1.60 కోట్లతో పనులకు శంకుస్థాపన చేయగా పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇదిగో అదిగో చేతులెత్తేశాడు. రోడ్డు పనులను చేపట్టేందుకు ఆర్థిక ఇబ్బందులు దురవుతున్నాయంటూ మరో కాంట్రాక్టర్‌కు ఇచ్చేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిసింది. ఆన్‌లైన్ ఈ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో జీహెచ్ఎంసీ స్థాయిలో పనులకు టెండర్లను పిలవడంతో ఆర్థిక స్థోమతలేని అనేక మంది కాంట్రాక్టర్‌లు టెండర్లను దక్కించుకొని పనులు చేపట్టకుండా మొఖం చాటేస్తుండం గమనార్హం.

కాంట్రాక్టర్‌లపై చర్యలు

కేపీహెచ్‌బీ డివిజన్‌లో పనులను దక్కించుకొని మొదలుపెట్టని కాంట్రాక్టర్‌లకు నోటీసులు జారీచేసి చర్యలు తీసుకుంటాం. ఒకే కాంట్రాక్టర్‌కు డివిజన్ పరిధిలో పలు పనులు రావడంతో మొదలుపెట్టడంలో ఆలస్యం జరిగినట్లు తెలిసింది. కాంట్రాక్టర్‌లు నిర్లక్ష్యం వీడకపోతే పనులను రద్దు చేసి తిరిగి ఇతరులకు అప్పగిస్తాం. – ఈఈ బాలనర్సయ్య

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మూసాపేట: మోతీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏడీఈ రాఘవేందర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు గౌతంపురికాలనీ, బీఎస్‌పురికాలనీ, నట్రాజ్‌నగర్, రాజీవ్‌నగర్, మోతీనగర్ సిండికేట్ బ్యాంక్, ఎన్‌ఆర్‌ఆర్ పురం, బబ్బుగూడ, కబీర్‌నగర్, అవంతీనగర్, స్నేహపురికాలనీ, గణేశ్‌నగర్, హనుమాన్ దేవాలయం, కల్యాణ్‌నగర్, జయంతినగర్, పీఆర్‌నగర్, అవంతీనగర్ ఈస్ట్, మోతీనగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు.

సోషల్ మీడియాలో ఎమ్మెల్యే వీడియోపై ఫిర్యాదు

భాగ్యనగర్‌కాలనీ: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై టీఆర్‌ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ వాట్సప్ గ్రూపుల్లో కృష్ణారావుపై అసత్య కథనాలతో కూడిన వీడియోలను పోస్టు చేయడంపై కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాట్సప్ గ్రూపుల్లో వీడియోను పోస్ట్ చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు మొహిజ్, జి.కృష్ణలపై కూకట్‌పల్లి వెంకటేశ్వరనగర్‌కు చెందిన బిక్కినేని రాధాకృష్ణారావు చేసిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. తప్పుడు కథనాలు సృష్టించి ఎమ్మెల్యే ఇమేజ్‌ను దెబ్బతీసేందుకే కొంతమంది పనిగట్టుకుని ఇలాంటి వీడియోలను క్రియేట్ చేసి అసత్య ప్రచారాలకు తెగబడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఐటీయాక్ట్ ఐపీసీ 500, 65, 66–ఏల కింద కేసు నమోదు చేసినట్లు కూకట్‌పల్లి సీఐ ప్రసన్నకుమార్ తెలిపారు.

చిల్డ్రన్స్ ఆస్పత్రి ప్రారంభం

నిజాంపేట: నిజాంపేట గ్రామంలోని చిల్డ్రన్స్ ప్రైవేటు ఆస్పత్రిని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సర్పంచ్ ప్రమీల సాయిలు బుధవారం ప్రారంభించారు. టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి, నాగేష్ చారి ఉన్నారు.

సన్మానం

భాగ్యనగర్‌కాలనీ: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియామితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్‌కాలనీకి చెందిన టీఆర్‌ఎస్ యువ నాయకుడు నిమ్మల సంతోష్‌రావు బుధవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



సిల్వర్ జూబ్లీ వేడుకలు



న్యూ ఎరా హైస్కూలులో సిల్వర్ జూబ్లీ వేడుకల్లో చిన్నారులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని న్యూ ఎరా హైస్కూలు సిల్వర్ జూబ్లీ వేడుకలు బుధవారం స్కూలు ప్రాంగణంలో నిర్వహించారు. దేశభక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. కరస్పాండెంట్ ఎ.వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అదే విధంగా పాఠశాల వ్యవస్థాపకురాలు, స్ఫూర్తిదాత శివకుమారి పుట్టిన రోజు వేడుకలను వేద మంత్రాల మధ్యన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాదాభివందనం చేసి ఆశీర్వాదం పొందారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీఆర్‌ఎస్‌వీ నేతలు

కేపీహెచ్‌బీకాలనీ: మహిళల చదువుల కోసం పోరాడిన తొలి మహిళామణి సావిత్రిబాయి పూలే అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు సమానత్వం కోసం పాటుపడాలని టీఆర్‌ఎస్‌వీ జేఎన్‌టీయూహెచ్ శాఖ అధ్యక్షుడు ఒడపల్లి మధు సూచించారు. బుధవారం జేఎన్‌టీయూహెచ్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి: జైభీమ్ కూకట్‌పల్లి అంబేడ్కర్ సంఘము అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత సింగూరి పాండు ఆధ్వర్యంలో దయార్‌గూడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతోత్సవం వేడుకలు నిర్వహించారు. అనంతరం మండల ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎం.సరేందర్, మహిళా ఉపాధ్యాయురాలు వి.శివకుమారి, బి.చంద్రరాణిలను సింగూరి పాండు పూర్ణిమ ఘనంగా సత్కరించారు.

ఫతేనగర్‌లో..

బాలానగర్: ఫతేనగర్‌లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ టీమాస్ కన్వీనర్ శ్రీనివాసచారి పాల్గొన్నారు. అదే విధంగా బాలానగర్‌లోని శ్రీశ్రీ నగర్‌లోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


నివాళులర్పిస్తున్న సింగూరి పాండు తదితరులు



నివాళులర్పిస్తున్న శ్రీనివాసచారి తదితరులు

కార్పొరేటర్ విస్తృత పర్యటన


పైపులైను పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ వ్యాప్తంగా కార్పొరేటర్ సబిహా బేగం బుధవారం విస్తృతంగా పర్యటించారు. తులసినగర్‌లో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి యూజీడీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా కాలనీలో సీసీ రోడ్డు లేకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఆమె వెంట సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొమ్మగాని సాంబయ్య గౌడ్, నాయకులు పి.కిషన్ సింగ్, ప్రారం రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు తదితరులు ఉన్నారు.

సఫ్దార్ నగర్‌లో...

గత కొన్ని రోజుల నుంచి మంజీరా వాటర్ ప్రధాన పైపులైను లీకు అవుతుండటంతో తాగునీరు వృథాగా పోతోందని స్థానికులు కార్పొరేటర్ సబిహా బేగం దృష్టికి తీసుకువచ్చారు. లీకవుతున్న పైపులైనుకు మరమ్మతులు చేయించాలని ఆమె అధికారులను కోరారు. ఆమె వెంట సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి సలీమ్, నాయకులు ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జైలు

భాగ్యనగర్‌కాలనీ: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి బుధవారం మియాపూర్ కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించింది. మందుబాబులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కూడా శిక్షలు ఖరారు చేసింది. 30 మంది వాహనదారుల్లో 21 మందికి 38 వేల రూపాయల జరిమానా, ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష, అయిదుగురికి రెండు రోజులు, ఒకరికి మూడు రోజులు, మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష విధించినట్లు కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ సత్తయ్య తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడి మృతి

భాగ్యనగర్‌కాలనీ: అనారోగ్యంతో బాధపడుతూ ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌నగర్‌కు చెందిన సదా సత్తయ్య కుమారుడు సదా కిరణ్ (30) గత కొంతకాలంగా బికెసోఫాక్స్ (పొంగు) వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక స్తోమత లేకపోవటంతో, వ్యాధి తగ్గకపోవటంతో మనస్తాపానికి గురైన కిరణ్ బుధవారం ఉదయం సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవటం చూసి ఇంటిపై కప్పు హుక్‌కు లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన తల్లి లక్ష్మీ కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



బాలానగర్: డివిజన్ పరిధిలోని గీతా నగర్, వినాయక్‌నగర్, సాయినగర్ లలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య బుధవారం పరిశీలించారు. ఇప్పటికే డ్రైనేజీ పైపులైను పనులు పూర్తయ్యాయని వినాయక్‌నగర్, సాయినగర్‌లలో డ్రైనేజీ పైపులైన్ల పనులు పూర్తి చేసి త్వరలో రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. డ్రైనేజీ పనులు పూర్తయిన గీతానగర్, నవజీవన్ నగర్‌లలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆయన వెంట ఏఈ రషీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, వార్డు కమిటీ సభ్యులు వి.సులోచనా రెడ్డి, జె.చంద్రపాల్, ఆర్.శ్రీనివాస్ ముదిరాజ్, బి.నాగేందర్‌గౌడ్ ఉన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

సనత్‌నగర్: బేగంపేట పాటిగడ్డలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్రెడ్ (బేసిక్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం బుధవారం ప్రారంభమైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ. ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బ్రెడ్ సంస్థ ప్రతినిధి శశిభూషణ్ కాబే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రవాస భారతీయుడు డాక్టర్ అశోక్ కాబే ఆర్థిక సహాయంతో పాఠశాలకు ఒక అల్మారా, 649 పుస్తకాలను అందించారు.

గత విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయి పోటీ పరీక్షలు, స్కాలర్‌షిప్ టెస్ట్‌లో ఆరుగురు విద్యార్థులు ఈ పాఠశాల నుంచి ఎంపికైన సందర్భంగా మరింత మంది చిన్నారులకు పుస్తక పరిజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లు వివరించారు. పుస్తక పఠనం వల్ల జ్ఞానాన్ని సముపార్జించాలన్నారు. ఉపాధ్యాయులు రఘు సతీష్‌కుమార్, అశోక్‌కుమార్, విజయ్‌భాస్కర్, సునిల్ పాల్గొన్నారు.

జడ్సీకి శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ కమిషనర్ హరిచందనను వైఎస్సార్ సీపీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ బసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ ఇమామ్ హుస్సేన్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ, నాయకులు అజయ్‌బాబు, నర్సింహా, వంశీకృష్ణ, జనార్దన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, డాక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, హరి పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు చట్టబద్ధతకు కృషి చేయండి


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

సనత్‌నగర్: శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేయాల్సిందిగా టీఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కు వినతిపత్రం చేశారు. టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజుమాదిగ ఆధ్వర్యంలో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం చేస్తామని గత ఎన్నికల సమయంలో మాట ఇచ్చారని ఆయనకు గుర్తు చేశారు. 25 ఏళ్ల ఉద్యమాన్ని గుర్తించి వర్గీకరణకు బీజేపీ అండగా ఉండాలన్నారు. అధ్యక్షుడు గడ్డ యాదయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు పెబ్బె జీవమాదిగ, హైదరాబాద్ అధ్యక్షుడు రాములుమాదిగ, టీఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు నల్ల శివమాదిగ, అనిల్, ఇటుక గోపి, జాన్సన్, ఉషారాణి ఉన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

సనత్‌నగర్: బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎల్‌ఎం) ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో కళాశాలకు చెందిన 175 మంది విద్యార్థినులు పాల్గొనగా 61 మంది ఉద్యోగ అర్హత సాధించారు. ఈ సందర్భంగా క్యాంపస్ డ్రైవ్ ద్వారా విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేసిన టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ శ్రీదేవి, ఫుల్‌టైమ్ మెంటర్స్ వాజిద్, చరిష్మాలను కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.రజని అభినందించారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు



మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు మూసాపేట డివిజన్ వార్డు కమిటీ సభ్యులు స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను ఈ సందర్భంగా కలిశారు.

– ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, స్నేహపురి కాలనీ
(మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)



మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం నగరంలోని ఆయన నివాసంలో హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్ట సొసైటీకి చెందిన పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కోడూరు రాధాకృష్ణారావు, హనుమంతరావు, రామాంజనేయరెడ్డి, టీవీ. సత్యనారాయణ, రమేష్‌బాబు, బోస్‌రెడ్డి, ప్రసాద్ బాబు, సాంబశివరావు ఉన్నారు.

– రాధాకృష్ణారావు, అడ్డగుట్ట సొసైటీ
(హైదర్‌నగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

ఐఎన్‌టీయూసీ డైరీ ఆవిష్కరణ



ఐఎన్‌టీయూసీ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి.భాస్కర్‌రెడ్డి పాల్గొని డైరీని ఆవిష్కరించారు.

– భాస్కర్‌రెడ్డి, ఆల్విన్‌కాలనీ (ఆల్విన్‌కాలనీ డివిజన్ వాట్సప్ గ్రూప్)

శుభాకాంక్షలు



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదర్‌నగర్‌లోని శేరిలింగంపల్లి, బాలానగర్ మైనార్టీస్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, శేఖర్‌బాబును టీఆర్‌ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు ఎంఏ ఖదీర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

– ఎం.ఎ. ఖదీర్, హైదర్‌నగర్
(హైదర్‌నగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

క్యాలెండర్ ఆవిష్కరణ



వివేకానందనగర్ శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ సంక్షేమ సంఘం భవనలో సంఘం అధ్యక్షుడు మురళీగౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెక్రటరి అంజయ్య, ఏకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌ఉన్నారు.

– ఏకాంత్‌గౌడ్, శాంతినగర్
(వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

కేటీఆర్‌కు కృతజ్ఞతలు



మంత్రి కల్వకుంట్ల తారక రామారావును టీఆర్‌ఎస్ కూకట్‌పల్లి సీనియర్ నాయకుడు జనగాం సురేష్‌రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. ఇటీవల జాతీయస్థాయిలో పలు అవార్డులను పొందిన సందర్భంగా మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను ఈ సందర్భంగా కలిశారు.

– జనగాం సురేష్‌రెడ్డి (కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ వాట్సప్ గ్రూప్)

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



హైదర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. టీడీపీ హైదర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

– రంగరాయప్రసాద్, హైదర్‌నగర్
(హైదర్‌నగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

నేడు ఉచిత వైద్య శిబిరం

శ్రీహరినగర్‌లోని వసుంధర ఆసుపత్రిలో గర్భిణులకు ఉచితంగా చికిత్సలు నిర్వహించడమే కాకుండా సలహాలు, సూచనలు ఇస్తామని ఆస్పత్రి ఎండీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు చికిత్సలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు ఫోన్: 040–23815947 9392794321 నంబర్‌లో సంప్రదించగలరు.

ఆపిల్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో మెగా వైద్య పరీక్షలు

కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని ఆపిల్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో నామమాత్రపు రుసుముతో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ వరకు వయోవృద్ధులు, చిన్నారులకు ఉదయం 7.30 నుంచి 11 గంటల వరకు నిపిడ్ ప్రొఫైల్, డయాబెటిక్, ఎస్‌బీఎస్, టీఎల్‌బీఎస్, సీబీటీ, హెచ్‌డీఏ 1, మలమూత్ర, రక్త పరీక్షలు, బీపీ చెకప్ వంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్లచే సలహాలు, సూచనలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు ఫోన్: 9246590009 నెంబర్లో సంప్రదించగలరు.

10న పీఎఫ్ అదాలత్

కూకట్‌పల్లి ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) కార్యాలయం ఆధ్వర్యంలో అదాలత్ నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఈఎస్ సంజీవరావు తెలిపారు. ఈనెల 10వ తేదీన స్థానిక పీఎఫ్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి అదాలత్ ఉంటుందని, ఖాతాదారుల సమస్యలు పరిష్కరించుకోవడమే కాకుండా సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. కూకట్‌పల్లి, మియాపూర్, గచ్చిబౌలి, బీహెచ్‌ఈఎల్, లింగంపల్లి, సనత్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల ఖాతాదారులు హాజరుకావచ్చన్నారు. నేరుగా రాలేని వారు ఫ్యాక్స్ నంబర్ 23156625 ద్వారా పంపవచ్చన్నారు.

కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో కూరగాయల ధరలు



టమాటా 13, వంకాయ 19, బెండకాయ 34, పచ్చిమిరపకాయ 31, బజ్జీ మిర్చి 31, కాకరకాయ 31, బీరకాయ 31, క్యాబేజి 13, ఫ్రెంచిబీన్స్ 38, క్యారెట్ 48, క్యాలీఫ్లవర్ 31, దొండకాయ 28, ఎఫ్.బీన్స్ 38, సీ.బీన్స్ 31, బీట్‌రూట్ 19, క్యాప్సికమ్ 38, బంగాళదుంప 15, కీరా 9, దోస 20, సొరకాయ 15, పొట్లకాయ 11, కందగడ్డ 25, ఉల్లిపొరక 38, ఉల్లిగడ్డ 40, చింతపండు 23, జీ.మ్యాంగో 20, అరటి 8–9, చామ 41, ర్యాడిష్ 3–4, ఎస్.పొటాటో 20, గుమ్మడికాయ 11, నిమ్మ 12–16, మునగ 10–12, జీ.పీస్ 44 ఈ విధంగా ఉన్నాయి.

జాలీగా గోవా ట్రిప్



మూసాపేటకు చెందిన ఇనుగంటి రాజు స్నేహితునితో కలిసి గోవాకు వెళ్లారు. గోవాలో బీచ్‌లో సందడి చేశారు. మిత్రులతో సెల్ఫీ దిగారు.

– ఇనుగంటి రాజు, మూసాపేట
(మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

వాల్వ్ లీకై రోడ్డంతా నీరే...





కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీ కమాన్ వద్ద తాగునీటి పైప్‌లైన్ వాల్వు లీకై నీరు వృథాగా పోతోంది. స్థానికంగా ఉన్న చెత్తాచెదారం వాల్వులో చేరి కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయి. సమస్య అధికంగా ఉత్పన్నం కాకుండానే అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలి.

– శంకర్, సుమిత్రానగర్
(వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

గుంతలకు ప్యాచ్‌వర్క్



మూసాపేట డివిజన్ పరిధిలోని మోతీనగర్, ఈ సేవ వద్ద, కబీర్‌నగర్‌తో పాటు పలు బస్తీలు, కాలనీల్లో ఎత్తులు గుంతలు ఉన్న రోడ్లకు జీహెచ్‌ఎంసీ సిబ్బంది ప్యాచ్ వర్కులను చేపట్టారు. వాటిని వార్డు కమిటీ సభ్యులు ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు దగ్గరుండి పనులను చేయించారు.

– ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, స్నేహపురి కాలనీ
(మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

అల్వాల్: 95539 55674
మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674
మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713



అభివృద్ధి పనులు ప్రారంభం



ఎల్‌బీనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్.బి.నగర్ కాలనీలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులు, భగత్‌సింగ్‌నగర్‌లో రూ.10 లక్షలతో యూజీడీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అన్నారు. ప్రతి కాలనీలో ఓపెన్‌నాలా స్థానంలో యూజీడీ నిర్మాణం చేపడుతామన్నారు. డీఈ నాగేందర్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వినయ్‌గౌడ్, జ్ఞానేశ్వర్, ప్రవీణ్‌గౌడ్, నిరంజన్, గంగాధర్‌కృష్ణ, మీనాకుమారి, శారద, అంజమ్మ పాల్గొన్నారు.

తూకంలో మోసం

వినియోగదారుల బెంబేలు

- పట్టించుకోని తూనికలు కొలతల శాఖ అధికారులు

అల్వాల్: తగ్గింపు ధరలు, ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటూ వినియోగదారులను ఆకట్టుకోవడానికి వ్యాపారులు పలు రకాల ప్రకటనలతో ఆకట్టుకుంటూ మరో వైపు తూనికలు, కొలతలతో వినియోగదారులను సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల తూనికలు కొలతల శాఖ అధికారులు అల్వాల్‌లో నిర్వహించిన తనిఖీలలో వెలుగుచూసిన మోసాలు వినియోగదారులను ఆశ్చర్యానికి గురిచేశాయి.

డిజిటల్ వేయింగ్ మిషన్లలో సైతం అక్రమాలు

గతంలో ఉన్న (కాంటాలు) త్రాసులు లోపభూయిష్టంగా ఉన్నాయని వాటి స్థానంలో ఎలక్ట్రానిక్, డిజిటల్ వేయింగ్ మిషన్‌లు అందుబాటులతోకి వచ్చాయి. దీంతో వినియోగదారులు తాము చెల్లించే సొమ్ముకు సరిపడా సరుకులు వస్తున్నాయని నమ్మకంతో ఉన్నారు. కానీ డిజిటల్ వేయింగ్ మిషన్‌లలో సైతం వ్యాపారులు అవకతవకలకు పాల్పడుతుండడంతో వినియోగదారుల పరిస్థితి అయోమయంగా మారింది. 15 రోజుల క్రితం అల్వాల్‌లోని మాంసాహార దుకాణాలలో జరిపిన తనిఖీలలో కిలోకు 110 గ్రాములు తక్కువ రావడం జరిగింది. దీంతో ఒక కిలో చికెన్‌కు రూ.25, మటన్‌కు రూ.60 వరకు వినియోదారులు మోసపోవాల్సి వస్తుంది. పేరుకు మాత్రం అసలు రేటుకు తగ్గింపు ధరలకు ఇస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నప్పటికి దొడ్డిదారిలో వినియోగదారులను మోసగించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి ఘటనలు మాంసాహార దుకాణాలలో కాకుండా పలు వ్యాపార సంస్థలలో చోటు చేసుకుంటున్నాయి. ఇక వారంతపు సంతలలో తూనికలు కొలతలలో తేడాలు అధికంగా ఉంటున్నాయని వినియోగదారులు అరోపిస్తున్నారు. అధికారుల నిఘా వైఫల్యం తనిఖీలు చేయకపోవడమే కారణమని ఇప్పటి కైనా స్పందించి తనిఖీలను ముమ్మరం చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.


మటన్‌షాపులో తనిఖీలు చేస్తున్న తూనకలు కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్‌రెడ్డి (ఫైల్)

అనుమానం వస్తే ఫిర్యాదు చేయండి..



తూనికలు కొలతలలో వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారని ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే తూనికలు కొలతల శాఖ అధికారులకు 9490165619 వాట్సప్ లేదా ఎస్ఎమ్ఎస్ చేయాలి. తనిఖీలలో వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నాని తేలితే జరిమానా, లైసెన్స్ రద్దుచేసే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు మేడ్చల్ జిల్లాలో గత 8 నెలల నుంచి 280 కేసులు నమోదు చేశాం.

– కరుణాకర్, తూనికలు కొలతల శాఖ అధికారి

తనిఖీలు నిర్వహించాలి..



అధికారులు తరుచుగా తనిఖీలు నిర్వహిస్తే మోసాలు తగ్గే అవకాశం ఉంది. డిజిటల్ తూనికలలోనే ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయి. తక్కువ ధరలు, ఆఫర్‌లు ప్రకటించిన చోట వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి.

–వర్మ, అల్వాల్

న్యూస్ బాక్స్

తైబజార్

మల్కాజిగిరి పరిధిలోని నేరేడ్‌మెట్ జేజేనగర్, పీవీఎన్ కాలనీలలో గురువారం తైబజార్(వారాంతపు సంత) జరుగుతుంది.

వైద్యసేవలు

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రులలో గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, దంతపరీక్షలు నిర్వహిస్తారు. తాత్కాలిక గర్భనిరోధానికి సలహాలు, సూచనలు అందజేస్తారు.

'ఆసరా'వెరిఫికేషన్‌కు సహకరించండి

అల్వాల్: సర్కిల్‌లోని ఆసరా పథకం కింద పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు యాప్రాల్‌లో ఫిజికల్ వెరిఫికేషన్ నిమిత్తం తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, పెన్షన్ బ్యాంక్ పాస్‌బుక్‌ను లబ్ధిదారులు అల్వాల్ కార్యాలయంలో ఫిజికల్ వెరిఫికేషన్ కోసం హాజరు కావాలని అధికారులు తెలిపారు. జనవరి 4 నుంచి 20 లోపు ఫిజికల్ వెరిఫికేషన్ చేసుకోవాలని కోరారు.

సన్మానం


పదోన్నతి పొందిన శంకరయ్యను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మల్కాజిగిరి: సీఐలుగా పదోన్నతి పొందిన ఎస్సైలు శంకరయ్య, మురళిమోహన్, జేమ్స్‌బాబులను బీజేపీ నాయకులు సదానంద్‌గౌడ్, రామకృష్ణ, ధర్మతేజ, వంశీ బుధవారం సన్మానించారు.

నేడు ధనుర్మాస ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి: ధనుర్మాస పూజల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, మేనేజర్ చంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.30 గంటలకి తిరుప్పావై సేవ, తిరుప్పావడ సేవ, సాత్తుమొర అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆకట్టుకుంటున్న చేనేత, హస్తకళల ప్రదర్శన


కొనుగోలుదారుల సందడి

అల్వాల్: చేనేత వస్త్రాలు, హస్తకళలు, గృహాలంకరణ వస్తువులు చిన్న పిల్లల ఆట వస్తువులు అందరికీ అవసరమయ్యే వస్తువులను ఒకే చోట ఏర్పాటు చేసి వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు. అల్వాల్‌లోని సాయి గార్డెన్‌లో కళా సిల్క్ పేరుతో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళల ప్రదర్శనకు స్థానికుల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది. గత నెల 28న ప్రారంభమైన ప్రదర్శన ఈ నెల 15 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

మహిళను వేధించిన వ్యక్తికి రిమాండ్

మల్కాజిగిరి: మహిళను వేధించిన ఘటనలో సురేశ్ అనే వ్యక్తిని మల్కాజిగిరి పోలీసులు రిమాండ్‌కు తరలిలించారు. జేఎల్ఎస్‌నగర్‌కు చెందిన కొతాడి సురేష్ (42) ఇంట్లో మూడు నెలల నుంచి ఓ మహిళ కుటుంబంతో అద్దెకు ఉంది. ఈ నెల 2న అర్ధరాత్రి సురేష్ మద్యం సేవించి మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఘటనపై మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో కేసు నమోదు చేసుకుని సురేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై రమేశ్ తెలిపారు.

తాగునీటి లీకేజీలకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..


పైపులైన్ పనులకు మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

గౌతంనగర్: ఎట్టకేలకు తాగునీటి లీకేజీలకు జలమండలి అధికారులు మరమ్మతులు చేపట్టారు. డివిజన్ పరిధిలోని సాయినగర్ చౌరస్తాలో మంచినీరు సరఫరా అయిన ప్రతిసారి రోడ్డుపై నీరు గంటల తరబడి వృథాగా పారుతుందని 'సాక్షి' గత నెల 30న ''మంచినీటి లీకేజీలను అరికట్టాలి'' అనే శీర్షికతో వార్తను ప్రచురించింది. వార్తకు స్పందించిన జలమండలి అధికారులు బుధవారం సాయినగర్ చౌరస్తాలో పైపులైన్‌లకు మరమ్మతులు చేపట్టారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సాక్షి దినపత్రికకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

దళితులపై దాడి హేయమైన చర్య



సైనిక్‌పురి అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీఆర్పీఎస్ నాయకులు

నేరేడ్‌మెట్: దళితులపై దాడి చేయడం హేయమైన చర్య అని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ (ఎస్సీఆర్‌పీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల అశోక్‌కుమార్ విమర్శించారు. బుధవారం భీమ్‌కోలేగావ్‌లో దళితులపై దాడిని నిరసిస్తూ డివిజన్ పరిధిలోని సైనిక్‌పురి అంబేడ్కర్ విగ్రహం వద్ద దాడిలో మృతి చెందిన రాహుల్ ఫతంగల్‌కు నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధ్యులపై చర్యలకు డిమాండ్ చేశారు. నాయకులు నాగేశ్వర్ రావు, ముకుంద్, ధరణ్, యోగేష్, ప్రతాప్, శ్యామ్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి


మల్కాజిగిరి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న విద్యార్థి


నేరేడ్‌మెట్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

మల్కాజిగిరి: తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. నేరేడ్‌మెట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మల్కాజిగిరి అధ్యక్షుడు రామేశ్వర్‌గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు ఆశారాణి, శ్రీలత, విమల, బాలాజీ, శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు. మల్కాజిగిరి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ''చదువు యొక్క ప్రాముఖ్యత–సమాజంలో స్త్రీల పాత్ర'' పై మండల వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. జిల్లా, మండల నాయకులు ప్రసన్న, బాలాజీ, శివకుమార్, విద్యాసాగర్, దేవిజానాయక్, వనం భాస్కర్, తిరుపతయ్య, కనక దుర్గ, మూర్తి పాల్గొన్నారు.

మహా పడిపూజ


పూజలో పాల్గొన్న నందికంటి శ్రీధర్

అల్వాల్: మచ్చ బొల్లారంలో శేఖర్ స్వామి నివాసంలో నిర్విహించిన అయ్యప్ప మహాపడిపూజలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గౌతంనగర్: అయ్యప్ప నామస్మరణలతో మల్లికార్జుననగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గ్రౌండ్ మార్మోగింది. గ్రౌండ్ ప్రాంగణంలో బుధవారం రమేశ్ గురు స్వామి ఆధ్వర్యంలో 20వ అయ్యప్ప మహాపడిపూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం జరిగింది.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

అల్వాల్: ఎమ్మార్‌పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అరెస్ట్‌ను నిరసిస్తు అల్వాల్ ఈ సేవ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వం మాదిగ పోరాటం పట్ల అణచివేత వైఖరి అలంబిస్తుందన్నారు.

5న బీజేపీ కార్యాలయం ముట్టడి

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఈ నెల 5న రాష్ట్ర బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఏఐఎస్‌ఎఫ్ నాయకులు కాంపల్లి శ్రీనివాస్, రెహమాన్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

దొంగతనానికి విఫల యత్నం

పోతూ పోతూ సీసీ కెమెరాకు టాటా చెప్పిన దొంగ


దొంగతనానికి వచ్చిన యువకుడి చిత్రం

మల్కాజిగిరి: చెడ్డీ గ్యాంగ్ స్టైల్‌లో అర్ధరాత్రి దొంగతనం చేయడానికి ప్రయత్నించి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు విఫలమయ్యారు. ఈ ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపాల్‌నగర్‌లో జరిగింది. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ యాదయ్య కథనం ప్రకారం.. గోపాల్‌నగర్‌లో నివాసముంటున్న డాక్టర్ కె.రామ్మోహన్ మొయినాబాద్‌లోని భాస్కర మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన భార్య హిమబిందు కింగ్‌కోఠిలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యురాలిగా పనిచేస్తోంది. మంగళవారం అర్ధరాత్రి వారు ఉంటున్న డ్యూప్లెక్స్ హౌజ్ వద్దకు గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు చేరుకున్నారు. వారిలో ఇద్దరు కింద కాపలా ఉండగా ఒకరు ఇంటి మొదటి అంతస్తుకు వచ్చి తలుపు తట్టాడు. ఎంత సేపటికి రాకపోవడంతో ముగ్గురు తిరిగి వెళ్లిపోయారు. ఇందులో ఒక దొంగ పోతూ పోతూ సీసీ కెమెరాకు టాటా చెప్పి వెళ్లాడు. హిమబిందు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి గురించి సమాచారం తెలిసిన వారు 8331013243 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి


సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం నాయకులు


నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

గౌతంనగర్: ముదిరాజ్ కులస్థులు ఐక్యమత్యంతో ఉంటూ సమస్య పరిష్కానికి పాటుపడాలని పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలన్నారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలన్నారు. అనంతరం మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వీకే. మహేష్, నర్సింగ్‌రావు, పిట్ల మోహన్ రాజ్, ఎస్.రాంచందర్, సత్యనారాయణ, మల్లన్న, యాదగిరి, శోభన్‌బాబు, నర్సింగ్, రాందాస్ సంతోష్, కృష్ణ, లక్ష్మీనారాయణ, వెంకట్, గణేష్, శ్రీనివాస్, వాసు, గోపాల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

స్కాలర్స్ ఫోరం ఆవిర్భావం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో స్కాలర్స్ ఫోరం ఆవిర్భవించింది. బుధవారం జరిగిన కార్యక్రమంలో వీసీ ప్రొ.రాంచంద్రం ఫోరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎకనమిక్స్ హెడ్ ప్రొ. వాసుదేవచారి నేతృత్వంలో ఫోరం పని చేయనుంది. ఓయూ వీసీ రూ.100 చెల్లించి ఫోరంలో తొలి సభ్యునిగా చేరారు. శంకర్, రంజిత్, జగన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారుల పర్యటన

మౌలాలి: ముంపుకు కారణమవుతున్న నాలాలను గుర్తించి తొలగించే కార్యక్రమంలో భాగంగా ఇటీవల జీహెచ్‌ఎంసీ అధికారులు చేపట్టిన చర్యలు వేగవంతం అయ్యాయి. మౌలాలి డివిజన్‌లోని ద్వారకామయి కాలనీలో బుధవారం జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యటించి నాలా ఆక్రమణలను పరిశీలించారు. సర్వే పూర్తి అయిన అనంతరం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆస్పత్రి ప్రహరీ నిర్మాణానికి చర్యలు

లాలాపేట: లాలాపేట ఆస్పత్రి ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి పేర్కొన్నారు. లాలాపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రానికి ఒక వైపు ప్రహరీ లేకపోవడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సిబ్బంది, ఉద్యోగుల అభ్యర్థన మేరకు బుధవారం కార్పొరేటర్ ఆస్పత్రిని సందర్శించారు. ప్రహరీని పరిశీలించారు. మంత్రి పద్మారావు దృష్టికి, సంబంధిత అధికారులతో మాట్లాడి గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వెంట స్థానిక నాయకులు హరి, నాగేశ్వర్ రావు, సునీల్, మహేశ్, సంతోష్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

ఎస్టీల ఐక్యతకు కృషి


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ నెహ్రూనాయక్

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో ఎస్టీల ఐక్యతకు కృషి చేస్తూ 12 శాతం రిజర్వేషన్లకై పోరాడుదామని తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం (టీజీవీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూనాయక్ పేర్కొన్నారు. ఈనెల 5న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగే టీజీవీఎస్ 11వ వార్షికోత్సవ మహాసభల వాల్ పోస్టర్‌ను బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆవిష్కరించారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్ ఎస్టీల అభ్యున్నతికి కూడా కృషిచేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మధునాయక్, రవినాయక్, సురేష్‌నాయక్, చంద్రునాయక్, బాలునాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓయూకు చేరిన రజకుల మహా పాదయాత్ర


మాట్లాడుతున్న చాకలి ఎస్సీ సాధన సమితి కన్వీనర్ శ్రీలక్ష్మి

ఉస్మానియా యూనివర్సిటీ: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మీ గత ఏడాది జూలై 2న భద్రాచలం నుంచి చేపట్టిన మహాపాదయాత్ర బుధవారం ఓయూకు చేరుకుంది. శ్రీలక్ష్మీ బృందానికి ఆర్ట్స్ కళాశాల ఎదుట రజక విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీలక్ష్మి మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 7న సరూర్‌నగర్‌లో జరిగే చాకలి పోరు గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఎంబీసీ, డీఎన్‌టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దత్తాత్రేయ, శ్రీనివాస్, పోశెట్టి, వెంకటప్పయ్య, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్: భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. బీఎంఎస్ అధ్యక్షుడు కె.శంకర్, నార్త్‌జోన్ కార్యదర్శి కొడారి రాజుతోపాటు యూనియన్ నాయకులు హన్మంతు, ప్రకాశ్, ఎల్లయ్య, సాయిబాబా, జంగయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
మేడ్చల్: 98491 37477
మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565
ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133
శామీర్‌పేట్: 96669 22234
జవహర్‌నగర్: 97053 47206



గ్రంథాలయాల అభివృద్ధికి కృషి



గ్రంథాలయంలో స్థానిక నాయకులు, గ్రంథపాలకుడితో మాట్లాడుతున్న భాస్కర్ యాదవ్

కీసర: కీసర గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కీసర గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాల్లో పాఠకుల సౌకర్యార్థం అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రంథాలయంలో నెలకొన్న పలు సమస్యలను గ్రంథపాలకుడు మల్లయ్య ఆయన వివరించారు. అదనపు అంతస్తు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బండారు రమాదేవి, ఎంపీపీ సుజాత, సర్పంచ్ గణేష్, ఎంపీటీసీ సభ్యులు జంగయ్యయాదవ్, రమేష్‌గుప్తా, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోర రవికాంత్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వృథాగా ప్రభుత్వ భవనాలు

- మండలంలో ఖాళీగా దర్శనమిస్తున్న కమ్యూనిటీహాళ్లు
- కొన్ని అసంపూర్తిగా ఉంటే.. మరికొన్ని శిథిలావస్థలో



శిథిలావస్థలో కీసర ఎస్సీ కమ్యూనిటీహాల్



చీర్యాల గ్రామంలో...



ధర్మారం గ్రామంలో....



చీర్యాల గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న సామూహిక దుకాణ సముదాయ భవనం

కీసర: మండలంలోని గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం లక్షలాది రూపాయలను వెచ్చించి కమ్యూనిటీహాళ్లను నిర్మించారు. భవనాలు నిరుపయోగంగా మారిపోయాయి. గతంలో ఈ కమ్యూనిటీహాళ్లల్లో కొన్నేళ్ల పాటు గ్రంథాలయాలుగా, అంగన్‌వాడీ కేంద్రాలుగా వినియోగించేవారు. కొన్నేళ్ల క్రితం శిథిలావస్థకు చేరుకున్న కొన్ని భవనాలకు మరమ్మతులు చేయించారు. మరికొన్ని కమ్యూనిటీహాళ్లు శిథిలావస్థలోనే ఉన్నాయి. కానీ కొన్నింటికి మరమ్మతులు చేపట్టినా నేటికీ అవి ఖాళీగా దర్శనమిస్తున్నాయి. తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మారం గ్రామంలో కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.8లక్షల జెడ్పీ నిధులు వచ్చాయి. కానీ ఆ భవనాన్ని అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు.

వీటి పరిస్థితీ అంతే...

చీర్యాల, నాగారం, భోగారం, రాంపల్లి దాయర, రాంపల్లి గ్రామాల్లో మహిళల కోసం నిర్మించిన డ్వాక్రా భవనాలు సైతం నిరుపయోగంగా తయారయ్యాయి. అదే విధంగా భోగారం, అంకిరెడ్డిపల్లి, కీసరగుట్టలో నిర్మించిన బస్ షెల్టర్లు కూడా నిరుపయోగంగా ఉన్నాయి. గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు నిర్మించిన పైకా భవనాలు సైతం ఖాళీగా దర్శనమిస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న భవనాలను నిర్మించాలని, అదే విధంగా ఖాళీగా ఉన్న భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



ప్రస్తుతం అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ భవనాలు నిరుపయోగంగా తయారయ్యాయి.లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలను వినియోగంలోకి తీసుకురావాలి. శిథిలావస్థలో ఉన్న భవనాలకు మరమ్మతులు చేపట్టాలి. -జిల్లాల తిరుమల్‌రెడ్డి, చీర్యాల,

నిధుల మంజూరు కోసం విన్నవించాం



కీసర కమ్యూనిటీహాల్ మరమ్మతు పనుల కోసం నిధులు మంజూరు చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డికి వినతి పత్రం అందజేశాం. నిధులు మంజూరు కాగానే పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తాం. -చినింగని గణేష్, కీసర సర్పంచ్,

అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేస్తాం



అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తాం. నిధులు మంజూరైన వెంటనే భవనాలను పూర్తిగా నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తాం. -ఎంపీడీఓ వినయ్‌కుమార్,

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ మేడిపల్లిలో గురువారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

108 వాహనంలోనే ప్రసవం

శామీర్‌పేట్: లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సుష్మకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో తరలిస్తుండగా వాహనంలోనే ఆడశిశువుకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డలను శామీర్‌పేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ మాధవి

మేడ్చల్: గౌడవెల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ మాధవి రాజు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ స్వామి, వార్డు సభ్యులు రమణారెడ్డి, విష్ణు, శ్రీనివాస్, సింహాలు, సహదేవ్, నర్సింగ్‌రావు, పంచాయతీ కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా తటాకం రమేశ్



కీసర: జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్‌గా తటాకం రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేశారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నర్సింహమూర్తి తెలిపారు. ఈనెల 6వ తేదిన ఆలయ చైర్మన్‌గా ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

ఉచిత వైద్య శిబిరం



మందులు అందజేస్తున్న ఎంపీపీ బండారి శ్రీనివాస్, వైస్‌ఎంపీపీ

ఘట్‌కేసర్: కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని కొర్రెముల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ బండారి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గ్యార లక్ష్మయ్య, జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, సర్పంచ్ నాగరాజు, గొంగళ్ళస్వామి, భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాగార్జున, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్: యువజన సంఘాలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుండాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నోజిగూడ శ్రీగాయత్రీపీఠంలో సూర్య యూత్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీగాయత్రీపీఠాధిపతి తత్వనందరుషి, తహసీల్దార్లు రాజేశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో చైర్మన్ గొంగళ్లస్వామి, సీఐ ప్రకాష్, ఉపసర్పంచ్ ఆకిటిబాల్‌రెడ్డిపాల్గొన్నారు.

అసైన్డ్ భూమిని పేదలకు ఇవ్వాలి

కీసరటౌన్: దుండిగల్–గండిమైసమ్మ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 453, 454లోని భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారి నుంచి విడిపించి పేదలకు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. 1973–74లో అప్పటి ప్రభుత్వం 453, 454లో 230 మంది పేదలకు 1.20 ఎకరాల చొప్పున భూమిని కేటాయించిందని తెలిపారు. అయితే 23 ఏళ్ల తర్వాత 1996–97 ప్రభుత్వ రికార్డుల్లో మార్పులు జరిగాయన్నారు. అందులో 12 మంది లావని పట్టాలు పొందారని తెలిపారు. ఆ తర్వాత అందులో దుండిగల్ గ్రామ పేద ప్రజలకు 60 గజాల చొప్పున పట్టాలు పంపిణీ చేసినా, పొజిషన్ చూపించలేదన్నారు. దీంతో సదరు భూమిని అక్రమార్కులు తమ పేరున రికార్డుల్లో నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. దీనిని రద్దు చేసి సదరు భూమిని తిరిగి పేద ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డి.విజ్ఞేశ్వర్, వేణుగోపాల్, శ్రీధర్ కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

సావిత్రిబాయి సేవలు మరువలేనివి



సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి



ఘట్‌కేసర్‌టౌన్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మేడ్చల్ పట్టణంలో...

కీసర: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కీసర మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని బుధవారం మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ... మహిళల విద్యాభివృద్ధికి ఆమె ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇకపై ప్రతిఏటా సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రమేష్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఎంపీపీ సుజాత, జెడ్పీటీసీ రమాదేవి, ఎంపీడీఓ వినయ్‌కుమార్, సర్పంచ్ గణేష్, వైస్‌ఎంపీపీ స్వప్న వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌టౌన్: సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘట్‌కేసర్ పట్టణంలోని టీమాస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు కూసపాటి పద్మారావు, టీమాస్ జిల్లా నాయకురాలు సబిత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... భర్త సహకారంతో ఇంట్లోనే చదువుకుని, బాల్య వివాహాలు, సతి సహగమనానికి వ్యతిరేక పోరాటం, వితంతు పునర్‌వివాహం కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావ్, లక్ష్మారెడ్డి, శ్రీరాములు, నాగరాజు, శోభన్‌బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్: సావిత్రిబాయి జయంతిని వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా పాఠశాలల్లో ఆమె జయంతిని నిర్వహించారు.

వాటర్ ప్లాంటును ప్రారంభించిన ఎమ్మెల్యే



వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కీసర: బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ ప్రజలకు సురక్షితమైన మినరల్ వాటర్‌ను అందించేందుకు ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమని మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాంపల్లి దాయర గ్రామంలోని జేఎన్‌ఎన్‌ఎంయూఆర్ కాలనీలో బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, జెడ్పీటీసీ రమాదేవి, సర్పంచ్ గంగి మల్లేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి



మూడుచింతలపల్లిలో పర్యటిస్తున్న ఈఓపీఆర్‌డీ మలిఖార్జున్

శామీర్‌పేట్: ఆస్తి పన్నులు చెల్లించి అందరూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని శామీర్‌పేట మండల ఈఓపీఆర్‌డీ మల్లిఖార్జున్ అన్నారు. మండలంలోని లాల్‌గాడి మలక్‌పేట్, జగన్‌గూడ, కేశవరం, మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. 100 శాతం ఆస్తి పన్నులు వసూలు చేయాలని గ్రామ కార్యదర్శులకు ఆయన సూచించారు. పన్నులు వసూలు చేయడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనుమతి లేని వసతి గృహంపై చర్యలు తీసుకోండి

ఘట్‌కేసర్‌టౌన్: విద్యాశాఖ అనుమతి లేకండా విద్యార్థుల వసతి గృహాన్ని నిర్వహిస్తున్న జీసవ్ వే ఇంటర్‌నేషనల్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజీవ్ గృహకల్పకు చెందిన సారగండ్ల రమేష్‌కుమార్‌ముదిరాజ్ బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. విద్యాభ్యాసాన్ని గాలికొదిలేసి మత మార్పిడికి పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. వసతి గృహంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



కోదండరాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న మేడ్చల్ జిల్లా జేఏసీ నాయకులు

జవహర్‌నగర్: తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంను బుధవారం మేడ్చల్ జిల్లా జేఏసీ చైర్మన్ చీమ శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గ చైర్మన్ మేడ రవిమాదిగ, జేఏసీ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు

ఘట్‌కేసర్: ఇంటిని కొనుగోలు చేసి బకాయి పడ్డ డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని తార్నాకకు చెందిన ఎండీ అజీమ్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో సిలికాన్ సిటీలో గృహాలు నిర్మించి విక్రయాలు చేస్తున్నాడు. సారంగపాణి ఒక ఇంటిని అజీమ్ నుంచి కొనుగోలు చేశాడు. ఇంటి విలువ రూ.32,25,000 ఉండగా సారంగపాణి రూ.29,90,954లను చెల్లించాడు. మిగితా డబ్బులు ఇవ్వాలని అజీమ్ సారంగపాణిని కోరడంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అంతేగాకుండా కాలనీలో పనిచేసే అజీమ్‌కు చెందిన సూపర్‌వైజర్ సుధాకర్, వేణులను బెదిరిస్తున్నారని అజీమ్ కోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు రీఫర్ ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రామసభల్లో సమస్యలపై గళమెత్తిన ప్రజలు

పెంచిన పన్నులను తగ్గించాలని నాగారం గ్రామస్తుల డిమాండ్



నాగారంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తులు



పోచారంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్

కీసర: గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం మండలంలోని నాగారం, రాంపల్లిదాయర, తిమ్మాయిపల్లి, భోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం ఆయా గ్రామాల పంచాయతీ పాలకులు, అధికారులు గ్రామసభలను నిర్వహించారు. నాగారం గ్రామంలో సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ఈ ఏడాది ఒక్కసారిగా 300శాతం మేర ఇంటి పన్నులను పెంచి చెల్లించాలని నోటీసులు పంపడంపై మండిపడ్డారు. దీంతో గ్రామ సభలో పెంచిన పన్నులను తగ్గించాలని తీర్మాణించారు. గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కౌకుట్ల చంద్రారెడ్డి, రాజలింగం, గంగి మల్లేష్, మానస, పండుగ రాజమణి, గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు, వివిధ పార్టీల నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తాం

ఘట్‌కేసర్: మండలంలోని పోచారంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలోని లక్ష్మీనరసింహకాలనీలో ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీని నిర్మించి బోరు వేయనున్నట్లు తెలిపారు. గ్రామంలోని సర్వేనంబర్.62లో వ్యాయామశాలను నిర్మిస్తామన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఆకటి బాల్‌రెడ్డి, గ్రామకార్యదర్శి శ్రవన్‌కుమార్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొండల్‌రెడ్డి, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీస్ నాయకులు

ఘట్‌కేసర్‌టౌన్: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాన్చుడి ధోరణిని అవలంభిస్తూ మాదిగల అభివృద్ధిని అణచి వేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఏనుతుల నాగేష్‌మాదిగ అన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ చేపడుతున్న నిరసనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసి మాదిగలకు న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యలయంలో వినతి పత్రం అందజేశారు.

మేడ్చల్: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ మాదిగ జేఏసీ ఇన్‌చార్జీ గణేశ్ తెలిపారు. 6వ తేదిన జిల్లాలో దీక్షలు, 7వ తేదిన తహసీల్దార్ కార్యాలయల వద్ద దీక్షలు, 8వ తేదిన నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఊరెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్ల

జవహర్‌నగర్: దమ్మాయిగూడలోని ప్రగతినగర్‌లో నివసించే ఉపేందర్‌గౌడ్ డిసెంబర్ 29న జనగామలోని నవాబుపేటకు కుటుంబ సభ్యులతో వెళ్లారు. తిరిగి బుధవారం ఇంటికి వచ్చి చూసే సరికి తలుపులకు వేసిన తాళాలు విరగొట్టి ఉన్నాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రెండున్నర తులాల బంగారం, 40 తులాల వెండి ఆభరణాలను అపహరించుకుపోయినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని జవహర్‌నగర్ పీఎస్ క్రైమ్ ఎస్సై నేతాజీ తెలిపారు.





బాడ్మింటన్ సీనియర్ డబుల్ విజేత బేగంపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు



విజేత భవధీర్ ,శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాల (జూనియర్ బాలురు సింగిల్స్)

జిల్లాలో 1626 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు



కీసర మండలం యాద్గార్‌పల్లిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

- మంజూరైన ఇళ్లు 18,800 ... అనుమతి లభించినవి 7978
- ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులు 1.24 లక్షలు

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంపై జిల్లా అధికారయంత్రాంగం దృష్టి సారిస్తున్నది. అర్బన్, సెమీ అర్బన్‌గా అభివృద్ధి చెందుతున్న మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో మూడేళ్ల వ్యవధిలో ఇళ్ల కోసం 1.24 లక్షల మంది నిరుపేదలు దరఖాస్తులు పెట్టుకోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో సొంతింటి కలను నేరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం జిల్లాకు రూ.500 కోట్లతో రూ18,800 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేసింది. ఇందులో పరిపాలన అనుమతి మాత్రం 7978 ఇళ్లకు లభించగా, ఇప్పటి వరకు జిల్లాలోని పది ప్రాంతాల్లో 1626 ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు రూ. 87.75 కోట్ల నిధులు విడుదల కాగా, వివిధ దశల్లో నిర్మాణ పనులు సాగుతున్నాయి. జిల్లాలో శామీర్‌పేట మండలం యాడారంలో 30 ఇళ్లు, శామీర్‌పేటలో 272 ఇళ్లు (జీప్లస్‌వన్), ఉప్పరపల్లిలో 20, తుర్కపల్లిలో 40 ఇళ్లు నిర్మాణాల్లో ఉన్నట్లు అధికారవర్గాలు పేర్కొంటున్నాయి.

అదేవిధంగా మేడ్చల్ మండలంలోని కిష్టాపూర్‌లో 80 (జీప్లస్ వన్),సోమారంలో30 ఇళ్లు, కీసర మండలంలోని కీసరలో 60 (జీప్లస్ వన్)ఇళ్లు, యాద్గార్‌పల్లిలో 40, చీర్యాలలో 40 ఇళ్లు ఉన్నాయి. మేడిపల్లి మండలంలోని చెంగిచర్లలో 40 ఇళ్లు.బోడుప్పల్‌లో 74, పీర్జాదిగూడలో 74, పర్వతాపూర్లో 40.ప్రతాప్ సింగారంలో 60, ఘట్కేసర్ మండలంలోని వెంకటాపూర్‌లో 50 ఇళ్లు, ఎదులాబాద్‌లో 50 ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇదే మండలం పరిధిలో మరో గ్రామానికి కూడా 50 ఇళ్ల నిర్మాణాలు సాగుతున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దోమ్మర పోచంపల్లిలో 400 (జీప్లస్)ఇళ్లు , ఉప్పల్ నియోజకవర్గానికి 174 (జీప్లస్) ఇళ్లు నిర్మాణంలో ఉన్నట్లు తెలుస్తున్నది.

హోరాహోరీగా బ్యాడ్మింటన్ పోటీలు

ఘట్‌కేసర్: 'సాక్షిఎరీనా యూత్‌ఫెస్ట్' క్రీడాపోటీలకు విశేష స్పందన లభిస్తోంది. వివిధ జిల్లాల కు చెందిన కళాశాలలు, యూనివ ర్సిటీ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా, ఘట్‌కేసర్ మండలం, వెంకటాపూర్ లోని సీవీఎస్ఆర్ విద్యాసంస్థల్లో మంగళవారం బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. బాలురు, బాలికలకు సీనియర్ డబుల్, సీనియర్ సింగ ల్, జూనియర్ డబుల్, జూనియ ర్ సింగల్ పోటీలను నిర్వహించారు. దాదా పు 150 జట్లు పోటీల్లో పాల్గొన్నారు. బాలికల డబుల్ జూనియర్ బాడ్మింటన్ పోటీల్లో ఎల్‌బీనగర్‌లోని త్రివేణి జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది. డబుల్ సీనియర్ పోటీల్లో బేగంపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వీ.లక్ష్మీ, టీ.స్వప్న గెలుపొందారు. బాలికల సింగల్ జూనియర్ బాడ్మింటన్ పోటీల్లో నిజమాబాద్ జిల్లా కాకతీయ కళాశాలకు చెంది న విద్యార్థిని అతిథి అక్బరీ విజయం సాధించింది. సీనియర్ సింగల్స్ పోటీల్లో గీతం యూనివర్సిటీకి చెందిన అలేఖ్య, బేగంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన లక్ష్మీపై విజయం సాధించారు. బాలుర జూనియర్ డబుల్ బాడ్మింటన్ పోటీల్లో సంస్కృతి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు గెలుపొందారు. జూనియర్ సింగల్‌లో శ్రీగాయత్రీ జూనియర్ కళాశాలకు చెందిన భవదీర్ గెలుపొందాడు.



జూనియర్ బాలురు డబుల్‌లో విజయం సాధించిన సంస్కృతి కళాశాల జట్టు

ప్రతిభ వెలుగులోకి వస్తుంది



ఇలాంటి క్రీడా పోటీల ద్వారా మాలో ఉన్న ప్రతిభ వెలుగులోనికి వస్తుంది. అనేక మంది ఆడుతున్న తీరు, వారిలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రత్యక్షంగా చూడడానికి అవకాశం కలుగుతుంది.మాలోని నైపుణ్యంపై అవగాహన వస్తుంది.

– అలేఖ్య, గీతం యూనివర్సిటీ

స్నేహ భావం పెంపొందుతుంది



ఇలాంటి పోటీల వల్ల విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు పెరుగుతాయి. ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.క్రీడాకారుల మధ్య పరస్పర అవగాహన కలు గుతుంది. సాక్షి ఏరీనా యూత్ ఫెస్ట్ క్రీడా పోటీలతో పలు రంగాలకు చెందిన క్రీడాకారులకు మంచి వేదికను ఏర్పాటు చేశారు

– నవీన్, సీవీఎస్ఆర్ కళాశాల బాడ్మింటన్,క్రీడాకారుడు

అభినందనీయం



క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషకరం.అనేక కళాశాలలు, యూనివర్సిటీలు, పలు జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల ద్వారా మాలో ఉన్న లోపాలు తెలుస్తా యి.వాటిని సరిదిద్దుకుందుకు అవకాశం ఏర్పడింది.

– రాజేష్, బాడ్మింటన్ క్రీడాకారుడు

నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లకు నోటీసులు



సంక్షేమ పథకాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

కీసరటౌన్: ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణం చేపట్టని కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని, జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నిబంధనలు పాటించకుండా ఇళ్ళ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయటమే కాకుండా జరిమానా కూడా విధించాలని కలెక్టర్ ఆదేశించారు.

హరితహారంపై సమీక్షిస్తూ, లక్ష్యాలను సాధించేందుకు సమాయత్తం కావాలన్నారు. రోడ్ల ఆక్రమణలను తొలగించి హరిత మయం చేయాలన్నారు. ఈ నెలాఖరుకల్లా అన్ని పనులు పూర్తి చేపించి, ట్రయల్ రన్ నిర్వహించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారిని ఆదేశించారు. సమావేశంలో డీపీఓ సురేష్‌కుమార్,డీఆర్డీవో కౌటిల్య, సీపీవో సౌమ్య,వైద్యారోగ్య శాఖ అధికారి దాస్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయించండి



కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎంపీ మల్లారెడ్డి

కంటోన్మెంట్: మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ను స్థానిక ఎంపీ చామకూర మల్లారెడ్డి కోరారు. బుధవారం ఢిల్లీలో ఆమె కార్యాలయంలో మంత్రిని కలిసిన ఎంపీ వినతి పత్రాన్ని అందజేశారు. ఇదే అంశంపై మంగళవారం ఆయన పార్లమెంటులోనూ ప్రస్తావించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయనగరంలో జిల్లా కోరు కొండ, చిత్తూరు జిల్లా కలికిరిలో రెండు సైనిక పాఠశాలలు ఉండేవని రాష్ట్ర విభ జనలో అవి ఏపీలోకి వెళ్లిపోయాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క సైనిక్ స్కూల్ కూడా లేకపోవడబంతో తెలంగాణ విద్యార్థులు సైనిక్ స్కూల్‌లో చదువుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమిలో చేరేందుకు సైనిక్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైనిక్ స్కూల్ ఎం తో దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఇటీవల మల్కాజ్‌గిరి పార్లమెంటు పరిధిలోని సమస్యలను ప్రస్తావించాలని విద్యార్థులను కోరగా సీఎంఆర్ పాఠశాలకు చెందిన సీహెచ్‌వీఎస్డీ కల్యాణ్‌రామ్ అనే విద్యార్థి ఈ ప్రశ్నను పార్లమెంటులో ప్రస్తావించాలని తన దృష్టికి తెచ్చినట్లు ఎంపీ గుర్తు చేశారు.

పట్టా భూములు పోకుండా చూడాలి



కలెక్టరేట్ ఎదుట 'బొమ్మరాసిపేట'రైతుల ఆందోళన

కీసరటౌన్: కేశవాపూర్‌లో కొత్తగా నిర్మించతలపెట్టిన రిజర్వాయర్ కింద రైతులకు చెందిన పట్టా భూములు పోకుండా చూడాలని కోరుతూ, ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న బొమ్మరాసిపేట్ గ్రామ రైతులు నిరసన తెలిపారు. ప్రభుత్వ భూముల్లోలైనా ప్రాజెక్టును నిర్మించాలి లేదా ప్రాజెక్టు సామర్థ్యాన్నైనా తగ్గించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై, జిల్లా కలెక్టర్ ఎంవి.రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో తాళ్ల నర్సింహ్మారెడ్డి, రవి కిరన్‌రెడ్డి,కావళి శంకర్, లక్ష్మి,బిక్షపతిరెడ్డిలున్నారు.

ఆటలతో ఆరోగ్యం

కీసరటౌన్: ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఉత్సాహంగా పనిచేసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ 'బి–బ్లాక్' ఆవరణలో టీఎన్జీవో సంఘం ఏర్పాటు చేసిన షటిల్– బ్యాట్‌మెంటన్ కోర్టును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రోజు ఒక గంటపాటు ఆటలు ఆడితే ఎంతో ఆరోగ్యకరంగా ఉంటుందని ఉద్యోగులకు సూచించారు. పోటీలకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా 'కలెక్టర్ ట్రోఫీ' గా నామకరణం చేయాలన్నారు.

'కీసర–హయత్‌నగర్' బస్సు ప్రారంభం:

హయత్‌నగర్ నుంచి కీసర'కు వచ్చే ఆర్టీసీ బస్సును కలెక్టర్ ప్రారంభించారు. హయత్‌నగర్ తదితర దూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వచ్చే ఉద్యోగులకు ఈ బస్సు ఎంతగానో సౌకర్యవంతగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు రవిప్రకాష్, కార్యదర్శి సంజీవరెడ్డి, అధికారులు దాస్యానాయక్, బాలయ్య, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కుత్బుల్లాపూర్:	97053 47192
జగద్గిరిగుట్ట:	95530 22224
సుభాష్‌నగర్:	79893 83158
దుండిగల్:	93908 40390
సూరారం:	98493 50144
గాజులరామారం:	99516 16081
చింతల్:	98666 59286
జీడిమెట్ల:	99085 05819
రంగారెడ్డినగర్:	98666 59286
నిజాంపేట్:	97053 48167



ఓటర్ల గల్లంతుపై కాంగ్రెస్ కన్నెర్ర

- సర్కిల్ కార్యాలయం ముట్టడి
- అధికారుల తీరుపై మాజీ ఎమ్మెల్యే కూన ఆగ్రహం

కుత్బుల్లాపూర్: అనుభవం లేని వ్యక్తులతో ఇష్టానుసారంగా సర్వే నిర్వహించి కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజల ఓట్లను తొలగించడం ఎంతవరకు సమంజసమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయానికి కార్యకర్తలతో పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటర్ల తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఏకంగా మూడు లక్షల ఓట్లను తొలగించడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తల ఓట్లనే తొలగించడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామని, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు విశ్రమించేదిలేదన్నారు.



సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అనంతరం ఎన్నికల అధికారి, కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ సుధాంశ్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి యూత్ అధ్యక్షుడు బండి శ్యాంగౌడ్, గుబ్బల లక్ష్మీనారాయణ, భాస్కర్‌గౌడ్, అవిజె జేమ్స్, రాజేందర్‌రెడ్డి, ఇందుకూరి సూర్యప్రభ, ఆర్.లక్ష్మి, సుంకరి సాయిప్రతాప్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆసరా పింఛన్ల రీ వెరిఫికేషన్

కుత్బుల్లాపూర్: ఆసర పింఛన్ లబ్ధిదారులను గురువారం నుంచి రీ వెరిఫికేషన్ చేస్తున్నట్లు కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు సుధాంశ్, విజయ్ కుమార్ ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆధార్ కార్డులో ఉన్న చిరునామాలో అందుబాటులో ఉండాలని, ఓటర్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డులు దగ్గర ఉంచుకోవాలని, ఎవరైనా సంబంధిత చిరునామాల్లో లేకుండా వారిపేర్లు తొలగిస్తామన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం

సర్పంచ్ కొమ్ము మంగమ్మ

దుండిగల్: గ్రామ పంచాయతి పాలక వర్గం, గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళతామని బౌరంపేట సర్పంచ్ కొమ్ము మంగమ్మ అన్నారు. బౌరంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రస్తుతం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు గ్రామంలోని పలు బస్తీలు, వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని పలువురు వార్డు సభ్యులు సూచించారు. అనంతరం మంగమ్మ మాట్లాడుతూ గ్రామంలో మిగిలి పోయిన పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. గ్రామ కార్యదర్శి పర్వతాలు, వార్డు సభ్యులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు
7, 14 ,18 పేజీల్లో

శ్రీ శంభీపూర్ రాజు గారికి జన్మదిన శుభాకాంక్షలు. ADVT. SPL.

















ట్రాఫిక్ సమస్యపై ఎమ్మెల్యే సమీక్ష


అధికారులతో చర్చిస్తున్న వివేకానంద్

కుత్బుల్లాపూర్: ట్రాఫిక్ నియంత్రణలో అధికారులు పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని, వివిధ జంక్షన్‌ల వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలపై బుధవారం ఎమ్మెల్యే సర్కిల్, ట్రాఫిక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సుచిత్ర జంక్షన్ వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు, చర్మాస్ కంపెనీ వద్ద చేపడుతున్న కల్వర్ట్ నిర్మాణం, ఐడీపీఎల్ చౌరాస్తా వద్ద ట్రాఫిక్, సూర్యానగర్ నుంచి పద్మానగర్ రింగ్ రోడ్డు, చింతల్ ఫాంటూష్ నుంచి పద్మానగర్ చౌరస్తా వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీపై చర్చించారు. కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ వినోద్, ట్రాఫిక్ సీఐలు అశోక్, రాములు, సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఈఈఎం వెంకట్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ కె.అరవింద్, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గాజులరామారం డివిజన్ చంద్రగిరినగర్‌లో బోరు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్పొరేటర్ రావుల శేషగిరి, వార్డు మెంబర్లు లాల్ మహ్మద్, సింగారం మల్లేష్, మసూద్, నవాబ్, విజయరెడ్డి, స్థానికులు ఉన్నారు.

పలు గ్రామాల్లో గ్రామ సభలు


మల్లంపేట గ్రామసభలో ప్రసంగిస్తున్న సర్పంచ్ అనంతస్వామి

దుండిగల్: గ్రామాల్లో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై గ్రామ సభల్లో ప్రస్తావించారు. పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలో చేసిన తీర్మానాలు, నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని సర్పంచ్‌లు హామీ ఇచ్చారు.

డి.పోచంపల్లిలో..

డి.పోచంపల్లి గ్రామ సర్పంచ్ ముడిమాల రాముగౌడ్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఇందులో గండిమైసమ్మ చౌరస్తాలో సీసీ కెమెరాల ఏర్పాటు, చెరువుల అలుగులకు మరమ్మతులు, కుడికుంట చెరువు అలుగు వంతెన నిర్మాణం, డ్వాక్రా గ్రూపు భవన నిర్మాణం, మండల పరిషత్ నిధుల నుంచి మేడ్చల్ రోడ్డు నుంచి నర్సాపూర్ రోడ్డు వరకు సీసీ రోడ్డు ఏర్పాటు, సాయిపూజ కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, మినీ ట్యాంకుల మరమ్మతులు, వివిధ కాలనీల్లో ఎల్ఈడీ లైట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలను 30 శాతం పెంచాలని గ్రామ సభలో తీర్మానించారు.

మల్లంపేటలో..

మల్లంపేటలో సర్పంచ్ అనంతస్వామి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహంచారు. గ్రామంలోని రెండు శ్మశాన వాటికలకు ప్రహరీల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పన, వివిధ బస్తీలు, కాలనీల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, ఇందిరమ్మ కాలనీలో నీటి పైపులైన్ల ఏర్పాటు తదితరాలపై చర్చించారు.

దూలపల్లిలో..

దూలపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ చింతల లక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ప్రధాన కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, గ్రామంలో తమ ఇళ్లలో ఉండే పాత పుస్తకాలను తెచ్చి గ్రంథాలయంలో పెట్టాలని తదితర విషయాలపై తీర్మానించారు. కార్యక్రమంలో అధికారులు, ఎంపీటీసీలు సభ్యులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

నిజాంపేట: నిజాంపేట గ్రామంలోని చిల్డ్రన్స్ ప్రైవేటు ఆసుపత్రిని బుధవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సర్పంచ్ శనిగల ప్రమీల సాయిలు ప్రారంభించారు. అనంతరం వారు ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యానికి వచ్చిన పేషెంట్లకు సిబ్బంది మంచి వైద్యసేవలు పేరు తెచ్చుకోవాలని సూచించారు. టీఆర్‌యస్ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాసరెడ్డి, నాగేష్ చారి, నాగరాజు యాదవ్, జగన్ యాదవ్, డాక్టర్లు కిరణ్ తదితరులు ఉన్నారు.


ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ రాజు, సర్పంచ్ ప్రమీల యాదవ్ తదితరులు

నియామకం


మంజులరావు నుంచి నియామకపత్రం అందుకుంటున్న పుల్లూరి సరిత

సుభాష్‌నగర్: తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం మహిళా విభాగం గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్‌కు చెందిన పుల్లూరి సరిత నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నగరంలో ఆ సంఘం రాష్ట్ర అడ్వైజర్ జూపల్లి మంజులరావు ఆమెకు నియామకపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో సంఘం గ్రేటర్ మహిళ ఉపాధ్యక్షురాలు అలివేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

జీడిమెట్ల: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. నెహ్రూనగర్‌కు చెందిన సుష్మాదేవి కుమార్తె జ్యోతికిరణ్ (17) చింతల్‌లోని రెయిన్‌బో జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. మంగళవారం ఇంట్లో సోదరుడితో జరిగిన చిన్న వివాదంతో కలత చెంది అదే రోజు రాత్రి బెడ్‌రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు యువతిని కిందకు దించగా అప్పటికే మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్ | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

హిందీ



టైగర్ జిందా హై: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.45, రా.10.35; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.30, 10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.35, మ.1.30, సా.4.30, రా.7.35, 10.25; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.40, రా.7.45, 10.45; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, మ.1.00, సా.4.30, రా.7.20, 10.35; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.9.00, 10.50, మ.12.15, 3.30, సా.6.45, రా.7.10,10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.30, మ.1.10, సా.4.15, రా.7.10, 10.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, సా.4.40, రా.10.45; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.30; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.05, సా.4.20, రా.11.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.1.00, 2.05, సా.4.45, 6.45, రా.7.20, 10.00, 10.45; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.9.15, మ.12.30, 3.45, సా.6.25, రా.7.00, 9.40, 10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.15, మ.1.15, రా.7.30, 10.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.45, మ.1.30, సా.4.45, రా.7.25, 10.40, 11.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.30, మ.1.30, సా.4.30, రా.7.30, 10.30; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ సా.5.00, రా.8.00, 11.00; ప్రియ (మల్లేపల్లి) 12.00, 3.00, 6.45, 9.45; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.00, మ.1.00, సా.4.30, రా.7.25, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.10, 11.15, మ.1.00, 2.10, సా.4.35, రా.7.05, 7.25, 10.30, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.25, సా.4.25, రా.10.25; షా (హెచ్.ఎం.టి. చింతల్) రా.9.45; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) రా.9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.15; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 5.45, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, మ.2.15, రా.9.15;

ఫక్రీ రిటర్న్స్:
టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00;

ఇంగ్లిష్

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్: బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.20, సా.5.00, రా.10.20; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.40, మ.2.05, సా.4.55, రా.7.50, 10.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.05, మ.2.45, రా.7.40, 10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.10, 2.45, రా.7.40, 10.10; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.25, సా.4.30, రా.7.00, 10.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.2.35, సా.6.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.20, మ.2.00, సా.4.40, రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.15, మ.2.00, 2.40, సా.5.20, రా.8.00, 10.40; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, సా.4.30, రా.7.40; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.10, మ.1.50, సా.5.05, రా.7.50, 10.30;

ద గ్రేటెస్ట్ షోమ్యాన్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) రా.7.40; సినీపొలీస్ (అత్తాపూర్) సా.5.30, రా.11.00; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) సా.4.50, రా.10.55; సినీపొలీస్ (కూకట్‌పల్లి) రా.10.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) సా.4.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.40, రా.8.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.45, సా.5.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.45, రా.8.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.50, రా.8.05; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.20, రా.8.15;

వండర్: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.4.45; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.35;

స్టార్ వార్స్: ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.50;

కోకో: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05;

ధీర మహిళ సావిత్రిబాయి పూలే

సూరారం: దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయి పూలే విధులు నిర్వహించారని, మహిళల పట్ల ఆనాడు నెలకొన్న సాంఘిక దురాచారాలపై పోరాడిన ధీర మహిళ సావిత్రి బాయి పూలే అని హెచ్‌ఎం బాలబుచ్చమ్మ అన్నారు. బుధవారం షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఐద్వా ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి ఆర్.లక్ష్మి అధ్యక్షతన సావిత్రి బాయి పూలే 187వ జయంతి ఉత్సవాలు జరిగాయి.

జగద్గిరిగుట్టలో...

జగద్గిరిగుట్ట: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీఎంజేఏసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కమ్మెట భూపాల్ అన్నారు. బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బాక్సింగ్ జాతీయ స్థాయి క్రీడాకారిణి సాయిశ్రీకు రూ. 5 వేల చెక్కును అందజేశారు. అలాగే బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అంబేడ్కర్, జ్యోతిరావు, సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రల పుస్తకాలను పంపిణీ చేశారు.


బాక్సింగ్ క్రీడాకారిణి సాయిశ్రీకి చెక్కు అందజేస్తున్న దృశ్యం

చింతల్‌లో...

చింతల్: సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని జాతీయ మహిళా ఉపాధ్యాయ ఫోరం కన్వీనర్ ప్రసన్నకుమారి అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలో 'నేరెళ్ల'ను విజయవంతం చేయండి

జగద్గిరిగుట్ట: నేరెళ్ల ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలయ్య అన్నారు. బుధవారం గుబురు గుట్ట నుంచి ఆస్‌బెస్టాస్ కమాన్ వరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి కత్తుల దుర్గయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జనవరి 6న చలో నేరెళ్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇసుక మాఫియాకు ప్రభుత్వం పూర్తిగా అండగా నిలిచిందన్నారు. దళితులపై తెలంగాణ ప్రభుత్వ హయంలోనే దాడులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఏసురత్నం పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

దర్గా అభివృద్ధికి భూమిపూజ

సుభాష్‌నగర్: కులమతాలకు అతీతంగా బతుకమ్మబండ వాసులు నిలుస్తున్నారని కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. బుధవారం గాజులరామారం డివిజన్ బతుకమ్మబండలో పెద్దగుట్ట షాదుల్లా హుస్సేనీ బాబా దర్గా అభివృద్ధి పనుల కోసం బస్తీ అధ్యక్షుడు చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో బస్తీవాసులు చందాలు వేసుకుని పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ శేషగిరి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు సురేష్, సంగయ్య, మునీర్, యాదుల్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మబండలో భూమి పూజ చేస్తున్న కార్పొరేటర్ శేషగిరి

ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన

సూరారం: పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో సాధనాసురుల ఇంద్రజాల ప్రదర్శనను బుధవారం సూరారం డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లో నిర్వహించారు. ఈ ప్రదర్శన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సాధనాసురులు రాళ్లతో దేవుళ్లను చేయడం, మనుషులను మాయం చేయడం, ముక్కులో నుంచి పైపు ద్వారా నీటిని బయటకు తీయడం వంటివి ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు.


సంజయ్‌గాంధీనగర్‌లో ఇంద్రజాల ప్రదర్శన

మందకృష్ణ మాదిగను విడుదల చేయాలి

సుభాష్‌నగర్: ఎస్సీవర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం కుత్బుల్లాపూర్ ఆర్‌ఐ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రవి, శ్రీను, యాదగిరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి పాటుపడాలి

చింతల్: రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ మహ్మద్ ఖమ్రుద్దీన్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా చింతల్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ బుధవారం మర్యాద పూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీల అభివృద్ధికి పాటుపడాలని కోరినట్లు రఫీ తెలిపారు. మహ్మద్ యాసిన్ అయ్యుబీ, మహ్మద్ హాఫీజ్ ఉన్నారు.


మైనారిటీ చైర్మన్‌ను కలిసిన మహ్మద్ రఫీ తదితరులు

మర్యాదపూర్వక కలయిక

కుత్బుల్లాపూర్: గవర్నర్ నరసింహన్‌ను తెలంగాణ జాగృతి హైదరాబాద్ అధికార ప్రతినిధి, జర్నలిస్ట్ శోభన్ మర్యాద పూర్వకంగా కలిసారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


గవర్నర్‌ను కలిసిన శోభన్

అభినందనలు


కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ నాగమణి

కుత్బుల్లాపూర్: కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ నిర్వహించిన ఆన్‌లైన్ సర్వేలో దేశంలో 19వ ర్యాంక్ వచ్చిన సందర్భంగా కొంపల్లి సర్పంచ్ జెమ్మి నాగమణి దేవేందర్ దంపతులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.వి రెడ్డి, జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డిలను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జిల్లాలో నంబర్ వన్‌గా వచ్చిన సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు. రానున్న రోజుల్లో సైతం ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు సాగాలని కోరారు. అనంతరం సర్పంచ్ దంపతులు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు చాపల పంపిణీ

చింతల్: లార్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది అంగన్‌వాడీ కేంద్రాలకు బుధవారం చాపలు పంపిణీ చేశారు. వ్యవస్థాపకుడు లయన్ సురేష్‌కుమార్ ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బందికి చాపలు అందించారు. కార్యక్రమంలో లయన్ పేరి వెంకటరమణ, వెంకటేశ్వరరావు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మహేందర్‌రెడ్డి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు స్వర్ణ, లలిత, నర్సమ్మ ఉన్నారు.


చాపలు పంపిణీ చేసిన దృశ్యం

'కేబుల్' మరింత ప్రియం

రూ.300కు పెంచేందుకు ఆపరేటర్ల నిర్ణయం


వినతి పత్రం అందజేస్తున్న కేబుల్ ఆపరేటర్లు

కుత్బుల్లాపూర్: కేబుల్ కనెక్షన్ ఇక మరింత ప్రియం కానుంది. కేబుల్ ఆపరేటర్లు తాజాగా సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. జనవరి నెల నుంచి రూ.300 చొప్పున వసూలు చేయాలని నిర్ణయించారు. కేబుల్ టీవీ ఆపరేటర్ల కార్యవర్గ సమావేశం చింతల్‌లో నిర్వహించారు. 25 సంవత్సరాలుగా కేబుల్ ఆపరేటర్లకు సహకరించిన వినియోగదారులకు కృతజ్ఞతలు ముందుగా తెలిపారు. అనంతరం 2017 మార్చి నుంచి డిజిటలైజేషన్‌తో తమ పరిస్థితి మారిపోయిందని, టెక్నీషన్లకు జీతాలు, కరెంటు బిల్లులు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని, తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పెంచిన రేట్లను ఆమోదించాలని కోరుతూ కేబుల్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానంద్, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఆపరేటర్లు లక్ష్మణ్‌గౌడ్, ప్రదీప్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, వి.వి.రమణ, మోహన్‌రావు, సాంబయ్య పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఏఎస్‌రావునగర్: సర్కిల్ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ బొంతు రామ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డీసీ యాదగిరిరావు అధ్యక్షతన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ..ఇంకా టెండర్లు పిలువని పనులకు తక్షణమే టెండర్లు పిలవాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని జంక్షన్ల అభివృద్ధి గురించి చర్చించారు. సర్కిల్ పరిధిలోని సమస్యాత్మక భూముల వివరాలు సేకరించి వాటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. స్వచ్ఛ భారత్‌మిషన్‌లో సర్కిల్‌ను ప్రథమస్థానంలో ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. మల్లాపూర్, చర్లపల్లి, శాంతివనం శ్మశాన వాటికల కార్యాన్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, పజ్జూరి పావనీరెడ్డి, గొల్లూరి అంజయ్య, పన్నాల దేవేందర్‌రెడ్డి, కీసర మండల రాజస్వధికారి హన్మంతురెడ్డి, జలమండలి డీజీఎం అమరేందర్, కాప్రా తహసీల్దార్ గౌతమ్‌కుమార్, కుషాయిగూడ సీఐ చంద్రశేఖర్, ఈఈ కోటేశ్వర్‌రావు, ఏసీపీ మైఖేల్, డాక్టర్ మైత్రేయి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ రామ్మోహన్

ఆఖరి మజిలీ గోడలపై..

అందమైన ఆకృతులు

- తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను తలపిస్తున్న పెయింటింగ్‌లు
- చూపరులను ఆకట్టుకుంటున్న గ్రామీణ వాతావరణ బొమ్మలు



ముదిరాజ్ శ్మశాన వాటిక గోడకు వేసిన బొమ్మలు

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలో ఉన్న శ్మశాన వాటిక ప్రహరీలపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పెయింటింగులు వేశారు. పల్లె వాతావరణం తలపించే వివిధ రకాల బొమ్మలతో ఆహ్లాదకరంగా, అందంగా బొమ్మలు గీయించారు. ఇటీవల బోడుప్పల్ పురపాలక సంఘాన్ని సందర్శనార్థం వచ్చిన భువనగిరి, సూర్యాపేట, పీర్జాదిగూడ, మెదక్ పురపాలక సంఘం కమిషనర్లు వాల్ ప్రాజెక్ట్ బొమ్మలను తిలకిస్తున్నారు. వారు తమ మున్సిపాలిటీల్లో కూడా అదే విధంగా ఆకృతులు ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు.

గోడలపై అందంగా..

బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలో సిద్దార్థ స్కూల్ గోడకు, యాదవ శ్మశాన వాటిక ప్రహరీ, ఎస్సీ శ్మశాన వాటిక గోడకు, ముదిరాజ్ కులం శ్మశాన వాటిక, గాయత్రీనగర్ ఉన్న శ్మశాన వాటిక, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రహరీలు ఒకప్పుడు మొండి గోడలుగా కనిపించేవి. దీంతో ఆయా గోడల వద్ద మల, మూత్ర విసర్జన చేయడం, చెత్తాచెదారం వేయడంతో అపరిశుభ్రంగా కనిపించేది. స్వచ్ఛ బోడుప్పల్‌లో భాగంగా మున్సిపల్ అధికారులు సదరు గోడలకు తొలుత తెల్లటి సున్నం వేసి అనంతరం ఎరుపు రంగు కలర్‌వేసి సదరు గోడలపై పల్లె వాతావరణాన్ని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా బొమ్మలు వేయించారు. వాటిలో పల్లె వాతావరణం తలపించే గుడిసె, వాటర్‌లో బోట్‌ను నడుపుతున్న మహిళలు, తడికలు అల్లుతున్న దృశ్యాలు, ఇంటి ఆవరణంలో పశువులు, అన్ని రకాల క్రీడలకు సంబంధించిన బొమ్మలు, పొలంలో నాట్లు వేయుట, నృత్యం చేస్తున్న కళాకారులు, ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు వంటి పల్లె వాతావరణం కలిగిన దృశ్యాలు వంటివి ఎన్నో దర్శనమిస్తున్నాయి.

అందంగా కనిపిస్తున్నాయి



ఒకప్పుడు మొండి గోడలుగా కనిపించేవి. ప్రస్తుతం వివిధ రకాల కళాకృతు లతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. చూపరులను ఎంతో ఆకర్షిస్తున్నాయి. అచ్చ తెలంగాణ వాతావరణం బోడుప్పల్‌లో కనిపిస్తోంది. దీంతో సదరు ప్రాంతంలోని పరిసరాలు పరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు మొక్కలు కూడా పెంచుతున్నారు.

–రాపోలు వీరారెడ్డి, బోడుప్పల్

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలి



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో అందరూ భాగస్వాములు కావాలి. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ బోడుప్పల్‌లో భాగంగా శ్మశాన వాటిక ప్రహరీలపై అందమైన కళాకృతులను వేయించాం. దీంతో అందంగా గోడలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎవరూ చెత్తా చెదారాన్ని గోడల పక్కన వేయకుండా, మల మూత్ర విసర్జన చేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

–ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్

న్యూస్ బాక్స్

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు

కుషాయిగూడ: తిరుమలనగర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతి గూర్చి వేసిన డ్రాయింగ్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు డాక్టర్ వైఎం ధర్, ఎండీ. రఫీక్, కృష్ణమూర్తి, నాగన్న, క్లోం కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, మల్లేశ్‌గౌడ్, సమ్మిని మురళిచారి, కృష్ణమోహన్, హెచ్ఎం నర్సింగరావు పాల్గొన్నా రు.

సీసీ రోడ్డు, గ్రేవ్ యార్డు ఫ్లోరింగ్ పనులు ప్రారంభం



ఏఎస్‌రావునగర్: కాప్రా డివిజన్ పరిధిలోని అమ్ముగూడ గ్రేవ్‌యార్డులో బుధవారం కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి రూ. 35 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, గ్రేవ్ యార్డు ఫ్లోరింగ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంకె. బద్రొద్దీన్, గిల్‌బర్ట్, కొండల్‌గౌడ్, పవన్, కుమార్, శ్రీకాంత్‌గౌడ్, బబ్లూ, శ్రవణ్ పాల్గొన్నారు.

వ్యక్తి రిమాండ్

బోడుప్పల్: నకిలీ అగ్రిమెంట్ చేయించుకుని లేడీస్ హాస్టల్‌ను నడుపుతున్న ఓ వ్యక్తిని బుధవారం మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని బుద్దానగర్ వీధి నంబరు 8లో ఓ అపార్టుమెంట్‌లో ముగ్గురు వ్యక్తులకు మూడు ప్లాట్స్ ఉన్నాయి. వాటిని వారి వద్ద నుంచి ఎలాంటి అగ్రిమెంట్ తీసుకోకుండా దర్ల సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి తుంబూరి సతీష్‌రెడ్డికి అగ్రిమెంట్ చేశారు. సతీష్‌రెడ్డి సదరు అపార్టుమెంట్‌లో శ్రీ హాస్య లేడీస్ హాస్టల్ పెట్టి నడుపుతున్నాడు. ప్లాట్స్ యజమానుల ఫిర్యాదు మేరకు గతంలో దర్ల సుధాకర్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా బుధవారం హాస్టల్ నడుపుతున్న నిర్వాహకులు సతీష్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పాఠశాల గ్రౌండ్‌ను అభివృద్ధి చేయాలి



డీసీకి వినతిపత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

మల్లాపూర్: మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలోని ఆట స్థలాన్ని అభివృద్ధి చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి నాయకులు బుధవారం కాప్రా సర్కిల్ ఇన్‌చార్జి డీసీ యాదగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. ఆట స్థలంలో జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాన్ని, మల్టీ పర్పస్ బిల్డింగ్‌ను చేపట్టొద్దని డీసీని కోరారు. డీసీని కలిసిన వారిలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సత్యప్రసాద్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మేంద్ర, దుర్గాప్రసాద్, అరవింద్, సౌరభ్ పాల్గొన్నారు.

పల్లె ప్యారడైజ్ సమస్యలు పరిష్కరించాలి



అపార్టుమెంట్ వాసులతో పావనీరెడ్డి

ఏఎస్‌రావునగర్: డివిజన్ పరిధిలోని పల్లె ప్యారడైజ్ ఎక్స్‌టెన్షన్ ఫైవ్ ఎలిమెంట్ అపార్టుమెంట్ వద్ద అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును మరమ్మతు చేయాలని కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం అపార్టుమెంట్ వాసులతో సమావేశమైన కార్పొరేటర్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సర్కిల్ డీఈ కేపీ.బాలకృష్ణ, ఏఈ సంతోష్‌కుమార్‌రెడ్డి, నాయకులు మణిపాల్‌రెడ్డి, మల్క రమాదేవి పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



ఉప్పల్ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో..



నాచారంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి

ఉప్పల్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుసత్యప్రసాద్, నాయకులు సాయినాథ్, స్టీఫెన్, దుర్గాప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో..

తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ మాస్ ఫోరం) ఆధ్వర్యంలో చిలుకానగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. అశోక్, స్వామి, సాయిలు, రాజుగౌడ్, అంజయ్య పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో..

రామంతాపూర్: వెంకటరెడ్డినగర్‌లో టీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందీప్, గణేష్, శ్రావణ్, యాకుబ్, భరత్, ఉపాధ్యాయులు కల్యాణి, జాన్, మల్లీశ్వరీ పాల్గొన్నారు.

నాచారంలో..

మల్లాపూర్: నాచారం అంబేడ్కర్ విగ్రహం వద్ద హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. మల్లికార్జున్‌గౌడ్, పర్దీపూర్ నర్సింహ, రామకృష్ణ, ఈశ్వర్, అంజి, బుచ్చిగౌడ్, చంద్రశేఖర్, కిరణ్, సంతోష్, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

కుషాయిగూడలో...

కుషాయిగూడ: కేంద్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. జనవిజ్ఞాన వేదిక కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం రాంరెడ్డి, సిబ్బంది, వేదిక ప్రతినిధులు రంగారెడ్డి, మంజుల, రజిత, వనజ, రాజ్యలక్ష్మి, రమాదేవి గీత, బసవపున్నయ్య, నాగరాజు, దుర్గ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పావనీరెడ్డి

ఏఎస్‌రావునగర్: కమలానగర్, టీఎస్ఐఐసీ కాలనీలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయం 2018 క్యాలెండర్‌ను కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ ఉప్పల్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మాజీ చైర్మన్లు కొత్త అంజిరెడ్డి, పజ్జూరి మణిపాల్‌రెడ్డి, నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, సజ్జా రామతులసీ, మల్క రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంకకు పూలే అవార్డు



కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన దంత వైద్యురాలు, టీఆర్ఎస్ వార్డుకమిటీ సభ్యురాలు డాక్టర్ ప్రియాంక సావిత్రిబాయి పూలే అవార్డును అందుకున్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ రాములు, తులా ఉమా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. డెంటిస్టుగా ఆమె చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గాను ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

నియోజక అభివృద్ధికి సహకరించండి

హబ్సిగూడ: నియోజకవర్గంలోని పలు సంక్షేమ పథకాల అమలుకు సహకరించాలని టీఆర్ఎస్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి డిప్యూటీ సీఎం మహమూద్ అలీని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం డిప్యూటీ సీఎంను ఘనంగా సన్మానించారు. నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, శివ, సుధాకర్, ముస్తాఖ్, గోపాల్‌రెడ్డి, మురళి, రెహమాన్ పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎంని కలిసిన సుభాష్‌రెడ్డి తదితరులు

వేధింపుల భర్త రిమాండ్

బోడుప్పల్: అదనపు కట్నంతోపాటు వేధింపులకు గురి చేస్తున్న ఓ భర్తను బుధవారం మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని చెంగిచర్ల కాకతీయనగర్‌కు చెందిన సీహెచ్ ఆనంద్‌కుమార్(34) యామిని భార్య భర్తలు. వీరికి 2015లో వివాహం అయ్యింది. కొంత కాలంగా ఆనంద్‌కుమార్ భార్యను అదనపు కట్నం తీసుకురావాలని మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడు. దీంతో యామిని మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆనంద్‌కుమార్‌ను రిమాండ్‌కు తరలించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

బోడుప్పల్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని న్యూటన్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ రాంచంద్రారెడ్డి అన్నారు. బోడుప్పల్ ఇందిరానగర్ కాలనీలో న్యూటన్ గ్రామర్ హైస్కూల్‌లో బుధవారం జీవన నైపుణ్యం (లైఫ్ స్కిల్) పేరుతో నిర్వహించిన వేడుకలకు



ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిన్నారి విద్యార్థుల్లో దాగి ఉన్న అంతరంగిక సృజనాత్మక ద్వారా వివిధ రకాల నమూనాలను తయారు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాల గురించి అనర్గళంగా వివరించారన్నారు. కార్యక్రమంలో ఇగ్నిస్ మేనేజర్ డెంజిల్ జోసెఫ్, ట్రైనర్ మానల్ దోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాకీ డబ్బులు ఇవ్వడం లేదని..
పెట్రోల్‌తో దాడికి యత్నం

కుషాయిగూడ: బాకీ డబ్బులు ఇవ్వడం లేదన్న కోపంలో ఓ వ్యక్తి మరో వ్యక్తిపై పెట్రోల్ పోసి దాడి చేసేందుకు యత్నించిన సంఘటన బుధవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. ఈ ఘటనలో తండ్రి, కొడుకుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటుగా హత్యాయత్నం కింద కేసులు నమోదయ్యాయి. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గోకుల్‌నగర్‌లో నివాసం ఉండే శేషయ్య అలియాస్ బుజ్జి నేతాజీనగర్‌లో ఉంటున్న నారాయణకు ఏడాదిన్నర క్రితం లక్ష రూపాయలు అప్పుగా ఇచ్చాడు. అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వడంలో ఆలస్యం కావడంతో ఆగ్రహానికి గురైన శేషయ్య మంగళవారం రాత్రి మద్యం తాగి అతని ఇంటికి వెళ్లాడు. మాటా మాట పెరగడంతో శేషయ్య అప్పటికే తన వెంట తీసుకువచ్చిన పెట్రోల్ నారాయణపై పోసేందుకు యత్నించాడు. అక్కడ నుంచి తప్పించుకున్న ఆయన కుషాయిగూడ పోలీసులను ఆశ్రయించి విషయం తెలిపాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

టీఆర్ఎస్వీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మేయర్



కుషాయిగూడ: టీఆర్ఎస్వీ నాయకులు బాబు గంగపుత్ర ఆధ్వర్యంలో బుధవారం గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్ కుషాయిగూడలో టీఆర్ఎస్వీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. టీఆర్ఎస్వీ నాయకులు సందీప్, శివగౌడ్, ధర్మాచారి, వేణుగౌడ్, భరత్ ముదిరాజ్, శివకుమార్, శ్రీకాంత్, కరుణ్ పాల్గొన్నారు.

చర్లపల్లి జైల్‌లో న్యూ ఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న తెలంగాణ జైళ్లశాఖ డీజీ

కుషాయిగూడ: చర్లపల్లి కేంద్ర కారాగారంలో బుధవారం న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జైళ్లశాఖ డీజీ నర్సింహ హాజరై జైల్‌లో సీనియర్ ఖైదీలతో కలిసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో చర్లపల్లి జైల్ పర్యవేక్షణాధికారి ఎంఆర్ భాస్కర్, ఉప పర్యవేక్షణాధికారి చింతల దశరథం, సిబ్బంది పాల్గొన్నారు.



Complete Community

ఉప్పల్

హైదరాబాద్ | గురువారం | జనవరి | 4 | 2018

మెయిన్ రోడ్.. కిల్లర్ హోల్..





బోడుప్పల్ శ్రీసాయినగర్ కాలనీ ప్రధాన రహదారిలో పైప్‌లైన్ మరమ్మతుల నిమిత్తం వారం రోజుల క్రితం తవ్వారు. పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించిన మరమ్మతులు చేపట్టి తవ్విన గుంతను వెంటనే పూడ్చాలి.

– సూర్యనారాయణ, శ్రీసాయినగర్ (బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)



మంత్రికి శుభాకాంక్షలు

తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. టీఆర్‌ఎస్ కాప్రా సర్కిల్ ప్రధాన కార్యదర్శి కాసం మహిపాల్‌రెడ్డి మంత్రి తన్నీరు హరీష్‌రావు నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

– కాసం మహిపాల్‌రెడ్డి, భవానీనగర్ (ఏఎస్‌రావునగర్ డివిజన్ గ్రూప్)



కుక్కల స్వైర విహారం



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో రాత్రి వేళలో బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది. తెల్లవారుజామున వాకింగ్ వెళ్లేవారు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు.

– నాని, ఓల్డ్ మల్లాపూర్ (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

నిధులివ్వండి..



మల్లాపూర్ అశోక్‌నగర్ పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంత్‌రావును కలిశారు. అశోక్‌నగర్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలుకు నిధులు కేటాయించాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొకుట్ల రూపేందర్‌రెడ్డి, ప్రవీణ్, ఆయూబ్ తదితరులు ఉన్నారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



ఫకీర్ కులస్తులకు రుణాలివ్వాలి

ముస్లింలలో అత్యంత వెనుకబడిన కులమైన ఫకీర్ కులస్తుల ఆర్థికాభివృద్ధికి ఎంబీసీ కార్పొరేషన్ నుంచి రుణాలను అందజేయాలని ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు.

(ఏఎస్‌రావునగర్ డివిజన్ గ్రూప్)



ఓ అభిమాని సత్కారం

సినీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం హెచ్‌బీకాలనీకి చెందిన శ్రావణ్‌కుమార్‌గౌడ్, రఘు ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆయనను సత్కరించారు.

– శ్రావణ్‌కుమార్‌గౌడ్ (హెచ్‌బీకాలనీ వాట్సప్ గ్రూప్)

నవీన్‌గౌడ్ బర్త్‌డే..



ఓల్డ్ మల్లాపూర్‌కు చెందిన నవీన్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో నెల్లుట్ల శ్రీనివాస్‌గౌడ్, లంబూ శ్రీను, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

నూతన కమిటీ ఎన్నిక



బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపాలిటీల నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వయ్యావుల సంతోష్ నాయీ ఎన్నికయ్యారు. నాయీ బ్రాహ్మణ నాయకులు సత్యనారాయణ, బి.శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకటేశ్, నర్సింహ, సాయిబాబా పాల్గొన్నారు.

నాలా ఆక్రమించి నిర్మాణాలు



ఓపెన్ నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. రెండుసార్లు అధికారులకు ఫిర్యాదు చేశాం. అయినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు. నాలాను ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

– నాగిరెడ్డి, న్యూవిజయపురి కాలనీ (ఉప్పల్ వాట్సప్ గ్రూప్)

అభినందనలు



బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డిని బోడుప్పల్ విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు అభినందించారు. బోడుప్పల్ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 పోటీల్లో పాల్గొనేలా చేసినందుకు అభినందనలు తెలిపారు. అధ్యక్షుడు దేవరకొండ వీరాచారి, ప్రధాన కార్యదర్శి కిషన్‌చారి, సభ్యులు గుంటోజి భిక్షమాచారి, నర్సింహచారి, నాగభూషణంచారి, కృష్ణబ్రహ్మచారి, టి.శ్రీనివాస్‌చారి ఉన్నారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

కుమ్మరుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



కుమ్మరుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ తెలంగాణ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ నెల 7వ తేదీన ఉస్మానియాలో జరగనున్న సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కుమ్మర విద్యార్థి విభాగం నాయకులు శ్రీనివాస్, శంకర్ కోరారు.

– తాడూరి శ్రీనివాస్, ఎంబీసీ చైర్మన్